www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 48 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ భాద్రపద శుద్ధ తదియ

18-24 సెప్టెంబర్ 2023

వెల : ₹20/-

జి20 న్యూఢిల్లీ డిక్లరేషన్

వసుధైక కుటుంబకం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-

వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-

వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-

వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

హిందూ బంధువులకు వినాయక చవితి శుభాకాంక్షలు..

స్వచ్ఛమైన ఆవు మరియు గేదె నెయ్యికి చిరునామా

ఇండస్ ఫుడ్స్

స్వీట్ షాప్‌లు, రెస్టారెంట్లకు, వివాహాది శుభకార్యాలకు బల్క్ సప్లై చేయబడును

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9676679959, 7989674252

Indus Group of Companies

Plot no.50, Apple Avenues, Pedda Amberpeta, Hyderabad-500068

విశ్వ మంగళ మాంగళ్యే
విశ్వవిద్యా వినోదినే
విశ్వ సంసార భీజాయ
నమస్తే విశ్వకర్మణే

విశ్వకర్మ జయంతి
(సెప్టెంబర్ 17)

ఓం వక్రతుండ మహాకాయ
కోటి సూర్య సమప్రభ
నిర్విఘ్నం కురుమే దేవ
సర్వ కార్యేషు సర్వదా॥

వినాయక చవితి
(సెప్టెంబర్ 18)

శుభాకాంక్షలు

మాడభూషణి ఫణీంద్రకుమార్, జీవిత, ఆరోగ్య బీమా సలహాదారు,
అధ్యక్షులు - భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘం, సౌత సెంట్రల్ జోన్- 93939393911, 9291608293

బాలాపూర్ లడ్డు గ్రహీత
(2022)

హిందూ బంధువులకు
వినాయక చవితి (సెప్టెంబర్ 18)
శుభాకాంక్షలు

వంగేటి లక్ష్మారెడ్డి
వివిఆర్ బిల్డర్స్ & డెవలపర్స్, బాలాపూర్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

చందాదారులకు విన్నపం

జాగృతి వారపత్రికలను క్రమంతప్పకుండా అందజేయుటకు తపాలశాఖ వారు ఈ మధ్యనే **'మ్యాగజైన్ పోస్ట్'** అనే పేరుతో **'ట్రాకింగ్ సిస్టం'** ప్రవేశ పెట్టారు. ట్రాకింగ్ ఉంటుంది కాబట్టి పత్రిక తప్పనిసరిగా అందుతుంది. చందాదారునికి పత్రిక పోస్ట్ చేసిన తేదీ, పత్రిక అందజేసిన విషయం తపాలా శాఖవారు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు అదనంగా సంవత్సరానికి **రూ. 624/-** (వారానికి రూ. 12/-) తపాలాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సదుపాయం పాఠకులు వినియోగించుకోవాలని విన్నపం. అందుకోసం జాగృతి అకౌంట్‌కు అదనంగా రూ. 624/- చెల్లించగలరు. ప్రస్తుత చందా దారులు రాబోయే వారాలకు తగిన మొత్తం (వారానికి రూ. 12/- చొప్పున) పంపిన వివరాలతోపాటు తమ చందా నెంబరు వివరాలు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెంబరు తెలుపగలరు. ఈ వివరాలు అందిన 15 రోజుల నుండి **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పత్రిక పంపే ప్రక్రియ మొదలవుతుంది.

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name: Jagriti Prakashan Trust

A/c No: 920010061405325, Axis Bank, Kothapet Branch.

IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

మరిన్ని వివరాలకు

040-27561453/9959997013 నెంబర్లలో సంప్రదించవచ్చు.

- సర్క్యులేషన్ మేనేజర్

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | **సంవత్సర చందా రూ.850**

చందా పంపవలసిన చిరునామా :

✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

కొందరి బుద్ధి పరాయిగడ్డల మీద అవసరానికి మించి వికసిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ నాయకుడు, వాయినాడ్ లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ ఇందుకు తిరుగులేని ఉదాహరణ. మోదీ ఇంటి పేరు వివాదంలో ఊడిపోయిన లోక్‌సభ సభ్యత్వం, కోర్టు పుణ్యమా అని పునరుద్ధరించాక రాహుల్ సెప్టెంబర్ మొదటి వారంలో నాలుగు ఐరోపా దేశాలలో పర్యటించారు. దీనికి ముందు లోక్‌సభ సభ్యుడిగా అమెరికాలో పర్యటించారు. ఏమిటి మార్పు? ఏమీ లేదు. అప్పుడూ, ఇప్పుడూ అదే ధోరణి. ప్రవాస భారతీయులతో మాటామంతీ పేరుతో దేశం ప్రతిష్ట దిగజారేటట్టు అవాకులు చెవాకులు పేలడమే. సెప్టెంబర్ 7వ తేదీన రాహుల్ బ్రసెల్స్ (బెల్జియం)లో యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ సభ్యులతో మాట్లాడారు. కొందరు సభ్యులతో ఏకాంతంగా కూడా మాట్లాడారని వార్తలు వచ్చాయి. భారతదేశంలో గాంధీ-గాడ్సేల దృష్టికోణాలకి ఘోర యుద్ధం జరుగుతున్నదట. స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఉత్పత్తులు సాధించే చైనాకు ప్రత్యామ్నాయంగా ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలు జమిలిగా ఉండే ప్రత్యామ్నాయ వ్యవస్థను రూపొందించడం ఇప్పుడు ఆయనకు ఒక సవాలుగా ఉందట. ఇలాంటి ఆణిముత్యాలు చాలా వెలువరించారు. వారంతా డంగైపోయి విన్నారని వార్తలు వచ్చాయి. రాహుల్ వర్ణనలతో వాళ్లు కదలిపోయారని కూడా ఆ వార్తలు చెప్పాయి.

ఆయనకి ప్రభుత్వ రంగంతో కాని, ప్రైవేటు రంగంతో కాని ఎలాంటి పేచీ లేదట. ఎటొచ్చి ఇద్దరే వ్యక్తులు యావద్దేశాన్ని శాసించడమే నచ్చడం లేదట. ఇతర దేశాలకు వెళితే రాహుల్ బుర్ర పాదరసంలా పనిచేస్తుందన్న సంగతీ భారతీయులకు తెలియనిది కాదు. కొత్తకొత్త సిద్ధాంతాలు, ఆలోచనలు ఆయనను అక్కడే ముప్పిరిగొంటాయి కూడా. ప్రస్తుతం భారతదేశంలో మహాత్మాగాంధీ ఆలోచనా ధోరణికీ, 'హంతకుడు' నాథూరామ్ గాడ్సే ఆలోచనా ధోరణికి మధ్య భీకరయుద్ధం జరుగుతోందట. సెప్టెంబర్ 8న బ్రసెల్స్‌లోనే విలేకరులను జ్ఞానవంతులను చేసే పనికీ పూనుకున్నారు రాహుల్. ప్రస్తుతం భారతదేశం ఆర్థిక సవాళ్లతో పాటు ప్రజాస్వామిక వ్యవస్థల మీద దాడుల

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ భాద్రపద శుద్ధ తదియ

లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

జి20 న్యూఢిల్లీ డిక్లరేషన్

వసుధైక కుటుంబకం

6లో

జాతీయం

ఓట్లు ఆస్తికులవీ, సీట్లు నాస్తికులవీ!

14లో

18

ధారావాహిక నవల

మహా సంకల్పం

- పి. చంద్రశేఖర ఆజాద్

20లో

గమనిక: సెప్టెంబర్ 4-10 తేదీ సంచికలోని 'వేయిపడగలు అంతరార్థము' కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్వీయ రచన. పాఠకులు గమనించగోరుతున్నాం.

జాగృతి

సంపాదకీయం

పీడను కూడా ఎదుర్కొంటున్నదట. తరువాత అంతా పాతపాటే. మా దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థల మీద దాడులు పతాక స్థాయికి చేరుకున్నాయి. మైనారిటీల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. గిరిజనుల మీద, బడుగు వర్గాల మీద కూడా అలాంటి దాడులే జరుగుతున్నాయి అంటూ వల్లె వేశారు. అసలు దేశ స్వరూపమే మార్చివేసే ప్రయత్నం జరుగుతోందని కూడా ఆయన వాపోయారు. ఇండియా కాదు, భారత్ అని పిలుచుకుందాం అని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్య చేశారు. నిజమే మరి, అత్యవసర పరిస్థితి, ఆపరేషన్ బ్లూస్టార్, సిక్కుల ఊచకోత, ఏసియాడ్ ఆర్థిక అవకతవకలు,

కొత్తచోటు పాత పాట

టూజీ లొసుగులు లేని భారతదేశం చప్పగా కనిపిస్తున్నట్టే ఉంది రాహుల్‌కి. ఆండర్సన్ వంటివారిని దేశం విడిచిపోయే దారి చూపించే పనులు లేకుంటే భారతదేశం అనిపించుకోదని కూడా రాహుల్ అభిప్రాయం కాబోలు.

భారత్ అంటేనే రాష్ట్రాల సమాఖ్య. కానీ బీజేపీ దృష్టి వేరు. వాళ్లు అధికారాన్ని కేంద్రీకృతం చేస్తున్నారని తీవ్రంగా వాపోయారు రాహుల్. అధికారం ఒక్కరి చేతిలోనే ఉండాలనీ, సంపద ఒక్కరి దగ్గరే పోగుపడాలనీ, ప్రజల మధ్య రాష్ట్రాల మధ్య, వర్గాల మధ్య మటామంతీ ఉండరాదని బీజేపీ అభిప్రాయమని రాహుల్ ఉవాచ. దీనికే ఆయన గాంధీ, గాడ్సేల ఆలోచనా స్రవంతుల మధ్య పోరాటంగా నామకరణం చేశారు. ఈ మహా యుద్ధంలో ప్రజాస్వామ్యాన్ని బతికి బట్టకట్టించే పని కాంగ్రెస్, విపక్షాలు ధైర్యంగా స్వీకరించాయట. అంతేనా, తన భారత్ జోడో యాత్ర గురించి పాడిందే పాడి ఈ నేత వాళ్లని చావగొట్టేశారు. ఈ యాత్ర ఎంత గొప్పదో, ప్రతిపక్షాన్ని ఒకే త్రాటి మీదకి తేవడంలో తాను ఎంత చెమటోడ్చాడో అంతా వాళ్లకి చెప్పారు. పొరుగున ఉన్న చైనా స్వాతంత్ర్యాన్ని నిరోధించి సంపదను పెంచుతోందని, కానీ భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఇచ్చే ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిష్టించడం ఇప్పుడు వారి ముందు ఉన్న సవాలేనని ప్రకటించి తనలో ఇంతకాలం దాగి ఉన్న ఒక రాజకీయ తత్వవేత్తను బహిర్గతం చేశారు. ఇది చైనాను ఎంత కలవరపెడుతున్నదో ఏమిటో! ఎందుకంటే కారల్ మార్క్స్, మావో వంటివారికి దీటుగా ఒక ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని తీసుకువస్తానని రాహుల్ బెదిరిస్తున్నారు కదా!

సెప్టెంబర్ 7 అంటే భారత్ జోడో యాత్ర ప్రథమ వార్షికోత్సవం సందర్భం కూడాను. దేశం భవిష్యత్తులో చేయబోయే గొప్ప ప్రయాణం కోసం తాను ఇప్పుడే భారత్ జోడో యాత్ర చేపట్టానని, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు దేశాన్ని పీడిస్తున్నాయని యువతరమంతా యాత్ర పొడుగునా, దారి కాచి మరీ తనతో మొర పెట్టుకున్నారని ఫోన్‌లో వీడియో ప్రదర్శించారు.

ఇప్పుడు దేశాన్ని భారత్ అని పిలవండి అని ప్రభుత్వం చెబుతోంది కదా, దీని మీద తమ అమూల్యాభిప్రాయం ఏమిటో అని అడిగితే.. ఇండియా దటీజ్ భారత్ అనే మా రాజ్యాంగం చెబుతోంది. రెండూ పేర్లు ఆమోదయోగ్యమైనవే. కానీ ప్రతిపక్షాలన్నీ కలసి 'ఇండియా' కూటమిగా ఏర్పడడంతో బెంబెలెత్తిపోయిన ప్రభుత్వం, భారత్ అన్న పేరున ప్రాచుర్యంలోకి తీసుకురావాలని ఎత్తు వేసిందని వాక్రుచ్చారాయన. విదేశాలకు వెళ్లి ఇలా దేశం పరువునీ, కేంద్ర ప్రభుత్వ పరువునీ తీసే నోటి తీట రాహుల్‌కు ఎప్పుడు వదులుతుందో మరి! ఈ రాహుల్ అనే జీవి ఎంత దివాంధుడో, బధిరత్వం నటిస్తున్నాడో ఆ విదేశీ మీడియా అయినా గుర్తించవద్దా? ఢిల్లీలో జరిగిన జి 20 సమావేశంలో ప్రపంచ నేతలు ఏం మాట్లాడారో, ఆఖరికి కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆ సభలు విజయవంతమైనాయని ఎందుకు వ్యాఖ్యానించారో అక్కడి రాజకీయ నాయకులు, మీడియా కాస్త గమనిస్తే మంచిది. ★

40లో

కథ

ఒంటరి పయనం

- స్వాతీ శ్రీపాద



వివాదాస్పదంగా కొత్త సాఫ్ట్‌వేర్ రిజిస్ట్రేషన్ (వేదిక) - 16
వలసవాసనలు వదలించుకుంటున్న.. (అంతర్జాతీయం) - 24
మన భారత్ (చర్చ) - 26
క్రాంతి మయూఖ (పుస్తక సమీక్ష) - 32
ద్రవ్యవిలువను కాపాడుకోవటం ఎలా? (ఆర్థికం) - 34
గీత సాహితీ 'ప్రతిభ' (మహిళ) - 14
మాతృమూర్తులే అసలు విజేతలు (క్రీడ) - 43
అంచనాలు అందుకోని 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' (సినిమా) - 50

జి20 న్యూఢిల్లీ డిక్లరేషన్

వసుధైక

జి 20 ఢిల్లీ సదస్సు వేదికకు నేపథ్యంగా ఏర్పాటు చేసినది కోణార్క సూర్యదేవాలయ రథచక్రం. ఉద్దేశం ఏదైనా, యాదృచ్ఛికమే అయినా కాలం మారిన సంగతిని ఆ విధంగా ఈ సదస్సు అద్భుతంగా ఆవిష్కరించింది. గిర్రున తిరుగుతున్న ధరాతలంలో పేద దేశాలు తలెత్తుకుంటున్నాయి. సంపన్న దేశాలు వాటి కోరికలను, ఆకాంక్షలను మన్నిస్తున్నాయి. ఇక జి 20 వేదిక పేరు 'భారత మంటపం'. అక్కడ ప్రతిధ్వనించినది 'వసుధైక కుటుంబకం' అన్న మంత్రం. అదే ఢిల్లీ ప్రకటన. ఇది చరిత్రాత్మకం.

దోపిడీకి ఆస్కారమిచ్చే 'ప్రపంచం ఒక విపణి' అన్న పాశ్చాత్య పెట్టుబడిదారీ భావన నుంచి 'ప్రపంచం ఒక కుటుంబం,' 'మానవ కేంద్రిత విధానం' అన్న భావన దిశగా ప్రపంచాన్ని నడిపించడం ద్వారా భారత అధ్యక్షతన జరిగిన జి20 సదస్సు ఘన విజయాన్ని సాధించింది. జి20 సదస్సు ముగిసీ ముగియకముందే ఆర్థికవేత్త జెఫ్రీ సాక్స్ అమెరికా నేతృత్వంలోని ప్రపంచ క్రమానికి తెరపడినట్లే అంటూ చేసిన ప్రకటనను కూడా ప్రపంచం గమనించింది. ఇందుకు సంకేతంగా, భారత చరిత్రలోనే మొట్టమొదటిసారి యూఎస్ అధ్యక్షుడు ప్రధాని మోదీని కలిసేందుకు స్వయంగా ఆయన కార్యాలయానికి వెళ్లడాన్ని చూపవచ్చు. ఈ నేపథ్యంలోనే జి20లో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వాన్ని కల్పించి గ్లోబల్ సౌత్‌కు పెద్ద దిక్కుగా, వాణిగా, నూతన ప్రపంచ క్రమ నిర్దేశకునిగా ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ నిలువనున్నట్టు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. రానున్న సమావేశాల నాటికి బహుశ దీనిని జి21 అని మనం చెప్పుకోవలసి ఉంటుంది.

జి20 సదస్సులో ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యానికి మాతృక భారతదేశమని, చర్చలు, ప్రజాస్వామిక సూత్రాలపై ప్రాచీనకాలంగా ఈ పురాతన దేశానికి ఉన్న విశ్వాసం తిరుగులేనిదని, అంతర్జాతీయ సమాజానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలియచెప్పడం కూడా ఒక కీలక విషయంగా చెప్పుకోక తప్పదు. దీనితో పాటుగా ప్రపంచ వేదికపై తమ ప్రవర్తన అన్నది భారతీయతకు మౌలిక సూత్రమైన 'వసుధైక(క)వ కుటుంబకం' అన్న భావనపై ఆధారపడి ఉంటుందని, ఈ భావన ప్రతి భారతీయుడినీ భూమి పట్ల బాధ్యతాయుతంగా అనుసంధానమయ్యేలా చేస్తుందని కూడా ఆయన చెప్పడం భారతదేశం పర్యావరణ మార్పు విషయంలో ఎంత బాధ్యతతో ప్రవర్తిస్తుందో పట్టి చూపుతూ పాశ్చాత్య దేశాల వినిమయ ధోరణిని పట్టి చూపింది.

ప్రకటనను నవంబర్‌లో సమీక్షించుకుందాం

జి20కి భారతదేశం అధ్యక్షత వహిస్తున్నదంటే, 'భారతదేశం ప్రపంచ నాయకునిగా ఎదుగుతున్నదని, ఇప్పుడు ప్రపంచానికి నూతన నియమావళిని, క్రమాన్ని ఏర్పరచడమే కాక పరిష్కారాలను కూడా అందించగలదనే స్థాయిలో ఉందని గుర్తించడమే' అని మేధావులు అంటున్న మాటలు ఎంత మాత్రం అసత్యం కాదనే విషయాన్ని సెప్టెంబర్ 10తో ముగిసిన జి-20 సమావేశాలు నిరూపించాయి. జి 20 సదస్సుకు ప్రధానమంత్రి మోదీ ప్రపంచ నాయకులకు ఆతిథ్యం ఇచ్చిన తీరు, ఉమ్మడి ఆమోదంతో ఆఫ్రికన్ యూనియన్‌ను జి20 లోకి

కుటుంబకం

ప్రపంచం ఒక కుటుంబం, మనమంతా సోదరులం అన్న భారతీయ భావనను పాశ్చాత్య దేశాలు బాగా అర్థం చేసుకోవడానికి ఆస్కారం కల్పించింది. ఏమైనా ప్రపంచం మీద భారత్ విశ్వగురు ముద్రను వేస్తోందని ఇక చెప్పవచ్చునని ఈ సదస్సు నిరూపించింది. అడుగడుగునా భారతీయతను ప్రతిష్టించిన ఈ సమావేశం ఈ ఆర్యభూమిని భారత్ అని పిలవడం ఎంత సబబో చెప్పకనే చెప్పింది. ఏడాదిపాటు భారత్ అధ్యక్షతన సాగిన జి20 ప్రయాణం చరిత్రాత్మకం.

ఆహ్వానించడం, అధ్యక్షతను బ్రెజిల్‌కు అప్పగించిన వైనాన్ని ప్రపంచం ఆసక్తిగా గమనించింది. ఒకవైపు బ్రెజిల్‌కు బాధ్యతను అప్పగిస్తూనే, నవంబర్ వరకు అధ్యక్షత బాధ్యతలు భారత్‌కే ఉంటాయని, ఈ సమావేశంలో ఆమోదించిన అంశాల పరిస్థితి ఏమిటన్న విషయాన్ని నవంబర్‌లో దృశ్యమాధ్యమం ద్వారా సమీక్షించుకుందామని ప్రధాని మోదీ ప్రకటించడం, అందుకు స్పందిస్తూ బ్రెజిల్ అధ్యక్షుడు తాము కూడా భారత్ వేసిన మార్గంలోనే పయనిస్తామని ప్రకటించడం మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అద్దం పడుతున్నది.

అనూహ్యంగా వెలువడిన ప్రకటన

చివరి నిమిషం వరకూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ రాడని, చైనా, రష్యా అధ్యక్షులు కూడా గైర్హాజరవుతున్నందున ప్రకటన వెలువడడం సందేహమే అని భావించిన వారందరినీ నిరాశపరుస్తూ 'జి 20– న్యూఢిల్లీ ప్రకటన' వెలువడింది. ఉదారవాదులు, నిరాశావాదులు, వామపక్షవాదులు, భారత్ వ్యతిరేకులు, ద్వేషుల ఆశలపై నీళ్లు చల్లుతూ సమావేశం మొదటి రోజునే ఏకగ్రీవంగా 'న్యూఢిల్లీ ప్రకటన'ను ఆమోదింపచేసి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తడం మనందరం చూశాం.

'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' అన్న ఇతివృత్తంతో సెప్టెంబర్ 9, 10వ తేదీలలో జరిగిన ఈ సదస్సులో మూడు గోష్ఠులు నిర్వహించి, ఆహార భద్రత, పర్యావరణం, ఇంధనం, అభివృద్ధి, ఆరోగ్యం, డిజిటలీకరణలపై నాయకులు చర్చించారు. ఈ అంశాలపై జరిగిన చర్చల సారాంశంతో ఢిల్లీ ప్రకటనను విడుదల చేసినట్టు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.

ముఖ్యంగా, రష్యా –ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి సంబంధించిన ప్రస్తావనలతో, ఎవరి నుంచీ అభ్యంతరాలు లేకుండా ఈ ప్రకటన వెలువడడం మరింత ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ ప్రకటనలో నాలుగు పర్యాయాలు ఉక్రెయిన్ ప్రకటన వచ్చినప్పటికీ, ఒక్కసారి మాత్రమే రష్యా పట్ల కటువైన భాషను ఉపయోగించడంతో ఈ ప్రకటన పట్ల రష్యా ఆనందాన్నే వ్యక్తం చేసింది. యుద్ధమన్నది ఈ యుగానికి చెందిన పరిణామం కాదని చెప్తూనే, ఈ రెండు దేశాల మధ్య చర్చలు జరిగేలా చూడవలసిన బాధ్యత జి 20ది కాదని ఐక్యరాజ్య సమితిదని ప్రధానమంత్రి స్పష్టం చేయడం కూడా రష్యాకు సంతోషాన్ని కలిగించి ఉండవచ్చు. ఎందుకంటే, భద్రతా మండలిలో వీటో శక్తిని రష్యా మాత్రమే కాదు, మిత్రదేశం చైనా కూడా కలిగి ఉంది. కనుక, రష్యా ఒకవేళ రాజీ పడవలసి వస్తే, తనకు అనుకూలమైన రీతిలోనే ఆ రాజీ జరిగేలా చూసుకుంటుంది.

జి7 దేశాల మద్దతుతో ఉక్రెయిన్ యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే, అందుకే ఈ పేరుతో పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్ పేరుతో ప్రకటనను హైజాక్ చేసే అవకాశాన్ని భారత్ ఇవ్వలేదు.

వీటన్నింటినీ మించి ఇదే విభాగంలో ప్రస్తావించిన తీవ్రవాదం, దానిని ఎదుర్కొనడం, వారికి ధన సహాయం చేసి ప్రోత్సహించేవారికి సంబంధించిన అంశాలపై తీసుకోవలసిన చర్యలను సౌదీ అరేబియా, యుఎఇ చేత కూడా అంగీకరింప చేయడం ద్వారా పాకిస్తాన్‌ను, అక్కడ కూర్చొని ఉన్న తీవ్రవాదులను వారి కర్మానికి వారినే వదిలిపెట్టిందని పించక మానదు. ఎందుకంటే, ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలలో కూడా పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాద కార్యకలాపాలు, అందుకు కారకులైన వారి మీద ఆంక్షలకు చైనా నిరాకరిస్తూ వచ్చింది. కానీ ఈసారి ప్రకటనలో సంతకం చేయడం ద్వారా పాక్‌ను అనాథగా వదిలిపెట్టిందా అనిపించక మానదు. నిన్నటి వరకూ ఇస్లామిక్ ఉగ్రవాదానికి నిధులు ఇచ్చి, ప్రోత్సహించిన దేశాలలో సౌదీ అరేబియా, యుఎఇ కూడా ఉన్నాయి. అయితే, వారు ప్రధాని మోదీ సత్సంబంధాలు నెరపుతున్న క్రమంలో తమ పంథాను మార్చుకుని, భారత్ వైఖరిని సమర్థిస్తున్నందున వారు సంతకం పెట్టడంలో ఆశ్చర్యం లేదు కానీ చైనా ఇందుకు అంగీకరించి భారత్‌ను ఆశ్చర్యపరిచిందనే చెప్పాలి.

హాజరుకారనుకున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్ హాజరుకాగా, చైనా తన ప్రధానమంత్రిని పంపించడం ద్వారా పరోక్షంగా తన హాజరీని ప్రకటించుకున్నది. అలాగే, పుతిన్ రాకపోయినప్పటికీ రష్యా విదేశాంగ మంత్రి లావరోవ్ ప్రాముఖ్యతను కూడా కొట్టి పారేయలేం. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయం ఏంటంటే, చైనా, రష్యాలు సహా అన్ని దేశాలూ కూడా ఎక్కడా, ఏ అంశంలోనూ ప్రకటనకు మోకాలడ్డకుండా ఆమోదాన్ని తెలుపడం అన్నది భారత ప్రాబల్యం ఊర్ధ్వముఖంగా ఉన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది.

ప్రకటనలో ప్రధాన అంశాలు

మొత్తం 20 దేశాల సభ్యులూ కూడా ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న రాజకీయ, ఆర్థిక, పర్యావరణ సవాళ్లకు సంబంధించిన అంశాలపై జి20 అంగీకారానికి వచ్చింది. ముఖ్యంగా, అంతర్జాతీయ క్రమంలో బడుగు బలహీనవర్గాలతో కూడిన గ్లోబల్ సౌత్‌తో పాటుగా, ధనిక, పేద దేశాలలో బడుగు బలహీన, నిరుపేద వర్గాల ప్రయోజనాలను కాపాడడంలో భారత పెద్దన్న పాత్ర వహించడంతో పాటు, ఈ సమస్యల పరిష్కారానికి ప్రకకటన స్పష్టమైన ప్రాధాన్యతలను, సూత్రాలను నిర్దేశించింది.

అలాగే దారిద్ర్యంపై పోరాటంలోనూ, పర్యావరణ సంక్షోభంపై పోరాటంలోనూ ఎటువంటి రాజీ ఉండదని అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ స్పష్టం చేసింది. వృద్ధికి హామీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డిజి)లను తిరిగి పట్టాలెక్కించడం, పర్యావరణ సంక్షోభంపై యుద్ధం, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధత, మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ బ్యాంకుల (ఎండిబి)ల సంస్కరణ, రుణ సంక్షభాన్ని ఎదుర్కొనడం, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ)లను విస్తరించడం, ఉద్యోగ, ఉపాధి సృష్టి, జెండర్ అంతరాన్ని పూడ్చడం, మహిళల నేతృత్వంలో అభివృద్ధి, గ్లోబల్ సౌత్‌కు వాణిని ఇవ్వడం అన్న ఇతివృత్తాలు ఈ ప్రకటనా పత్రంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి.

ఇందులో ముఖ్యంగా మల్టీలేటరల్ ఆర్గనైజేషన్లలో (బహుపాక్షిక సంస్థలు) సంస్కరణలు జరగాలన్న భావన కనిపిస్తుంది. అంటే, డీకలోనియలైజేషన్ (వలసపాలన భావనల నుంచి ముక్తి) దిశగా భారత్ తాను నడవడమే కాదు, పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలను నడిపించేందుకు నడుంకట్టింది. ఈ సంస్థలలో సంస్కరణలు చేసి, గ్లోబల్ సౌత్ దేశాలకు ఇందులో ప్రాతినిధ్యం ఇస్తే తప్ప పాశ్చాత్య దేశాల గుప్పిట నుంచి పూర్తిగా బయిటపడదు. వీరందరి భాగస్వామ్యం ద్వారా బహుళ కరెన్సీ ప్రపంచాన్ని సృష్టించడం సాధ్యం కానుంది.

దీనితోపాటుగా సరఫరా గొలుసులను దారి మళ్లించడం అన్నది అత్యంత ప్రధాన అంశంగా ఈ సమావేశాలలో ప్రతిఫలించింది. ఇందులో భాగంగానే తన దిగుమతులతో ప్రపంచాన్ని మార్కెట్‌గా మార్చాలనుకున్న చైనా 'వన్ బెల్ట్ వన్ రోడ్'ను తిరస్కరిస్తూ, 'ఇండియా– మిడిల్ ఈస్ట్ – యూరోప్ ఆర్థిక కారిడార్'ను ప్రతిపాదించింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సంక్షోభంలో కూరుకుపోతున్న ఐరోపా దేశాలు ఇందుకు ఆనందంగా అంగీకరించడంలో మనం పెద్దగా ఆశ్చర్యపోనవసరం లేదు.

పర్యావరణ లక్ష్యాలు

పర్యావరణం అన్నది నదన్సులో ప్రధాన ఇతివృత్తంగా ఉన్నది. ఈ పర్యావరణ సమస్యలను పరిష్కరించవలసిన అత్యావశ్యకతను భారత్ తన అధ్యక్షతన పట్టి చూపింది. సభ్యులు హరిత ఉద్గారాలను తగ్గించుకుని పునరావృత ఇంధన మూలాల వైపు మళ్లాలని కోరింది. వాస్తవానికి పాశ్చాత్య దేశాలు తమ ఉత్పత్తినంతా అభివృద్ధి చెందిన దేశాల నెత్తిన రుద్ది తాము వినిమయ దారులుగా ఉంటూ పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గురించి మాట్లాడుతుంటారు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా వారిపై ఈ నిబంధనలు రుద్దడం మనందరికీ తెలిసిందే.

ఈ నేపథ్యంలో పర్యావరణ లక్ష్యాలను సాధించడానికి అవసరమైన మార్గాలను కూడా సమావేశం చర్చించింది.

ఆరోగ్యం, మహమ్మారుల సమయంలో సంసిద్ధత

ఆరోగ్య పరిరక్షణపై జి20 సదస్సు నిశిత దృష్టి పెట్టింది. కొవిడ్ -19 మహమ్మారి సంక్షోభం ఇప్పటికీ ప్రపంచానికి ఆందోళనను కల్పిస్తోంది. అందుకే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, మహమ్మారికి సంసిద్ధం చేయడం పై భారత్ దృష్టి పెట్టింది. జి20 నాయకులు సమానంగా వాక్సీన్ల పంపిణీ, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పెంచడం, భవిష్యత్ ఆరోగ్య సంక్షోభాలలో అంతర్జాతీయ సహకారంపై ఈ ప్రకటన ద్వారా అంగీకారానికి వచ్చారు.

సమ్మిళిత వృద్ధి

సమ్మిళిత, సామాజిక అభివృద్ధి అన్నవి భారత్ అధ్యక్షతన జరిగిన జి20 కీలక ప్రాధాన్యతలుగా ఉన్నాయి. సభ్యదేశాలు అసమానతలను గుర్తించి, సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించాయి. ఇందులో భాగంగా, విద్య, జెండర్ సమానత, దారిద్ర్య నిర్మూలన, ఎవరినీ వెనుకవదిలి పెట్టకపోవడం వంటి అంశాలపై చర్చ జరిగింది.

డిజిటల్ పరివర్తన

డిజిటల్ సాంకేతికతల పరివర్తనాత్మక శక్తిని జి20 దేశాల నాయకులు గుర్తించారు. భారత అధ్యక్షతన, సైబర్ భద్రత, డిజిటల్ విభజన వంటి సవాళ్ళను పరిష్కరిస్తూ డిజిటీకరణ లబ్ధి పొందడం ఎలా అన్న విషంపై చర్చ జరిగింది. ఆధునిక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ ఆవిష్కరణ ప్రాముఖ్యతను ఇది పట్టి చూపింది.

అంతర్జాతీయ భాగస్వామ్యాలు

ఈ సమావేశంలో ప్రపంచ భాగస్వామ్యాలు, బహుళపాక్షికత ప్రాముఖ్యతను ఉద్ఘాటించడం జరిగింది. ప్రపంచ సవాళ్ళను పరిష్కరించేందుకు కలిసి పని చేస్తామని, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థలను బలోపేతం చేయాలనే దానిపై చర్చించి, ఆ దిశగా పని చేసేందుకు సభ్య దేశాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి.

ఏకాభిప్రాయాన్ని కూడగట్టడం

అన్ని జి20 సభ్యదేశాల అభిప్రాయాలు కూడా వినిపించే పరిష్కారాలను రూపొందించి, ఏకాభిప్రాయాన్ని సులభతరం చేయడంలో భారత్ కీలక పాత్ర పోషించింది. ఒకరిపై ఒకరు ఆధారపడటం పెరుగుతున్న తరుణంలో అంతర్జాతీయ సహకారం, బహుళపాక్షికత ప్రాముఖ్యాన్ని ఈ నదస్సు పునరుద్ఘాటించింది. ఎటువంటి బ్రాకెట్లు, అభ్యంతరాలు, ఫుట్‌నోట్లు లేదా చైర్ సమ్మరీ అనేవి లేకుండా ఢిల్లీ ప్రకటన వెలువడడానికి భారత్ చేసిన కృషి విజయవంతమైంది.

ఢిల్లీ ప్రకటనలోని అంశాలకు అటు చైనా నుంచి కానీ ఇటు రష్యా నుంచి కానీ పెద్దగా ప్రతిఘటన రాకపోవడం గమనించవలసిన విషయం. ఏమైనా కాస్త సణుగుడు వినిపిస్తే పాశ్చాత్య దేశాల నుంచి వినిపించేదే తప్ప ఈ దేశాల నుంచి కాదు. అందుకే పెద్దగా వివాదాలు లేకుండా ప్రకటన ఆమోదానికి నోచుకుందని చెప్పవచ్చు.

అన్ని దేశాల మద్దతును కూడగట్టడంలో 'జి20 షెర్పా అమితాబ్ కాంత్' పోషించిన పాత్ర మరువ లేనిది. మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇది భారత్‌కు ఒక గొప్ప విజయం మాత్రమే కాదని, ఇది ఉద్భవిస్తున్న మార్కెట్లన్నింటి విజయమని అమితాబ్ కాంత్ పేర్కొన్నారు. ఎందుకంటే, ఈ పత్రం గ్లోబల్ సౌత్ వాణిని వినిపించడమే కాక, వారి దృష్టి కోణం నుంచి లిఖించిందని ఆయన చెప్పారు. ఆ పత్రాన్ని చదివితే, జి20 ఇంతటి శక్తిమంతమైన, నిబద్ధతతో కూడిన, ముఖ్యమైన పత్రాన్ని తన చరిత్రలో ఎప్పుడూ రూపొందించలేదని సగర్వంగా చెప్పారు.

బలమైన, విశ్వసనీయత కలిగిన రాజకీయ నాయకత్వం ఉండటం, ఆ వ్యక్తి కూడా ప్రజాస్వామికంగా ఎన్నికైన వ్యక్తి అవడమే తాము ఈ విజయాన్ని సాధించడానికి ప్రధాన కారణమని కాంత్ చెప్పారు. అది లేకపోతే ఇది జరిగి ఉండేది కాదని స్పష్టం చేశారు. భారతదేశ వర్చస్సు ప్రస్తుతం అంతర్జాతీయంగా ఊర్ధ్వముఖంగా ఉండటం కూడా ఈ విజయానికి తోడ్పడిందని చెప్పారు. భారత్ అభివృద్ధి కథనం అత్యంత విశిష్టమైనది కావడమే ఇందుకు కారణమని చెప్పారు. ఈ రెండు అంశాలే ఈ ప్రక్రియలో కీలకంగా ఉపయోగపడ్డాయని కాంత్ చెప్పడం భారత్ వైభవాన్ని పట్టి చూపుతుంది.

దేశవ్యాప్తంగా ఏడాదిపాటు జి 20 సమావేశాలు

అభివృద్ధి చెందిన దేశాలు కూడా నిర్వహించని విధంగా భారత్ తన అధ్యక్షతన జి20 సమావేశాలను నిర్వహించింది. జి20 సమావేశాలు పెద్ద గొప్పవేం కాదని, భారత్‌లోనే ఇంత హడావిడి చేస్తున్నారని కొందరు పాశ్చాత్యులు వ్యాఖ్యానించినప్పటికీ, భారతదేశ వైవిధ్యాన్నీ, భిన్నత్వంలో ఏకత్వ విలక్షణతనూ పాశ్చాత్య దేశాలకు పట్టి చూపేందుకు భారత్ ఈ మార్గాన్ని ఎంచుకుంది. జి20 అధ్యక్షత పగ్గాలను చేపట్టిన తరువాతి నెల నుంచే దేశలో దాదాపు 50 సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలన్నీ ఢిల్లీలో కాకుండా ఆసేతు హిమాచలం అన్నట్టుగా ప్రతి రాష్ట్రంలోనూ, ఆ రాష్ట్ర ప్రత్యేకతను బట్టి అక్కడ ఒకసారి లేదా రెండుసార్లు సమావేశాలను నిర్వహించారు. తొలి షెర్పాల సమావేశం గత డిసెంబర్‌లో రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరుగగా, అవినీతి వ్యతిరేక వర్కింగ్ గ్రూప్ సమావేశం 2023

కోణార్క్ రథచక్రం

అంతర్జాతీయ నాయకులతో కలిసి ప్రధాని మోదీ ఉన్న ఫోటోల నేపథ్యంలో మనకు కనిపించే కోణార్క్ చక్రం ఒడిషాలోని 13వ శతాబ్దపు శిల్పకళా అద్భుతం. ఇది కళాకారుల అద్భుత నైపుణ్యాలకు అద్దం పట్టడమే కాదు, ఇది కాలపు శాశ్వతత్వ చక్రానికి తార్కాణంగా ఉంటుంది. అంతే కాదు, భారతదేశ తాత్విక, శిల్పకళా నైపుణ్యాలను ఇది ప్రదర్శిస్తుంది.

భారతదేశ కాలాతీత సాంస్కృతిక అస్తిత్వానికి ఒక రూపకంగా ఉన్న కోణార్క్ చక్రం సన్ డయల్‌ను సూచిస్తుంది. అందులో ఉన్న 24 ఊచల వంటివి రోజులో 24 గంటలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే, హిందువుల నమ్మకమై సృష్టి లయలను కూడా ఇది సూచిస్తుంది. దీనితో పాటుగా పుట్టినప్పటి నుంచి మరణించే వరకు జీవిత చక్రానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. అంతేకాదు, మోక్ష సాధనను, ఆత్మజ్ఞానాన్ని సాధించమని ప్రోత్సహిస్తుంది.

ఈ చక్రాన్ని జి-20 సమావేశ స్థలంలో ఉంచడమన్నది భారతదేశ ఘనమైన చరిత్రను, భావి అపరిమిత సంభావ్యతలకు గుర్తింపు.

రాజ్‌ఘాట్‌లో జి20 సారథులు

మహాత్మాగాంధీ సమాధి రాజ్‌ఘాట్‌ను దాదాపు 30 మంది జి20, ఇతర అంతర్జాతీయ సంస్థల నాయకులు సెప్టెంబర్ 10వ తేదీ ఉదయాన్నే దర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ అక్కడకు వచ్చిన జి20 నాయకులు అక్కడ కొద్ది క్షణాలు మౌనం పాటించారు. సమాధిని దర్శించేందుకు వచ్చిన నాయకులకు ప్రధాని మోదీ ఆహ్వానం పలికి చేతితో నేసిన ఖాదీ అంగవస్త్రాన్ని వేశారు. లోపలకు వెళ్లిన నాయకులకు వెనుక నేపథ్యంలో సబర్మతి ఆశ్రమం పోస్టర్ దర్శనమిస్తుంది. మహాత్మా గాంధీ 1917 నుంచి 1930వరకు అక్కడే ఉండి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన స్వతంత్ర పోరాటానికి మార్గదర్శనం చేశారు. రాజ్‌ఘాట్‌ను సందర్శించిన నాయకులలో సునాక్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, స్పెయిన్ ఉపాధ్యక్షుడు నాదియా కాల్వినో, జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ సమాధి వద్దకు పాదరక్షలు లేకుండా వెళ్లగా, బైడన్, తదితరులు అక్కడ ఇచ్చిన ఖాదీ చెప్పులు వేసుకుని వెళ్ళారు. నివాళులు అర్పించిన తర్వాత అక్కడ ఉన్న పీస్ వాల్ వద్ద సంతకాలు చేసి భారత మండపాన్ని చేరుకున్నారు.

జూన్ నెలలో రిషీకేశ్‌లో జరిగింది. కాగా, జరిగిన దాదాపు 50 సమావేశాలలో రెండు మూడు వర్చువల్ మోడ్‌లో జరుగగా, ఆరోగ్యం,ఉపాధి వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జెనీవాలో, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమావేశం పారిస్‌లో, ఆర్థికమంత్రులు, కేంద్ర బ్యాంకులకు సంబంధించిన సమావేశం వాషింగ్టన్ డీసీలో జరిగాయి. మిగిలినవి కశ్మీర్, వారణాసి, హైదరాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, గౌహతి, గాంధీనగర్, ఖజురాహో ఇలా భారతదేశ తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, మధ్య ప్రాంతాలలో జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులకు అక్కడి చారిత్రక, వారసత్వ కట్టడాలను, సంస్కృతిని, ఆహారాన్ని పరిచయం చేయడం ద్వారా దేశ ఘనతను పరోక్షంగా చాటారు.

విందులో ఉపయోగించిన వెండి, బంగారు పూత పాత్రలు

రాష్ట్రపతి విందు

ప్రపంచ దేశాల నుంచి వచ్చిన నాయకులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందును అతిథులందరూ ఆస్వాదించారన్నది వాస్తవం. మన దేశంలో కొందరు రాజకీయ నాయకులు తమను పిలవనందుకు దానిపై నిందలు వేసినప్పటికీ, 'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం' సందర్భంగా అతిథులకు చిరుధాన్యాలతో చేసిన రుచికరమైన వంటకాలను వడ్డించారు. అన్ని దేశాలవారు ఆస్వాదించే రీతిలో చెఫ్‌లు ఈ పదార్థాలను తయారు చేశారు.

రాష్ట్రపతి విందులో ప్రధానంగా చెప్పుకోవలసిన విషయం, ఇక్కడ మాంసాహారం, మద్యం మినహాయించడం. భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా ప్రపంచ నాయకులకు ఆహారాన్ని పరిచయం చేయడం అభినందనీయమైన విషయం. ఈ విందు ఆహ్వానం 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అని కాకుండా 'భారత రాష్ట్రపతి' పేరుతో వెలువరించడం భారత విపక్షాలకు నచ్చలేదు. దీనిని రాజకీయం చేయాలని అనుకున్నా సాధ్యం కాలేదు.

భారత మంటపం

భారతీయతను, భారతీయ సంస్కృతినీ అడుగడుగునా ప్రదర్శించడంలో మన నిర్వాహకులు విజయం సాధించారు. జి-20 జరిగే స్థలంలోని భారత మంటపంలో ప్రభుత్వం భారత దేశ ప్రజాస్వామిక చరిత్ర, సామాజిక, సాంస్కృక చరిత్రకు సంబంధించిన ప్రదర్శనలను నిర్వహించింది. భారతదేశంలోని ప్రతి ప్రముఖ ప్రదేశం నుంచి ఒక ప్రతీకను ఇక్కడ ప్రదర్శించడం ద్వారా భారతదేశం లోని సాంస్కృతిక వైవిధ్యాన్ని, సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు.

ఒకప్పటిలా తాజ్‌మహల్ నమూనా కాకుండా మండపం ముందు నటరాజ విగ్రహాన్ని ఏర్పాటు నుంచి, నలాంద విశ్వవిద్యాలయం, కోణార్క్ సూర్యాలయ చక్రం ద్వారా మన గొప్పతనాన్ని పట్టిచూపే చిహ్నాలను, వాటి వెనుకగల తాత్వికతను నాయకులకు పరిచయం చేశారు. వాస్తవానికి జియో పాలిటిక్స్‌లో సైనిక, ఆర్థిక శక్తికన్నా కళలే ఆమోదాన్ని కూడగట్టడంలో శక్తిమంతమైన పాత్రను పోషిస్తాయట.

అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన బిహార్‌లోని ప్రాచీన నలందా విశ్వ విద్యాలయంలో విద్యార్జనకు కేంద్రస్థానంగా ఉండేది. ఇందులో విద్యను ఆర్జించేందుకు ప్రపంచ దేశాలవారంతా పోటీ పడేవారన్నది చరిత్ర. 12వ శతాబ్దంలో భక్తియార్ ఖిల్జీ సేనలు నిప్పంటించడంతో దగ్ధమైన ఈ సంస్థ గ్రంథాలయం 7 నెలలవరకూ కాలుతూనే ఉందని చెప్తారు. ఆచార్య నాగార్జునుడు, ఆర్యభట్ట, ధర్మపాలుడు వంటి వారి పేర్లు చరిత్రలో ప్రతిధ్వనిస్తుంటాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే నలంద, భారతీయుల విమర్శనాత్మక ఆలోచనను, మేధో పరమైన వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

'తొలి మహిళ'ల కోసం గిరిజన కళల ప్రదర్శన

భారత మంటపంలో ట్రైబ్స్ ఇండియా పెవిలియన్‌లో సంప్రదాయ గిరిజన కళలు, కళా

పోయి పోయి ఆ యోగి దగ్గరే చతికిల పడాలా?

ఎంతపని జరిగిపోయింది! ఎంకి పెళ్లి సుబ్బి చావుకి వచ్చిందని.. జి20 ఢిల్లీ సదస్సు 'ఇండియా' కూటమిని మహా ఇరకాటంలోకి నెట్టేసింది. ఇప్పటికే బీటలు వారిన 'ఇండియా' కూటమిలో ఒకపాటి భూకంపం తెచ్చింది ఈ కొత్త పరిణామం. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'భారత రాష్ట్రపతి' ఇచ్చిన విందుకు (సెప్టెంబర్ 9వ తేదీ రాత్రి) హాజరయ్యారు. దీని మీద లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత అధీర్‌రంజన్ చౌధురి స్పందన బొత్తిగా పిల్ల చేష్టలా కనిపిస్తున్నది. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె అనుసరిస్తున్న వైఖరి ఈ విందుతో బలహీనమైపోవడం లేదా అంటూ ఆయన వాపోయారు. అంతేనా, తనదైన శైలిలో, హావభావాలతో దీనిని వ్యతిరేకించారు, ఇలా- 'ఆవిడ ఆ విందుకి వెళ్లకపోతే నష్టమేమీ లేదు కదా! మిన్ను విరిగి మీద పడిపోదు కదా! మహాభారతం అపవిత్రమైపోదు కదా! ఖురాన్ కూడా అపవిత్రమైపోయేది కాదు కదా!' అన్నారాయన. మొగుడు కొట్టినందుకు కాదు, సవతి నవ్వినందుకు అన్నట్టు, మమత ఆ విందుకు వెళ్లినందుకు కాదు, పోయి పోయి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హోంమంత్రి కూర్చున్న టేబుల్ దగ్గరే ఈవిడ కూడా కూర్చున్నారట. అదే ఆ కాంగ్రెస్ నేత కడుపును మరింత మండిస్తోంది. అయినా పలువురు బీజేపీయేతర ముఖ్యమంత్రులు ఆ విందుకు వెళ్లకుండా ఆగిపోతే, ఈవిడే తగుదునమ్మా అంటూ పరుగెత్తింది అంటున్నారు అధీర్. చాలామంది ముఖ్యమంత్రులు విందుకు దూరంగా ఉన్నారు, అసలు రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు ఆహ్వానమే లేదు, అలాంటప్పుడు ఆ విందులో ఏముందని మమత వెళ్లారు? అని ప్రశ్నించారు అధీర్. ★

ఖండాలు, పెయింటింగ్‌లు, మృణ్మయ కళ (పాటరీ), వ్రస్తాలు, సేంద్రియ సహజ ఉత్పత్తులతో పాటుగా మరెన్నో వస్తువులను తొలి 'మహిళ'ల కోసం ప్రదర్శించారు.

ఈ ప్రదర్శనలో పిథోరా కళలో ప్రముఖ కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత పరేష్ రాథ్వా పాల్గొని గుజరాత్, మధ్యప్రదేశ్‌కు చెందిన రాథ్వా, భిలాలా, నాయక్, భిల్ గిరిజన తెగలు ఆచారప్రకారం అనుసరించి, గౌరవించే, సుసంపన్నమైన కళలను, ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా సమర్పించారు. ప్రాచీన కళ పట్ల ఈ ఉద్వేగభరితమైన వైఖరి మన సాంస్కృతిక ఉన్నతిని పునరుద్ధరించడమే కాక ప్రపంచవ్యాప్తంగా ఉత్సుకతను సృష్టించింది.

మధ్యప్రదేశ్ నుంచి గోండ్ పెయింటింగ్, ఒడిషా కళాకారుల సౌర పెయింటింగ్స్ నయనానంద కరంగా, అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. వీటితోపాటుగా, ఎత్తైన ప్రదేశాలకు చెందిన లేహ్, లడాఖ్, హిమాచల్‌ప్రదేశ్ కు చెందిన బోధ్, భూటియా గిరిజనుల నేసే అంగోరా, పష్మీనా శాలువలను తప్పనిసరిగా చూడాల్సిందే. అలాగే, నాగాలాండ్‌కు చెందిన కోన్యాక్ గిరిజనులు తయారు చేసిన రంగురంగుల ఆభరణాలు కంటిని ఆకర్షించి, అలరించాయి.

మధ్యప్రదేశ్ నుంచే వచ్చిన కళకళలాడే మహేశ్వరీ చీరెలను, అస్సాంకు చెందిన బోడో గిరిజనులు సున్నితంగా నేసే ఎరి లేదా మిల్లీనియం సిల్క్ వస్త్రాలు విలువకే కొత్త కోణాన్ని ఆపాదించాయి.

కరిగించిన లోహాలు, పూసలు, రంగురంగుల గాజు ముక్కలు, చెక్క బంతులను కరిగించి చెక్కే ధోక్రా ఆభరణాలు ఆ జాతి విలక్షణతను, విలువను పట్టిచూపుతూ అందరినీ ఆకర్షించాయి. ఈ సంప్రదాయ ఆభరణాలు సహజ ఇతివృత్తాన్ని కలిగి, అధునాతనంగా ఉంటాయి. పశ్చిమ బెంగాల్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల నుంచి వచ్చే గిరిజన చేతివృత్తి కళాకారులు ఈ సహజసిద్ధ కళాఖండాల శిల్పులు.

రాజస్తాన్‌లోని మీనా తెగ గిరిజన హస్తకళాకారుల లోహ అంబారీ కళా నైపుణ్యం ఎంతో సున్నితంగా, అందంగా, నాజూకుగా కనిపిస్తుంది. ఈ ఉత్పత్తులు రంగుల లేదా అలంకరణ కళ అయిన ఎనామెలింగ్‌ను (పింగాణి పూత) ఉపయోగించి ఆభరణపు లోహ ఉపరితలంపై పువ్వులు, పక్షులు తదితర సున్నిత డిజైన్లను జోడించి అలంకరిస్తారు. ఇవి కూడా ఈ ప్రదర్శనలో అత్యంతగా మహిళలను అలరించాయి.

సహజ ఉత్పత్తులు అయిన అరకు లోయ కాఫీ, తేనె, జీడిపప్పు, బియ్యం, భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు చెందిన సుగంధ ద్రవ్యాల వంటివి ప్రదర్శించిన అనేకానేక ఉత్పత్తులలో కొన్ని మాత్రమే.

వీటన్నిటితో పాటుగా, దేశ వారసత్వ సంపదను ఒకే కప్పు కిందకు తీసుకువస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్నివర్ణించే, సాంస్కృతిక, సంప్రదాయ చిత్రాల దృశ్యరూపకల్పనను ట్రైబ్స్ ఇండియా పెవిలియన్‌లో ప్రదర్శించింది. ★

ఎవరేమన్నారు?

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాతావరణ సంక్షోభం, దుర్బలత్వం, సంఘర్షణలకు అతివ్యాప్తి షాక్‌లతో బాధపడుతున్న తరుణంలో, జి20 ఇప్పటికీ మన కీలక సమస్యలకు పరిష్కారం చూపగలదని ఈ ఏడాది శిఖరాగ్ర సమావేశం నిరూపించింది.

– జో బైడెన్, అమెరికా అధ్యక్షుడు

స్పష్టమైన, సమానమైన ప్రయోజనాలు అందరికీ కలిగేలా కృషి చేయవలసిన అవసరానికి సంబంధించిన ఆరోగ్యవంతమైన పరిష్కారం ఈ ప్రకటన కనుగొందని భావిస్తున్నాను. ఇది అత్యంత మంచి ప్రయోజనాల్లో ఒకటి, మేము ఇప్పటికే ఆ పథంలో ఉన్నాం.

– లావరోవ్, రష్యా విదేశాంగ మంత్రి

నేను ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉక్రెయిన్‌లో ఇప్పటికీ రష్యా దురాక్రమణ కొనసాగిస్తున్న నేపథ్యంలో, ఐక్యత, శాంతి సందేశాలను అందించేందుకు తన జి 20 అధ్యక్షతన భారత్ తన మూల సూత్రాలకు కట్టుబడి తనకు సాధ్యమైనంత కృషి చేసింది.

– ఇమాన్యుపల్ మాక్రోన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు

"న్యూఢిల్లీ ప్రకటన భారత్‌కు గొప్ప దౌత్య విజయమని నిస్సందేహంగా చెప్పవచ్చు. న్యూఢిల్లీ ప్రకటనను ముక్త కంఠంతో ఆమోదింప చేయడానికి సభ్యదేశాలన్నింటిని ఒకే వేదికపైకి తీసుకురావడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన కృషి ప్రశంసనీయమైనది.

– కాంగ్రెస్ ఎంపీ, శశి థరూర్

రామ్

ప్రతిభకు, అనుభవానికి పురస్కారం

పత్రికా రచయితగా దాదాపు అర్ధశతాబ్దం ఉరుకులు, పరుగులు, పోరాటాలు, ప్రలోభాలు, ప్రమాదాలు, అన్వేషణలు, యాజమాన్యంతో ఘర్షణలు, అపజయాలు... అన్నీ దాటుకొని చివరికి వృత్తి పరమైన సంతృప్తిని మాత్రమే మూటకట్టుకున్న అరుదైన జర్నలిస్టుల్లో ఒకరు జి. వల్లీశ్వర్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారి 'ప్రతిభ పురస్కారం' (2021) ఆయనను వరించింది.

ఆగస్టు 30న విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన సభలో ప్రతిభా పురస్కార పత్రం, దుశ్శాలువ, రూ.20,116/- నగదుతో విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు, శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్‌లు వల్లీశ్వర్‌ని సత్కరించారు.

ఏలూరులో తొలితరం (1921) స్వాతంత్ర్య సమరయోధుడు గుండు వేంకటకృష్ణమూర్తి, శ్రీమతి లక్ష్మీనర్సమ్మల మూడవ కుమారుడు వల్లీశ్వర్. హైస్కూల్ రోజులనుంచీ పత్రికా రచన మీద మక్కువ. కళాశాల చదువు పూర్తికాగానే 'ఆంధ్రపత్రిక' విలేకరిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తన 34 సంవత్సరాల రిపోర్టింగ్ కెరీర్లో 8 ఏళ్లు 'ఆంధ్ర పత్రిక', తర్వాత 26సంవత్సరాలు ఏలూరు, తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ, హైదరాబాద్ నగరాలలో బ్యూరో చీఫ్ స్థాయి వరకు ఈనాడు, న్యూస్ టైం, ఈటీవీలకు సమున్నత ప్రమాణాలతో పనిచేసిన వ్యక్తిత్వం, ప్రతిభ ఆయనవి.

పురస్కారం స్వీకరించిన అనంతరం వల్లీశ్వర్ మాట్లాడుతూ-1971లో 'ఆంధ్రపత్రిక' విలేకరిగా ఏలూరులో ప్రారంభమైన తన జీవితంలో 1972-73 నాటి జై ఆంధ్ర ఉద్యమంలో ఒకవైపు పోలీసు కాల్పులలో క్షతగాత్రులైనవారికి సాయం చేస్తూ, మరోవైపు అర్ధరాత్రికి విజయవాడ చేరి ఆంధ్రపత్రికకి ఆ సుదీర్ఘ వార్త చేర్చడానికి పడిన కష్టాల దగ్గర నుంచి తను వృత్తిలో ఎదుర్కొన్న మలుపులు, మెరుపులు తెలియచేశారు. తిరుపతిలో పనిచేసే కాలంలో తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అవినీతి వ్యవహారాలు, నిధుల దుర్వినియోగం, రాజకీయ నాయకులతో ఘర్షణలు, 'ఎన్టీఆర్ తిరుపతి నుంచి పోటీ' వంటి అర్ధరాత్రి రహస్య కథనాలు, విశాఖపట్నంలో భారత నౌకాదళం, హిందుస్తాన్ షిప్ యార్డ్, స్టీల్ ప్లాంట్, పోర్టుట్రస్టు తదితర ప్రభుత్వ రంగ సంస్థలపై సంచలనం కలిగించే పరిశోధక వ్యాసాలు తనకు ఎంతో తృప్తినిచ్చాయన్నారు. దేశ రాజధానిలో జాతీయ నాయకుడు పి.వి. నరసింహా రావుతో సహా జాతీయ నాయకులతో అనుభవాలు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన జాతీయ స్థాయి కథనాలు తనకు చిరస్మరణీయమైన అనుభవాలని మిగిల్చాయన్నారు.

తొమ్మిది లోక్‌సభ ఎన్నికలు, ఏడు అసెంబ్లీ ఎన్నికల రిపోర్టింగ్, 1982 నాటి తిరుపతి-సైన్స్ మహాసభలు, 1992, 1994లలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ ప్లీనరీలు, 1990-95 కాలంలో పార్లమెంట్ రిపోర్టింగ్, 2001లో ఈటీవీ కోసం పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల రిపోర్టింగ్ తదితర కథనాలు తన వృత్తి నైపుణ్యానికి మెరుగు పెట్టుకోవడానికి దోహదపడ్డాయని చెప్పారాయన.

2005 జూన్ నుంచి 2015 మే వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే 'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికకు ప్రధాన సంపాదకులుగా ఉంటూ, ప్రభుత్వ గణాంక వివరాల ప్రచురణకు పరిమితమైన ఆ మాస పత్రికలో పఠనీయతను పెంచేలా పలు సాహితీ శీర్షికలను ప్రవేశపెట్టి, ఆ పత్రికను ఇతర సాహితీ పత్రికలతో పోటీ పడేలా తీర్చిదిద్దే అవకాశం లభించడం తన అదృష్టం అన్నారు.

"జర్నలిజంలో రిపోర్టింగ్ ఒక భాగం మాత్రమే. కానీ ఈ వృత్తికి న్యాయం చేయాలంటే వ్యక్తిగత జీవితం కొంత త్యాగం చేయాలి. ధైర్యం, వాక్చాతుర్యం, నిరంతర అధ్యయనం, ఓర్పు-సహనం, వృత్తి పట్ల అంకితభావం, సృజనాత్మకత, కనీస విలువలు ఉండాలి. వీటన్నింటితో కష్టపడితే చివరికి సంపా దించ గలిగేది జీవితాంతం ఉండే ఒక సంతృప్తి మాత్రమే. అది నాకు దక్కింది" అన్నారు.

రాజీవ్ గాంధీహత్య - దర్యాప్తుపై 'నిప్పులాంటి నిజం', పీవీ నర్సింహారావు జీవిత కథ 'నర సింహుడు', రిజర్వ్ బ్యాంకు పని తీరుపై 'ఆర్.బి.ఐ. రాతి గోడల వెనకాల' పేరుతో చేసిన తెలుగు అనువాదాలలో తనదైన ముద్రవేశారు.

వల్లీశ్వర్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న 'నమాచార భారతి' ఉపాధ్యక్షులు. 2021, 2022లలో జరిగిన గోల్కొండ సాహితీ ఉత్సవాలకి కన్వీనర్‌గా వ్యవహరించారు.

గింజల నరసింహారెడ్డి (కవిత), తేరాల సత్య నారాయణశర్మ (పరిశోధన), బి.నరహరి (చిత్ర లేఖనం), డా. ఈమని శివనాగిరెడ్డి (శిల్పకళ), ఎస్. కుమార్ - మేలత్తూర్ (నృత్యం), పూర్ణచందర్ (సంగీతం), దేచనాల శ్రీనివాస్ (నాటకం), వెద్మ శంకర్ (జానపదం), డా. ముదిగొండ అమర్‌నాథ శర్మ (అవధానం), డా. కొండపల్లి నిహారిణి (ఉత్తమ రచయిత్రి), డా. జి. అమృతలత (నవల-కథ) లను కూడా ప్రతిభ పురస్కారాలతో విశ్వవిద్యాలయం వారు సత్కరించారు. ★

ఓట్లు ఆస్తికులవీ, సీట్లు

ఉదయనిధి స్టాలిన్

తాత కరుణానిధి రాముని ఉనికిని ప్రశ్నిస్తే, మనవడు ఉదయనిధి సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చే వరకు వెళ్లాడు. ముసుగు-ద్రవిడవాదం. ప్రోత్సహించేది..వేర్పాటువాదాన్ని. ఇది డీఎంకే నిజరూపం. దీనికి పరాకాష్ట సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న పిలుపు. తమిళనాడులో బీజేపీ బలపడటాన్ని జీర్ణించుకోలేకపోతున్న డీఎంకే ఏకంగా ఒక జాతి జీవనానికి గుండెకాయ వంటి సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని వదరుతున్నది. ఇకనైనా తమిళులు, 'ఓట్లు ఆస్తికులవీ, సీట్లు నాస్తికులవా?' అని ప్రశ్నించాలి. అదొక రాజకీయ పోరాటం కాదు. ఆ కోణం నుంచి చూడవద్దు. కావలసింది ధర్మపోరాటం, ధార్మికయుద్ధం.

'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్య సాధారణమైనది కాదు. నిన్నటి కుట్రలకి ఇవాళ్టి కొనసాగింపు వ్యూహం. తమిళనాడు ప్రొగ్రెసివ్ రైటర్స్, ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇటీవల 'సనాతన నిర్మూలన' అనే ఇతివృత్తంతో సదస్సు నిర్వహించింది. దీనికి ఉదయనిధి హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని సెలవిచ్చారు. సనాతనాన్ని కేవలం వ్యతిరేకిస్తే చాలదు, పూర్తిగా పెళ్లగించాలని వ్యాఖ్యానించారు. ప్రజలను కులాలు పేరిట విభజించిందని తేల్చిపారేశారు. సమానత్వానికి, మహిళా సాధికారతకు ఆ ధర్మం వ్యతిరేకమని అన్నారు.

ఉదయనిధి వ్యాఖ్యలపై దేశమంతా మండిపడుతోంది. కానీ ఆ వ్యాఖ్యలు ఆశ్చర్యపరిచేవే కావు. ఆయన పార్టీ ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) లోనే హిందూ వ్యతిరేక మూలాలు ఉన్నాయి. దానికే ద్రవిడవాద ముసుగు. దేశద్రోహ చింతన ఉంది. దీనికి సామాజిక న్యాయం తొడుగు. ద్రవిడవాదం అంటేనే దేశ వ్యతిరేకతకు పర్యాయపదం. ఆ సంస్థ దేశాన్ని ఉత్తర, దక్షిణులుగా విడగొట్టాలని ఎనిమిది దశాబ్దాలుగా అవిశ్రాంతంగా పాటుపడుతోంది.

ఉదయనిధి తాత, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి రామసేతు వివాదంలో రాముని బర్త్ సర్టిఫికేట్, ఇంజినీరింగ్ పట్టా అడిగిన మూఢుడు. పెరియార్ ఈవీ రామస్వామి ద్రవిడవాదానికి ఆద్యుడు. అప్పట్లో రాముడి చిత్ర పటాన్ని చెప్పులతో కొడుతూ ఊరేగించాడు. ఇతడి సృష్టి ద్రవిడ కజగం. దాని చీలిక డీఎంకే. సామాజిక న్యాయాలు, సమన్యాయాలు అన్నీ అటకెక్కి ఇప్పుడు డీఎంకే కరుణానిధి కుటుంబ ఆస్తిగా మారింది. కరుణానిధి కొడుకు సీఎం స్టాలిన్. ఈయన తన కొడుకు ఉదయనిధిని వారసునిగా తీర్చిదిద్దుతున్నాడు. ద్రవిడవాదం, నాస్తికవాదం ముసుగులో తాత, తండ్రి, మనవడు ముగ్గురివీ నాటకాలే. నిత్యం హిందూత్వం మీద విషం కక్కే కరుణానిధి ఎన్నికల సమయంలో మాత్రం ఎంతో సంయమనం పాటించేవారు. అదే బాటలో తనయుడు స్టాలిన్ నడుస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు గుళ్లూ, గోపురాలు తిరుగుతారు. కరుణానిధి హేతువాదినని చెప్పుకున్నా, ఆయన 'భార్యలు' పూజలు, వ్రతాలు ఆచరిస్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను హిందూ వ్యతిరేకిని కాదు అని చెప్పుకోడానికి స్టాలిన్ ఎన్నో తంటాలు పడ్డారు. ఉదయనిధి కూడా గతంలో స్వామీజీలను దర్శించుకున్నారు. అధికారం వచ్చిన తర్వాత 'కుక్కతోక వంకర' అన్నట్లు సహజ ప్రవృత్తిని బయటపెడుతూ ఉంటారు. తమిళనాడు హిందూ ఆలయాల మీద నియంత్రణ కోసం స్టాలిన్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అకృత్యాలు దారుణం.

హిందీ, సంస్కృతం మొదలు నీట్ వరకు దేనినీ డీఎంకే అంగీకరించదు. హిందీని రుద్దవద్దని కాకిగోల చేసే డీఎంకే దక్షిణాది రాష్ట్రాలపై తమిళ పెత్తనాన్ని రుద్దాలని మాత్రం ఆరాటపడుతూ ఉంటుంది. తమిళనాడుతో పాటు శ్రీలంకలోని ఉత్తర భాగం విడదీసి 'ఈలం' పేరుతో ప్రత్యేక దేశాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో పనిచేసిన ఎల్‌టీటీఈ ఉగ్రవాద సంస్థకు డీఎంకే కొమ్ము కాసింది. ఈ కారణంగానే అనాడు రాజీవ్ గాంధీ హత్య తర్వాత కరుణానిధి ప్రభుత్వాన్ని రద్దు చేసింది, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. తర్వాత సిగ్గు లేకుండా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఆ పొత్తు ఇప్పటికీ కొనసాగుతోంది. ద్రవిడవాదం ముసుగులోని విచ్ఛిన్నకర శక్తులు, వాటిని ఎగదోసే పాశ్చాత్య దేశాలు, జరుగుతున్న కుట్రల గురుంచి రాజీవ్ మల్హోత్రా దశాబ్దన్నర క్రితం 'బ్రేకింగ్ ఇండియా' అనే పుస్తకంలో తేటతెల్లం చేశారు. ఇది తెలుగులో 'భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు' పేరుతో వచ్చింది. తప్పక చదవాలి.

తాను క్రైస్తవుడినైనందుకు గర్వపడుతున్నానని 2020లో ఒక సందర్భంలో చెప్పుకున్నాడు ఉదయనిధి. ఆయన భార్య కూడా క్రైస్తవ మతస్థురాలే. ఉదయనిధికి ఏ మతమైనా పాటించే స్వేచ్ఛ ఉంది. కానీ మంత్రిగా రాజ్యాంగాన్ని గౌరవించాలి. ఇతరుల విశ్వాసాలను నిర్మూలించాలని ప్రకటించడం కచ్చితంగా పరమత ద్వేషమే. ప్రభుత్వంలో ఉండి మత చిచ్చు రగలిస్తున్న ఉదయనిధి పదవిలో ఉండటానికి అనర్హుడు. భారతదేశాన్ని విదేశీయులు, ఎడారి మతాలు వేయేళ్లు పాలించినా సనాతన ధర్మాన్ని ఏమీ చేయలేకపోయారు. ఆ విషయాన్ని వారు గ్రహిస్తే మంచిది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇదే చెప్పారు.

ఉదయనిధి వ్యాఖ్యలకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించారు. ఈ వ్యాఖ్యలపై సరైన విధంగా స్పందించాలని క్యాబినెట్ సమావేశంలో ఆదేశించారు. ఉదయనిధి వ్యాఖ్యలు వింటుంటే 'ఐఎన్‌డీఐఏ' (ఇండియా) కూటమి హిందూత్వానికి వ్యతిరేకమని అర్థమైపోయిందన్నారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. ఇది హిందూత్వ వారసత్వంపై దాడేనని, ఇండియా కూటమి ఓటు బ్యాంక్ రాజకీయాలకు,

నాస్తికులవీ!

బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఉదయనిధి వ్యాఖ్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు.

సనాతన ధర్మాన్ని కించపరుస్తూ మాట్లాడుతున్న డీఎంకే నేతలు ఆ వ్యాఖ్యలకే కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేస్తారా? అని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై ప్రశ్నించారు. 'ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో మీకు సవాల్ విసురుతున్నా. సనాతన ధర్మం అంశంతోనే బరిలో దిగుదాం. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని డీఎంకే చెబుతోంది. మేము మా మతాన్ని కాపాడుకుంటామని, సంరక్షించుకుంటామని చెబుతున్నాం. అప్పుడు తమిళనాడు ప్రజలు ఎవరికి ఓటేస్తారో చూద్దాం'అని అన్నారాయన. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది సనాతన ధర్మాన్ని వ్యతిరేకించి, మరుసటి ఏడాది తొలగిస్తామని చెప్పి, మూడో ఏడాది వచ్చే సరికి దాన్ని నిర్మూలించాలని డీఎంకే చెబుతుందని అన్నామలై చెప్పారు. నాలుగో ఏడాది వచ్చే సరికి 'మేము హిందువులం. డీఎంకేలో 90 శాతం హిందువులే ఉన్నారు' అని కథలు చెప్పడం ఆ పార్టీకి అలవాటేనన్నారు.

ఎన్నికల సమయంలో అన్ని దేవాలయాల్లో పూజలు చేసిన స్టాలిన్ ఇప్పుడు పుత్రప్రేమలో మునిగి ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను వెనుకేసుక వస్తున్నారని బీజేపీ తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. సుప్రీం కోర్టు దీనిని సుమోటోగా కేసు నమోదు చేయాలని, ఇప్పటికైనా దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిని అనర్హుడిగా ప్రకటించి బర్తరఫ్ చేయాలని పేర్కొన్నారు.

మరోవైపు తన కుమారుడు ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. 'వెనకబడిన కులాలు, ఆదివాసీలు, మహిళలపై వివక్ష గురించి ఆయన మాట్లాడారు. అంతేకాని ఏ వర్గాన్నీ, ఎవరి మత విశ్వాసాలను కించపరిచే ఉద్దేశం కాదు' అని వివరణ ఇచ్చుకున్నారు. చంద్రయాన్‌ను విజయవంతంగా పంపించిన నేటి కాలంలోనూ కొంత మంది కుల వివక్షను ప్రచారం చేయడం దారుణమని స్టాలిన్ పేర్కొన్నారు. ఉదయనిధి వ్యాఖ్యలపై స్పందించాలని ప్రధాని మోదీ మంత్రులతో చెప్పడం బాధాకరమన్నారు.

ఈ వ్యాఖ్యలను దేశమంతా ముక్తకంఠంతో ఖండిస్తుంటే ఉదయనిధి మాత్రం వాటిని వెనక్కు

అన్నామలై

తీసుకునే ప్రసక్తే లేదని, కట్టుబడి ఉంటానని చెబుతున్నారు. 'మళ్లీ అదే చెబుతున్నా.. అదే చెబుతా కూడా' అంటూ వ్యాఖ్యానించారు. తమిళనాడులోని నైవేలీలో మరోసారి ఉదయనిధి మాట్లాడుతూ, బీజేపీని సర్పంతో పోల్చారు. ప్రతిపక్ష అన్నాడీఎంకే పాములకు ఆశ్రయమిచ్చే పార్టీగా మారిందని వ్యాఖ్యానించారు.

సనాతన ధర్మంపై ఉదయనిధి చేసినవి చాలా తేలికపాటి వ్యాఖ్యలేననీ, వాటిలో ఎలాంటి తప్పు లేదని డీఎంకే ఎంపీ ఎ.రాజా తందాన అన్నారు. ఉదయనిధి సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగ్యూతో పోల్చి కాస్త మర్యాదగానే చెప్పారన్నారు. నిజం చెప్పాలంటే హెచ్ఐవీ, కుష్ఠ వ్యాధులను ప్రజలు అసహ్యంగా చూసేవారని, కావున సనాతనాన్ని వాటితో పోల్చాలని రాజా పేర్కొన్నారు. ఉదయనిధి వ్యాఖ్యలతో తమిళనాడులో డీఎంకే కూటమిలో జూనియర్ పార్ట్‌నర్ పాత్రకు పరిమితమైపోయిన కాంగ్రెస్ ఇరకాటంలో పడింది.

'ప్రతి రాజకీయపార్టీకి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే స్వేచ్ఛ ఉంటుంది. అన్ని మతాలను, ప్రజల నమ్మకాలను గౌరవించడమే కాంగ్రెస్ విధానం' అని పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ అన్నారు. కాంగ్రెస్ మీడియా విభాగం చీఫ్ పవన్ ఖేరా స్పందిస్తూ.. ఇలాంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సమ్మతించదని అన్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యల ప్రభావం 'ఐఎన్‌డీఐఏ' కూటమిపైన పడే అవకాశమున్నందున ఇప్పటికే ఈ కూటమిలోని పార్టీలు నష్ట నివారణ చర్యలు చేపట్టాయి. ఉదయనిధి వ్యాఖ్యలను పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తప్పు పట్టారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 'నేనూ సనాతన ధర్మానికి చెందిన వాడిని. మనలో చాలామంది సనాతన ధర్మానికి చెందినవారే. ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకోవాలి. దానికి వ్యతిరేకంగా తప్పుగా మాట్లాడకూడదు' అని వ్యాఖ్యానించారు.

ఉదయనిధి వ్యాఖ్యల వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించాలని 262 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు ఉన్నారు. ఉదయనిధి ద్వేషపూరిత ప్రసంగం చేయడమే కాకుండా తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి నిరాకరించారని లేఖలో ప్రస్తావించారు. దిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్ఎన్ ధింగ్రా తదితరులు లేఖలో సంతకం చేసినవారిలో ఉన్నారు. 'డీఎంకే నేత వ్యాఖ్యలు ఆందోళనకరం. ఇది దేశంలోని మెజారిటీ జనాభాకు వ్యతిరేకంగా 'ద్వేషపూరిత ప్రసంగం'తో సమానం. భారత్‌ను ఒక లౌకిక దేశంగా పేర్కొనే రాజ్యాంగంపై ఇది దాడి చేస్తోంది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించి.. చట్టబద్ధ పాలనను అపహాస్యం చేసింది. తీవ్రమైన అంశాలపై చర్యలు తీసుకోవడంలో పాలనాపరంగా జాప్యం.. కోర్టు ధిక్కారానికి దారితీస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా స్వీకరించాలని సుప్రీం కోర్టును కోరుతున్నాం. ద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించేందుకు, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. తమిళనాడు గవర్నర్ ఎన్. రవిని బీజేపీ నేతలు కలిశారు. ఉదయనిధిపై క్రిమినల్ కేసులు పెట్టాలని విన్నవించారు.

ఉదయనిధి స్టాలిన్ తలనరికి తన వద్దకు తీసుకువస్తే రూ.10కోట్ల నగదు బహుమతి ఇస్తానని అయోధ్యలోని తపస్విచావని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య పరమహంస ప్రకటించారు. ఒకవేళ ఎవరూ సాహసించకపోతే.. తానే అతన్ని కనిపెట్టి మరీ చంపేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మండిపడ్డ డీఎంకే కార్యకర్తలు వెల్లూరులో ఆచార్య దిష్టిబొమ్మను దహనం చేశారు. తాజాగా '10 కోట్లు కాకపోతే.. 20 కోట్లు ఇస్తాను.. ఉదయనిధిని చంపండి' అని ఆచార్య పరమహంస వ్యాఖ్యానించటం సంచలనంగా మారింది.

డీఎంకే నేతలు గవర్నర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనదే అయితే.. ఉదయనిధి తలకు ధర నిర్ణయించడమూ సరైనదేనని ఝార్ఖండ్ గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ అభిప్రాయపడ్డారు. సీఎంకు గౌరవం ఇవ్వడం ఎంత ముఖ్యమైన సంప్రదాయమో గవర్నర్‌ను గౌరవించడమూ అంతే ప్రధానమని, ఈ విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. 'సనాతనం' అనేది కొత్తగా రూపొందించినట్లు మాట్లాడుతున్నారని, అది హిందూ మతంలో ఓ భాగమన్నారు సి.పి.రాధాకృష్ణన్.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న నూతన రిజిస్ట్రేషన్ విధానం వివాదాస్పదంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 15వ తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం కార్డ్ ప్రైమ్ మాడ్యూల్ అనే విధానం తీసుకొచ్చి అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ ప్రవేశపెడుతున్నారు. ఒరిజినల్ పత్రాలు ఇవ్వకుండా జిరాక్స్ పత్రాలు ఇస్తామనడమే కొనుగోలుదారుల ఆందోళనకు కారణం. వీటిని కూడా నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌లో కాకుండా ఒక ప్రైవేటు సంస్థ వద్ద ఉంచడంతో దస్తావేజుల భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిరాక్స్ పత్రాల వల్ల ఆర్థిక మోసాలకు ఆస్కారం ఉంటుందనే భయాందోళనలు చెందుతున్నారు. సచివాలయాల్లో సైతం రిజిస్ట్రేషన్‌కు అనుమతించడంతో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములను కూడా ఇష్టం వచ్చిన రీతిలో రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రమాదం ఉందని నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డాక్యుమెంట్లను సైతం తాకట్టుపెట్టుకోడానికి వైసీపీ ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ తీరుతో కుదేలైపోయిన క్రయవిక్రయ ఆర్థిక లావాదేవీలు మరింత పడిపోయేలా ఉన్నాయని నిపుణులు అంటున్నారు.

వివాదాస్పదం

అధికారుల వివరాల ప్రకారం 'కార్డ్ ప్రైమ్ మాడ్యూల్' అనేది ఒక పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం. ప్రజలే నేరుగా తమ వివరాలు, కొనుగోలు చేయాలనుకుంటున్న ఆస్తి వివరాలు, రెండు పార్టీల వివరాలు పొందుపర్చి రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. మార్కెట్ విలువ, స్టాంపు డ్యూటీ, చార్జీలు చెల్లించాల్సిన మొత్తం కంప్యూటర్ ద్వారా తెలుస్తుంది. దీన్ని ఆన్‌లైన్‌లో చెల్లించి, రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుక్ చేసుకోవాలి. ఆ వ్యక్తి ఇచ్చిన వివరాల ఆధారంగా ఆన్‌లైన్‌లోనే దస్తావేజు తయారవుతుంది. ఆ తర్వాత రెండు పార్టీలు ఆధార్‌తో అనుసంధానించిన ఈ సంతకాలను ఆన్‌లైన్‌లోనే అప్లోడ్ చేయాలి. దీనివల్ల డాక్యుమెంటు భౌతికంగా తేవాల్సిన అవసరం ఉండదు. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి వేలిముద్రలు వేస్తే ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకున్న పత్రాలు కంప్యూటర్‌లో కనిపిస్తాయి. సబ్ రిజిస్ట్రార్ కూడా ఈ సంతకం చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుంది. ఒరిజినల్ డాక్యుమెంటు ప్రభుత్వ కంప్యూటర్లో ఉండిపోతుంది. దాన్ని జిరాక్స్ తీసి ఆ వ్యక్తికి ఇస్తారు.

పాత విధానంలో...

ఆస్తుల రిజిస్ట్రేషన్ అంటే చట్టబద్దమైన భద్రత.

వేల్లూరు జయప్రకాష్ నారాయణ
ఛైర్మన్, సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్నదే అందుకు. దీని ప్రక్రియవల్ల ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి ఇరుపక్షాలు దస్తావేజులు రాయించుకుని వాటిని రిజిస్ట్రార్ కార్యాలయంలో అందచేస్తారు.అక్కడ, వాటి వివరాలను ప్రభుత్వ, ఎండోమెంట్, వక్ఫ్.. ఇలా నిషేధిత జాబితాలోని భూములతో పోల్చి చూసి, ఆ జాబితాలో లేని భూములకే రిజిస్ట్రేషన్ చేస్తారు. అమ్మకందారుడికి పూర్తిగా డబ్బు ముట్టిందా? అని ప్రశ్నించి సమాధానం విన్న తర్వాతనే రిజిస్ట్రేషన్ చేస్తారు. రిజిస్ట్రేషన్‌కు ముందుగానే డాక్యుమెంట్‌ను ఒకటికి రెండుసార్లు చదువుకుని, తేడాలు ఉంటే సరిదిద్దిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంది. కానీ.. నూతన విధానం మొత్తం ఆన్‌లైన్‌లోనే! భౌతికంగా పత్రాల పరిశీలనకు ఆస్కారమే లేదు. దస్తావేజులను భౌతికంగా పరిశీలించకుండా రిజిస్ట్రేషన్లు చేయడం రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని సెక్షన్ 23, 28, 32, 32, 31కు విరుద్ధం అని అంటున్నారు. వీటిని సవరించకుండానే 'ఆన్‌లైన్ విధానం తీసుకొచ్చారనేది ఆరోపణ.

ఎవిడెన్స్ యాక్ట్ ఉందదా?

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం ప్రతి దస్తావేజుపై ఇద్దరు సాక్షుల సంతకాలు ఉండాలి. అలాగే... ఎవిడెన్సు చట్టంలోని సెక్షన్ 68 ప్రకారం దస్తావేజుపై ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సాక్షులు సంతకం చేయాలి. లేని పక్షంలో అది చెల్లదు. కొత్త విధానంలో అమ్మే వ్యక్తి, కొనే వ్యక్తి సంతకాలు మాత్రమే తీసుకునే వెసులుబాటు ఉంది. సాక్షి సంతకాలకు అవకాశం లేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ విధానాన్ని తెచ్చినట్లు చెబుతున్నా, ఇదేం ఆషామాషీ వ్యవహారం కాదు. అత్యంత విలువైన ప్రజల ఆస్తి. జీవిత కాలంలో కూడబెట్టుకున్న సొమ్ముతో ఇల్లు కొనుక్కోవడం లేదా సంపాదించిన భూమిని అమ్ముకోవడంలో ఏ మాత్రం తేడా వచ్చి సరిగా రిజిస్ట్రేషన్ కాకపోతే, సమస్యలు ఏర్పడి దస్తావేజులు పనికి రాకుండా పోతాయని ఆందోళన చెందుతున్నారు.

ఓటీపీ కీలకం

కొత్త విధానంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారి ఫోన్లకు వచ్చే ఓటీపీ (వన్‌టైమ్ పాస్‌వర్డ్) ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే ఓటీపీ వ్యవహారం కూడా ఆందోళనకు గురిచేస్తుంది. ఓటీపీ అనేది అత్యంత సురక్షిత విధానమని ప్రభుత్వం అంటున్నా ప్రస్తుతం జరుగుతున్న ఓటీపీ మోసాలు ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నిత్యం 8 లక్షల ఓటీపీ మోసాలతో డబ్బులు మోసగాళ్ల ఖాతాల్లో పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటీపీల ద్వారా స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు జరపడం సరైనదేనా? అనే చర్చ కూడా మొదలైంది. ప్రజలు స్వయంగా వచ్చి ప్రత్యక్షంగా సంతకం చేస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యేలా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రభుత్వాన్ని నమ్మడంలేదా?

ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, అధికారం వచ్చాక నాలుగున్నరేళ్లుగా జరుగుతున్న పాలన, ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వం సర్పంచుల ఖాతాల్లోని నిధులను దారి మళ్లించింది. పంచాయతీలకు అన్యాయం చేసింది. సర్పంచులకు సమాంతర వ్యవస్థను తీసుకొచ్చింది. గ్రామాలకు నిధులివ్వక పోగా సచివాలయాలు, స్కూళ్లకు వైసీపీ రంగులు వేసి వృథా ఖర్చులు చేసింది. రైతులకు ఇస్తామన్న రూ. 13,500 రుణసహాయంలో కేంద్రం ఇచ్చే రూ. 6

గా కొత్త సాఫ్ట్‌వేర్ రిజిస్ట్రేషన్

కొత్త విధానంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారి ఫోన్లకు వచ్చే ఓటీపీ (వన్‌టైమ్ పాస్వర్డ్) ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే ఓటీపీ వ్యవహారం కూడా ఆందోళనకు గురిచేస్తుంది. ఓటీపీ అనేది అత్యంత సురక్షిత విధానమని ప్రభుత్వం అంటున్నా ప్రస్తుతం జరుగు తున్న ఓటీపీ మోసాలు ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి.

వేలు కలిపి ఇస్తోంది. వ్యవసాయానికి సహాయం కొరవడింది. మద్యనిషేధం అమలు కాకపోగా, దానిపై వచ్చే ఆదాయాన్ని బాండ్ల రూపంలో పెట్టి అప్పులు తెస్తోంది. ఇసుకను తక్కువ ధరకు అందిస్తా మని చెప్పి నాలుగున్నరేళ్లుగా చుక్కలు చూపిస్తోంది. ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు. కేంద్రం నిర్మించిన ఇళ్లను సైతం లబ్ధిదారులకు ఇవ్వలేక పోయింది. హిందూ ధర్మంపై వివక్ష చూపుతూ, మత మార్పిడులనుఏ ప్రోత్సహిస్తున్నట్లు హిందూసంస్థలు, భారతీయ జనతాపార్టీ ఆరోపిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు జీవనోపాధి పథకాలు అమలుచేయడం లేదు. మాతృభాష తెలుగును దూరం చేయడానికి జరిగిన ప్రయత్నాలు తెలిసినవే అంటున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యకు రీయింబర్స్‌మెంట్‌ను ఆపివేయడంతో పేదలకు ఉన్నత విద్య దూరం అయింది. పారిశ్రామిక వృద్ధి అటకెక్కింది. జలజీవన్ మిషన్‌కు, రైల్వేప్రాజెక్టులకు రాష్ట్రం తన వంతుగా మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టడం, ఎప్పటికప్పుడు అప్పుల కోసం ప్రయత్నించడం, కేంద్రం ఇచ్చే బియ్యం కార్డుల నుంచి ఆసుపత్రిల్లో రాసే ప్రిస్క్రిప్షన్‌పై కూడా ముఖ్య మంత్రి తన బొమ్మ వేయించుకోవడాన్ని ప్రజలు ఆక్షే పిస్తున్నారు. సర్వే రాళ్లపై తనబొమ్మ వేయించడంపై విమర్శలు రావడంతో వాటిని తొలగిం చడం, పాస్ పుస్తకాలపై తన బొమ్మను ముద్రింప చేసుకోవడం, ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించడం వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది.

ఇప్పుడు ఈ నూతన రిజిస్ట్రేషన్ విధానంలో కనిపిస్తోన్న లోపాలు ప్రజల్లో ఎన్నో ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తుతున్నాయి. ఆస్తుల (భూముల) కొనుగోలులో ఒరిజినల్ దస్తావేజులుకు కూడా తమ వద్దే అట్టిపెట్టుకోవడం ప్రజల ఆస్తులు కబ్జాకే అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ విధానంలో ఆన్‌లైన్ విధానం ఇప్పటికే ఉంది. అయితే అది పరిమితం. ఆన్‌లైన్ విధానంలో డాక్యుమెంటు కాపీలను నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌లో డేటాలో భద్రపరిచేవారు. దానిని పక్కన పెట్టి క్రిటికల్ రివర్ ప్రైవేట్ కంపెనీకి ఈ డాక్యుమెంట్లు అప్పగించారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌ను ఎందుకు తప్పించారని ప్రశ్నిస్తున్నారు.

కోర్టులో పిల్

రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన నూతన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ (కార్డ్ ప్రైమ్ 2.0) విధానాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. రిజిస్ట్రేషన్ చట్టం, భారత సాక్షి చట్టం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిర్ణయం ఉందంటూ ఒక వ్యక్తి వ్యాజ్యాన్ని వేశారు. నూతన విధానం అమలు కోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ ఏడాది ఆగస్టు 29న ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరారు. రెవెన్యూ (రిజిస్ట్రేషన్) శాఖ ముఖ్యకార్యదర్శి, పంచాయతీ రాజ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రిజిస్ట్రేషన్, స్టాంపులశాఖ ఐజీ, గ్రామ, వార్డువాలంటీరు, సచివాలయాల డైరెక్టర్ తదితరు లను వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. స్థిరాస్తులకు సంబంధించిన దస్తాలన్నింటినీ సబ్ రిజిస్ట్రార్‌కు నివేదించాలని రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 28 స్పష్టం చేస్తోందని వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసేవారు, చేయించుకునేవారు తప్పనిసరిగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో హాజరు కావాల్సి ఉంటుందని సెక్షన్ 32 చెబుతోందని వివరించారు. ప్రభుత్వం తాజాగా తెచ్చిన సాఫ్ట్‌వేర్ విధానంలో భౌతికంగా హాజరు పద్ధతి లేదని, ఈ విధానం వల్ల నిరక్షరాస్యులకు తీవ్ర ఇబ్బంది ఉంటుం దని వివరించారు. ఈ విధానంలో రిజిస్ట్రేషన్లు చేయడం రిజిస్ట్రేషన్ చట్టానికి విరుద్ధమన్నారు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్లు, స్టాంపులశాఖ ఐజీ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు. ★

'కార్టూన్ పోటీ - 2023'లో సాధారణ ప్రచురణకు ఎంపికైనది



రామకథా వారధి హనుమ

భారతీయులకు హనుమంతుడు ఆరాధనీయుడు. 'అ' కార, 'ఉ' కార, 'మ' కారాల కలయికే 'హనుమ' అని, హనుమనామం ప్రణవ స్వరూపమని పేర్కొంటారు. హనుమంతుడు సప్త చిరంజీవులలో ఒకడు, శివాంశ సంభూతుడు. సీతారామలక్ష్మణులను గుండెల్లో నింపుకున్న పరమ భక్తితత్పరుడు. ఒకవిధంగా...ఆయన రామకథకు వారధి వంటివాడు. గుండెకాయ వంటివాడు. రామాయణంలో ఆయన విశిష్ట పాత్ర గురించి లేశమాత్రంగా చెప్పుకుందాం.

రామాయణంలో 'కిష్కింధకాండ'లో హనుమంతుడి పాత్ర ప్రవేశిస్తుంది. తొలి పరిచయంతోనే ఆ పాత్ర స్వరూప, స్వభావాలు, పటిష్టతను పరిచయం చేస్తాడు ఆదికవి వాల్మీకి. శ్రీరాముడి అవతార సమాప్తి వరకూ హనుమ ఆయన సేవకుడిగానే మనకు కనిపిస్తాడు. 'నీవు ఎవరివి?' అని ఎవరైనా అడిగితే, హనుమంతుడు చెప్పుకొనే మొదటి మాట.. 'కోసలేంద్రుడి దాసుడిని' అనే. ఇది హనుమ నుంచి నేర్చుకోవాల్సిన వినయగుణం. ఆయన బలానికి ప్రతీక. అష్టసిద్ధులను కలిగి ఉంటాడు. అయినప్పటికీ నిజాయతీ, వినయం, విధేయతలతో అత్యంత సాధారణంగా కనిపిస్తాడు. శ్రీరామునికి, సుగ్రీవునికి మధ్య సంధి కుదర్చడంలో హనుమంతుడు ప్రత్యేక పాత్ర పోషించాడు. ఆయన చక్కటి మాటతీరు అందుకు ఉపకరించింది. అలాగే అశోకవనంలో సీతమ్మతో జాగ్రత్తగా మాట్లాడాడు.

రావణాపహర్త అయిన సీతాదేవిని అన్వేషిస్తూ రామలక్ష్మణులు రుష్యమూకం చేరుకున్నారు. దూరం నుంచి వారిని చూస్తూనే ప్రాణభయంతో పరుగులు తీశాడు సుగ్రీవుడు. చెంతనున్న హనుమ, ఆయనకు ధైర్యం చెప్పి... యతిరూపం ధరించి రామలక్ష్మణుల దగ్గరకు వచ్చాడు. "క్షత్రియవంశ సంజాతుల్లా కనిపిస్తున్న మీరు.. అందుకు విరుద్ధంగా నారచీరలు, జటాజూటాలు ధరించడం చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. పోనీ మహర్షులని అనుకుందామంటే... మీ చేతిలోని ధనుర్బాణ, కరవాలాలను బట్టి కాదనిపిస్తోంది. తమరెవరు? ఏ కార్యార్థమై ఇలా వచ్చారు?' అని ప్రశ్నించాడు. అందుకు 'నీకు అయినవారేమేనయ్యా హనుమా' అని శ్రీరాముడు అనడంతో లక్ష్మణ హనుమలిద్దరూ ఆశ్చర్యపోతారు. దానికి సమాధానంగా హనుమ 'నేను మారు వేషంలో వచ్చినా అదృశ్యరూపంలో ఉన్న నా కంఠహారం నన్నేలిన వారికే అగుపిస్తుందని బ్రహ్మ దేవుడు వరమిచ్చారు' అని విన్నవించుకున్నాడు. నా పేరు హనుమంతుడు. సుగ్రీవుడి మంత్రిని. వానర సార్వభౌముడైన వాలి సోదరుడు సుగ్రీవుడిని సందేహించి, ఆతని భార్యను చెరబట్టి, తమ్ముడిని రాజ్యం నుంచి తరిమికొట్టాడు' అని సుగ్రీవుడి గురించీ చెప్పాడు.

ఆ పలుకులకు రాముడు పరమానందభరితుడై, లక్ష్మణునితో , తమ్ముడూ! చతుర్వేదాలు, సమస్త శాస్త్రాలు, నవ వ్యాకరణాలు అధ్యయనం చేసినవాడు మాత్రమే ఇంత మృదుమధురంగా మాట్లాడగలడు. చెప్పవలసిన

ఆరోగ్య సిరి... బెండ

❋ పెరటి బంగారం ❋

మన పెరటిలో పండే కూరగాయల్లో ముఖ్యంగా బెండకాయ మంచిది. ఇది సీజన్‌తో సంబంధం లేకుండా లభిస్తుంది. దీనిని తింటే మధుమేహం అదుపులో ఉండటంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాలతో నిండి ఉండే బెండకాయలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి.

బెండకాయలో తక్కువ క్యాలరీలు,ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనిలోని గ్లైసెమిక్ రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులోఉంటాయి. అందులోని ప్రొటీన్ శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రొటీన్లు శరీరానికి తక్షణ శక్తినిస్తాయి. తగినంత ప్రొటీన్ తీసుకుంటే దీర్ఘకాలం మధుమేహ నియంత్రణకు ఉపకరిస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. బెండకాయ తినడం ద్వారా శరీరంలోని ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గుతుందట. ఊబకాయంతో బాధపడే వారు తరచు బెండకాయ తింటే మంచిదట. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ శక్తి పెరుగుతుంది. ఈ కాయగూరలో క్యాన్సర్‌ను తగ్గించే ఔషధగుణాలు ఉంటాయి. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. గర్భిణులకు ఫోలిక్ యాసిడ్ చాలా ముఖ్య మైనది. బెండ కాయలలో ఉండే ఫోలేట్ వల్ల తల్లి, బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యంగా కలుగుతుందని పలు అధ్యయనాలు వెల్లడయింది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. మోకాళ్ల నొప్పులతో బాధ పడేవాళ్లు రోజూ బెండకాయలు తింటే మంచిదని ఇటీవలి కాలంలో అనేకమంది చెబుతున్నారు.

విషయంలో సందిగ్ధం లేదు. సాగతీతలు లేవు. గొంతు చించుకోవడం, కనుబొమలు ఎగురవేయటం, తలతిప్పడం వంటి అవలక్షణాలు లేకుండా, చెప్పాల్సింది మృదుమధురంగా మధ్యమ స్వరంలో చెప్పాడు. ఇంతటి వాక్చాతుర్యం గల ఈ ధీమంతునితో చాలా జాగ్రత్తగా సంభాషించు" అని లక్ష్మణుని హెచ్చరిస్తాడు రాముడు. ఈ ఒక్కచోట తప్ప... రాముడు లక్ష్మణుని హెచ్చరించిన సందర్భం రామాయణంలో మరెక్కడా కనబడదు.

రామదూత మాటల చాతుర్యం

అగ్నిసాక్షిగా రామ, సుగ్రీవుల మధ్య మైత్రీ బంధం కల్పించాడు హనుమ. ధర్మభ్రష్టుడైన వాలిని సంహరించి, సుగ్రీవుని కిష్కింధాధిపతి చేస్తానని శ్రీరాముడు మాటిచ్చాడు. వాలి సంహారం జరిగింది. కిష్కింధవాసులంతా సుగ్రీవుని పక్షానికి రావాలంటే ముందు వాలి సతి తార మరది సుగ్రీవుని కిష్కింధాధిపతిగా అంగీకరించాలి. తన సంభాషణా చాతుర్యంతో తార కోపాన్ని శాంతింపచేశాడు హనుమ. అది ఆయన రాజనీతిజ్ఞత.

తిరుగులేని రామ దూత

వానర వీరులంతా సీతాన్వేషణకు బయలుదేరారు. అనితర సాధ్యమైన శతయోజన విస్తీర్ణమయిన సాగరాన్ని లంఘించాడు హనుమ. ఈ సాగర తరణంలో... మైనాకుని మన్నన లందాడు. సురసను యుక్తితో జయించాడు. సింహికను సంహరించాడు. లంకిణిని ఓడించి, శత్రుదుర్భేధ్యమయిన లంకలో సీతాన్వేషణ సాగించాడు. ఈ కార్యంలో ఎందరో దేవ, కిన్నర, గంధర్వాది సుందరాంగనలు నగ్నంగా, అర్ధనగ్నంగా దర్శనమివ్వగా "పర స్త్రీని చూడడమే పాపం... పైగా ఇలా నగ్నంగా చూడడం మరింత పాపం" అని ఆయన హృదయం చివుక్కు మంది. సీతామాత కనిపిస్తుందేమోనని చూసానే గానీ, నా మనస్సు కామవశీభూతం కానప్పుడు ఎందుకు బాధపడాలి? సర్వ పాపపుణ్యాలకు ప్రధానమైన మనస్సు నిర్మలంగా, నిశ్చలంగా ఉన్నప్పుడు బాధపడనక్కరలేదు' అని భావించాడు. అది హనుమ స్త్రీ భక్తి. నిశిత పరిశీలనకు నిదర్శనం.

అశోక వనంలో సీతాదేవిని దర్శించి, రామాంగుళిని అందచేసి, ధైర్యం చెబుతూ... 'అమ్మా.. నా భుజాన్ని అధిరోహించు. క్షణకాలంలో నిన్ను రామసన్నిధికి చేరుస్తాను' అంటాడు. అప్పుడు సీతాదేవి.. "అలా చేయడం నా రామునకు గౌరవం కాదు. అయినా, ఇంత చిన్న ఆకారం గల నీవు నన్నెలా రాముని దగ్గరకు చేర్చగలవు" అని అడిగినప్పుడు హనుమంతుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తాడు. "అమ్మా..! సుగ్రీవుని కొలువులోని వానరవీరులందరిలోనూ అతి సామాన్యుడను నేనే. దూతలుగా సామాన్యులనే తప్ప మహామహులను పంపరు కదా" అనడంలో ఆయన వినయం, నమ్రత వెల్లడవుతుంది. ఒంటి చేత్తో అశోకవన ధ్వంసం చేసిన, శత్రుసభలో నిర్భయంగా రావణునకు హితబోధ చేసిన, సుందర లంకానగరాన్ని క్షణకాలంలో అగ్నికి ఆహుతి చేసిన హనుమా సామాన్యుడా?

'సీతాదేవిని చూశాను' అని చెప్పి... ఇటు వానరుల ప్రాణాలు, అటు శ్రీరాముని ప్రాణాలు కాపాడిన హనుమ... సామాన్యుడా? ఇంద్రజిత్తు సంధించిన బ్రహ్మాస్త్ర ప్రయోగానికి లక్ష్మణుడు మూర్ఛిల్లితే సంజీవి తెచ్చి స్వస్థత చేకూర్చిన హనుమ... సామాన్యుడా?

అసలు హనుమలేని రామకథను ఊహించగలమా? ఆస్వాదించగలమా? ఆనందించగలమా? ★

బెండకాయ తింటే లెక్కలు బాగా వస్తాయని పెద్దలు చెబుతారు. అది నిజమని ఆధునికులు కూడా అంగీకరిస్తున్నారు. ఈ కాయ లోని తేమ జిగురువల్ల కొంచం తిన్న వెంటనే కడుపు నిండుతుందట. చూడటానికి బెండకాయ అందంగా నాజూగ్గా ఉంటుంది. అందుకే స్త్రీల చేతివేళ్లను బెండ కాయలతో పోల్చడం పరిపాటి. ఇంగ్లీష్‌వాళ్లు బెండకాయను 'లేడీస్ ఫింగర్స్' అని పిలిచేదందుకే. ఈ మొక్కలను కుండీలలో కూడా పెంచుకోవచ్చు. లేత బెండకాయ కూర చాలా రుచిగా ఉంటుంది. ★

బలరాముడి 'తటస్థ' వైఖరి

గదాయుద్ధ ప్రవీణుడైన బలరాముడి వద్ద భీముడు, దుర్యోధనుడు ఆ విద్యన అభ్యసించారు. విశేషించి పాండవులు వనవాస సమయంలో దుర్యోధనుడు ఉన్నెన్నో మెళకువలను నేర్చుకున్నాడు. పాండవులను, ముఖ్యంగా భీముడిని జయించాలన్నది దుర్యోధనుడి లక్ష్యం. ద్యూత నియమం ప్రకారం, పాండవులు అరణ్య, అజ్ఞాత వాసాలు పూర్తయ్యాయి. ఉత్తరాభిమన్యుల వివాహంకూడా జరిగింది. కౌరవ పాండవుల మధ్య యుద్ధం అనివార్యమనుకునే సమయంలో ,అక్కడే ఉన్న బలరాముడు, పాండవులు, కౌరవులు ఇద్దరూ తనకు కావాల్సిన వారేనని కనుక తాను ఏ పక్షానికి ఎలాంటి సహాయం చేయకుండా తటస్థంగా ఉంటానన్నాడు. ఆ మాటను నిలుపుకోవడానికి ఆయన కురుక్షేత్ర యుద్ధసమయంలో తీర్థయాత్రలకు వెళ్లి, నలభై రెండు రోజులకు..కురుక్షేత్ర సంగ్రామం చిట్టచివరిలో భీముడు, దుర్యోధనుడు గదాయుద్ధానికి దిగిన సమయానికి తిరిగివచ్చాడు. ఆ యుద్ధంలో భీముడు దుర్యో ధనుడి తొడలు విరగ గొట్టడం గదాయుద్ధ ధర్మం కాదని తీవ్ర నిరసనను, ఆగ్రహాన్ని వ్యకపరిచాడు. అయితే శ్రీకృష్ణుడు కలగజేసుకొని దుర్యోధనుడికి మైత్రేయ మహర్షి శాపం ఉందని, దాంతో పాటుగా భీముడు చేసిన ప్రతిజ్ఞ కూడా ఉందని గుర్తుచేసి సర్దిచెప్పడంతో కొద్దిగా బాధపడుతూనే రథమెక్కి ద్వారకకు వెళ్ళాడు. కురుక్షేత్ర యుద్ధం అయిన తర్వాత కొద్ది కాలానికి మహర్షుల శాపం వలన యాదవ వంశం నాశనమైంది. ★

"అదే నేను అంటోంది. ఎందుకు మీరు ఫ్యామిలీస్‌ని డిస్ట్రాయ్ చేసుకుంటున్నారు. ఇప్పటివరకు నేను అమ్మానాన్నల దగ్గర తాతగారి సమస్య మీద మాట్లాడలేదు. అదే జరిగి ఉంటే ఇంకెంత గొడవ జరిగేదో... పెద్దమ్మతో నువ్వు ఇదే విషయం మాట్లాడు. అసలు తాతగారికి మీకూ వున్న గొడవేంటమ్మా అని అడుగు. అప్పుడు రియాక్షన్స్ చూడు" అంది.

"ఇంతేనా... ఇంకా ఏమన్నా చెప్పదలుచుకున్నావా?"

"ఇలాంటివే ఉంటాయి. నాకయితే తాతగారిని కలుసుకోవాలని ఉంది. ఆయన వెర్షన్ వినాలని ఉంది. నిన్ను గొప్ప లెజెండ్ అనుకుంటాం. మీరు ఇలాంటి దాన్ని ఎందుకు నివారించలేకపోయారు అని అడగాలనుంది"

"తాతకి కోపం వస్తే..."

ఆద్య నవ్వింది.... శ్వేత ఆశ్చర్యంగా చూస్తోంది.

"ఇంతకంటే ఏం జరుగుతుంది అక్కా... ఇప్పటిదాకా మా అమ్మాయిలు అడిగారు. ఇప్పుడు మనవరాళ్లు అడుగుతున్నారు అనుకుంటారు. ఈ విభజన కొనసాగుతుంది. అంతకుమించిన డామేజి జరగదు కదా" అంది ఆద్య.

"అవును. మనం తాతగారిని కలిసే సందర్భం త్వరలోనే వస్తుందని నేను అనుకుంటున్నాను. నేను పిన్నిని కూడా కలిసాక వెళ్తాను ఆద్యా... నువ్వు కూడా నాతో వస్తావా?"

"వద్దు. అప్పుడు అమ్మా-నాన్న స్వేచ్ఛగా మాట్లాడలేరు" అంది ఆద్య

* * *

తులసి ఫ్లైట్‌లో వుంది. విండో నుండి బయటకు చూస్తోంది.

ఏం జరిగిందో తెలియదు. జయమ్మకి ఆరోగ్యం బాగుండలేదని హాస్పటల్లో చేర్పించామని వసుంధర అంది. అయినా నేను ఇండియా వెళ్తాను. నాకు వెంటనే టికెట్ బుక్ చేయించమని వసుంధరతో గట్టిగా చెప్పింది. ఏమనుకున్నారో బుక్ చేసారు. ఇప్పుడు తను ఒంటరి ప్రయాణంలో వుంది.

రసజ్ఞకి ఫోన్ చేసి చెప్పింది.

"నేను ఇండియా వెళ్తున్నాను మనవరాలా!" అంటూ

"నిజంగానా!" అంది నమ్మలేనట్లు...

"అనుమానం అయితే నువ్వు కూడారా... నేను మీ ఇంటి దగ్గర ఉంటాను" అంది.

"అమ్మకు విషయం చెప్పావా అమ్మమ్మా..."

"లేదు. మీ అమ్మకి సర్ ప్రైజ్ ఇద్దామనిపించింది"

"పెద్దమ్మ వస్తోందా!"

"నేను ఒక్కదాన్నే... జయమ్మ ఆరోగ్యం బాగుండలేదు"

"ఒక్కదానివే జర్నీ చేస్తున్నావా?"

"మనందరం ఈ ప్రపంచంలోకి ఒక్కరమే వస్తాం. కవల పిల్లలయినా అయిదారుగురు పుట్టినా ఒకరి తర్వాత ఇంకొకరు వస్తారు" అని నవ్వింది.

"నువ్వు తత్వం బాగానే మాట్లాడతావు అమ్మమ్మా ... ఇప్పటికిప్పుడు రావటం నాకు కుదరదు. అక్కడ ఉంటున్నావా? మళ్లీ స్టేట్స్ వెళ్లిపోతావా?" తులసి కొంచెం సేపు ఆలోచించింది.

"ఇక్కడే ఉంటానని చెప్పను. అలాగని వెంటనే స్టేట్స్ వెళ్లాలని లేదు. బహుశా నేను నీ దగ్గరికి వస్తానేమో!" అంది.

"వెల్‌కమ్ గ్రాండ్ మా... జాగ్రత్త...ఎక్కడ ఫ్లైట్ ఆగితే అక్కడ నుండి నాకు ఫోన్ చెయ్యి. ముంబయ్‌లోనే దిగుతున్నావా?"

"అవును. మన గెస్ట్ హౌస్ ఉంది కదా" అంది.

రసజ్ఞ మాట్లాడలేదు.

తులసికి అన్నీ గుర్తు వస్తున్నాయి. అప్పుడు తన

పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

18

పెళ్లి గుర్తు వచ్చింది. ఆ రోజుల్లోనే ఓ మాస్టారు ప్రతిజ్ఞ చేయించారు. కష్టసుఖాల్లో తోడుగా వుంటాం. స్నేహితుల్లా వుంటాం. అందుకున్న చేతుల్ని విడిచి పెట్టం అని. వసుంధర, భువన పుట్టినప్పటి క్షణాలు ఎప్పుడూ నిన్న జరిగినట్లుగానే ఉంటాయి. ఆయన ప్రయాణం, ఆయన సంఘర్షణ... వైఫల్యం ఎదురయినప్పుడు తనలో తను కృంగిపోతుంటే....

"ఇప్పుడు ఏమైంది. ఇద్దరు పిల్లలను మనం పోషించుకోలేమా? మీరు ఇంజనీర్ కదా" అని అనటం. అప్పుడు అతను తనని గాఢంగా కౌగలించుకోవటం...ఏమైపోయాయి ఆ రోజులు? ఎందుకింత దూరం పెరిగింది. ఎవరు కోరుకున్నారు ఇదంతా! అందరం తెలియకుండా ఇందులో భాగం అయిపోయామా?

రకరకాల ఆలోచనలు.

విమానం అప్పుడప్పుడు కుదుపులకి లోనవుతోంది.

* * *

శ్వేత ఆటోలో ఇంటిముందు దిగింది. ఆ శబ్దానికి అఖిల బయటకు వచ్చింది. ఎందుకో ఆద్య ఇంటికి వచ్చిందేమో అనిపించింది. శ్వేత రావటం చూసి కాస్త అనుమానంగా చూసింది.

"ఇప్పుడేనా రావటం" అంది.

"ఇంతకు ముందే వచ్చాను. లంచ్ కూడా చేసి వచ్చాను".

"అదేంటి మన ఇంటికి వస్తూ బయట తినటం".

"నేనూ ఆద్యా లంచ్ చేసాం" అనగానే ముఖం మాడిపోయింది.

"నువ్వు వస్తున్నట్లు అమ్మ కూడా చెప్పలేదు" అంటూ ఇంట్లోకి దారితీసింది. ఓహో.... ఇది అక్కా చెల్లెళ్లు అనుకుని చేస్తున్నారా" అనుకుంది మనసులో ...

"బాబాయి ఉన్నారా పిన్నీ" అనడిగింది.

"లేరు. ఇంతకు ముందే భోజనం చేసి బయటకు వెళ్లారు".

"నువ్వు భోజనం చేసావా?"

"దానికి లోటు ఏముంది. అయినా అన్నం మీద అలగలేం కదా?"

"అన్నం మీద ఎవరు అలిగారు పిన్నీ".

అఖిల మాట్లాడలేదు.

"ఆద్య ఇంటికి రానందా?"

"నువ్వు వస్తావా అని అడిగాను. నాకు పనుంది అంది. సరే నిన్ను కలిసి వెళ్దామని వచ్చాను" అంది. మళ్లీ నిశ్శబ్దం చోటు చేసుకుంది.

"అమ్మమ్మ గురించి ఏమన్నా తెలిసిందా?"

"తెలియదు శ్వేతా... తను తీర్థయాత్రలో ఉంది. నేను కూడా అమ్మకు ఫోన్ చేయటం లేదు. తనేదో మనశ్శాంతి కోసం గుళ్లూ గోపురాలు తిరుగుతోంది. అవసరం అనుకుంటే తనే ఫోన్ చేస్తుంది. ఇక్కడి రామాయణం అమ్మకి చెప్పి బాధ పెట్టటం ఎందుకని నేనూ చేయటం లేదు".

"అలా అంటావా!"

"నీ చెల్లి నీకు అన్ని విషయాలు చెప్పి ఉంటుంది కదా. ఏం రాయబారం పంపించింది?"

"ఆద్య రాయబారం పంపించలేదు పిన్నీ. అసలు ఇక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని నేనే వచ్చాను" అంది శ్వేత.

"నేను కొత్తగా చెప్పేదేం లేదు" అంది.

"ఓ విషయం అడగవచ్చా?"

"అడగ కూడనిదా?"

"మీకూ తాతయ్యకి అభిప్రాయ భేదాలు ఎందుకు వచ్చాయి".

"అది మీ అమ్మని అడగకపోయావా?"

"ఇప్పటివరకూ నేను ఎవరినీ అడగలేదు. ముందు నిన్నే అడుగుతున్నాను పిన్నీ... అమ్మని కూడా అడుగుతాను".

"ఇప్పుడు అవన్నీ అవసరమా?"

"అవసరం అనిపించింది. ఈ రోజు కాకపోతే రేపన్నా అవసరం అవుతుంది కదా పిన్నీ".

"ఓ మనిషి గురించి అనవసరం అనుకున్నాక నేను ఆ మనిషి గురించి మాట్లాడను శ్వేతా" అంది నిక్కచ్చిగా.

"మంచిది పిన్నీ... నిన్ను నేను అవన్నీ చెప్పమని బలవంతం చేయలేను. ఆద్య గురించి మాట్లాడటం కూడా అనవసరం అనుకుంటున్నావా?"

అఖిల మాట్లాడలేదు.

"సరే. నేను బయలుదేరతాను"

"ఎందుకు వచ్చినట్లు... ఎందుకు వెళ్తున్నట్లు?"

"నేను తాతగారి గురించి మాట్లాడదామని వచ్చాను. నీకు ఇష్టంలేదు. ఆద్య గురించి కూడా నువ్వు మాట్లాడలేదు. అందుకని నేను వెళ్తున్నాను" అని ఇంకో మాట కోసం ఎదురు చూడకుండా బయటకు వెళ్లిపోయింది.

అప్పటికప్పుడు స్వప్నకి ఫోన్ చేసింది అఖిల.

"ఇప్పుడే శ్వేత ఇంటికి వచ్చి వెళ్లింది" అని జరిగింది చెప్పింది.

"అలాగా" అంది స్వప్న.

"అక్కాచెల్లెళ్లు కలిసి ఏదో ప్లాన్ చేస్తున్నారక్కా... అందుకే నేను ఏమీ మాట్లాడ లేదు. ఇప్పటి దాకా ఆద్య ఇంటి నుండి బయటకి వెళ్లటానికి ఇంకేదో కారణం ఉందనుకున్నాను. ఇదంతా తాతగారు చేయిస్తున్నారని ఇప్పుడిప్పుడు తెలుస్తోంది".

"ఇందులో నాన్న పాత్ర ఉంటుందంటావా?"

"ఉందని నా అనుమానం. లేకపోతే ఎప్పుడూ తాతగురించి అడగని వారికి ఇప్పుడు గుర్తురావటం ఏమిటి? ఇప్పటిదాకా మనం పిల్లల గురించి పట్టించుకోలేదు. ఇది చాలా కాలం నుంచి నడుస్తున్నట్లు ఉంది. శ్వేత అమ్మమ్మ గురించి కూడా అడిగింది".

"ఊ..." అంది స్వప్న గంభీరంగా.

"ఇంటికి వచ్చాక నీతోనూ మాట్లాడతాను అంది. ఏం మాట్లాడుతుందో విన్నాక నాకు ఫోన్ చెయ్యి".

"అలాగే..."

"అమ్మతో మాట్లాడమంటావా?"

"అవసరం లేదు అఖిలా... ఆమెను ప్రశాంతంగా ఉండనీ" అంది.

* * *

శ్వేతని చూడగానే ఆద్య నవ్వుతూ అంది.

"ఏంటక్కా... గోడకు కొట్టిన బంతిలా వెనక్కి వచ్చావు"

"ఏది అడిగినా నో కామెంట్ అంటుంటే ఏం చేయమంటావు. అమ్మమ్మ గురించి, తాతగారి గురించి, ఆద్య గురించి మాట్లాడటానికి పిన్ని ఇష్టపడ లేదు".

"నాన్న లేరా?"

"లేరు. నేను వచ్చాక అమ్మతోనూ, బాబాయి తోనూ పిన్ని మాట్లాడి ఉంటుంది. కాకపోతే తాతగారి విషయంలో ఓ మనిషిని కాదనుకున్నాక మాట్లాడను అంది. నువ్వూ అంతేనా అన్నాను. మాట్లాడలేదు. సరే. నేను ఇంటికి వెళ్లాక అమ్మతో ఎటూ డిస్కషన్ ఉంటుంది. అది నీకు చెబుతాను. ఆ తర్వాత మనం ప్లాన్ చేసుకుందాం. ఇంక ఈ విషయం పెండింగ్‌లో వుండటానికి వీలులేదు" అంది శ్వేత.

* * *

రామకృష్ణ తన గదిలో సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు. అప్పుడు రిత్విక్ వచ్చాడు. కూర్చో రిత్విక్ అన్నాడాయన.



"అది ఎన్ని తరాలు... నువ్వు గమనించావా... మనం పేదరికంలో ఉన్న ప్పుడు ఇంట్లో అందరూ సిన్సియర్‌గా పనిచేస్తారు. అప్పుడు అసంతృప్తులు అంత సమస్య కాదు. వన్స్ మనకు సక్సెస్ రావటం మొదలయితే అక్కడ నుండి సర్వ అవలక్షణాలు మొదలవుతాయి. అందుకే నేను నా జీవితాన్ని ఎలాంటి రంగులూ పులమకుండా ప్రజల ముందుం చాలనుకుంటున్నాను" అన్నాడు గంభీరంగా.

"రిత్విక్...కొన్ని ముఖ్యమైన విషయాల గురించి ఇప్పుడు నీతో మాట్లాడు తున్నాను. ఇదంతా నా జీవితకథలో భాగం అనుకో... డబ్బులు సంపాదించటం చాలా కష్టం. అయితే ఓ దశ దాటాక చాలా ఈజీ కూడా. అప్పట్లో నేను కొన్ని వందల ఎకరాలు కొని పడేస్తే ఇప్పటికి వేలాది కోట్లు అయి ఉండేది. పైగా భూములు అప్పట్లో చాలా చవక. మా దగ్గర మనీ ఫ్లోటింగ్ బాగుండేది".

"అవును సర్".

"అయితే నా ఆలోచనలు అలా ఉండేవి కాదు. ఇండస్ట్రీస్... ఇండస్ట్రీస్... నేను సంపాదించింది వాటి మీద ఇన్వెస్ట్ చేస్తుండేవాడ్ని. అందులోనూ బాగా వెనకబడిన ప్రాంతాల్లో. అక్కడ రోడ్స్ ఉండేవి కాదు. బిల్డింగ్స్ ఉండేవి కాదు. చిన్న నట్లు కావాలన్నా సిటీస్‌కి పరుగులు తీయాలి. అలాగే టెక్నికల్ పీపుల్ దొరికే వారు కాదు. అందరినీ మేం తయారు చేసుకున్నాం. క్వార్టర్స్ కట్టించాం. అదంతా ఓ చరిత్ర... అవన్నీ రికార్డ్ కావాలి. వాటికి చెందిన ఫొటోలు, పత్రికల కటింగ్స్ దగ్గర ఉన్నాయి" అని ఆగాడు. రిత్విక్ కళ్లల్లోకి చూస్తూ...

"నీముందు ఇప్పుడు ముగ్గురు వ్యక్తులు వున్నారు. రామకృష్ణ, గోవింద్ బుద్ధ, విశ్వం. అందరూ జీనియస్‌లు. తమ రంగాల్లో మంచి విజయాలు సాధించినవారు. అవునా?"

రిత్విక్ తలూపాడు.

"బట్, మేం జీవితంలో ఫెయిల్ అయ్యాం. యస్! ఫెయిల్ అయ్యాం" అన్నాడు బాధగా. రిత్విక్ ఆయన్ని చూస్తున్నాడు.

"మేం మాత్రమే కాదు. పాలిటిక్స్‌లో గాని, ఏ లెజెండ్ జీవితంలోనయినా ఈ ఫెయిల్యూర్స్ కనిపిస్తాయి. అందుకు కారణం ఫ్యామిలీ గురించి పట్టించుకోకపోవటం. అక్కడున్న సభ్యులకి తగిన సమయం ఇవ్వకపోవటం. అక్కడ ఏం జరుగుతోంది అని తెలుసుకోకపోవటం. అందుకే మాలాంటి వారందరికీ సన్ స్ట్రోకో, డాటర్ స్ట్రోకో, సన్ ఇన్ లాస్ స్ట్రోకో... ఎవరయినా సరే. మొత్తంగా కుటుంబంలోని అనేక బంధాల నుండి తీవ్రంగా దెబ్బలు తగులుతాయి. ఫలితం ఏమిటి? మనం ఓ ఎంపైర్‌ని నిర్మించగలం గానీ ఓ కుటుంబాన్ని కాదు. ఇది మామూలు మనుషుల జీవితాల్లోనూ జరుగుతున్న పరిణామం. వియ్ ఆర్ డిస్ట్రాయింగ్ అవర్ ఫ్యామిలీస్... అండ్ ఫ్యామిలీ స్ట్రక్చర్ కొలాప్స్ అయ్యే స్థితికి చేరుకుంది. డేంజర్ బెల్స్ ఎప్పటినుంచో మోగుతున్నా మనం గ్రహించలేక పోయాం".

"కొంత వరకు సమన్వయం ఉన్న కుటుంబాలు ఫర్వాలేదనుకుంటాను సర్" అన్నాడు రిత్విక్....

"అది ఎన్ని తరాలు... నువ్వు గమనించావా... మనం పేదరికంలో ఉన్న ప్పుడు ఇంట్లో అందరూ సిన్సియర్‌గా పనిచేస్తారు. అప్పుడు అసంతృప్తులు అంత సమస్య కాదు. వన్స్ మనకు సక్సెస్ రావటం మొదలయితే అక్కడ నుండి సర్వ అవలక్షణాలు మొదలవుతాయి. అందుకే నేను నా జీవితాన్ని ఎలాంటి రంగులూ పులమకుండా ప్రజల ముందుం చాలనుకుంటున్నాను" అన్నాడు గంభీరంగా.

"అవును. నేను తప్పులు చేసాను. నేను కూడా ఇగోలకు గురయ్యాను. అవి నేను దాచుకోను. అవన్నీ రికార్డ్ చేస్తున్నప్పుడు నాకు నీ విమర్శ కూడా అవసరం. అసలు నిన్ను పిలిపించింది ఇందుకే.... అలాగే మనం పత్రికను పెడుతున్నది కూడా విలువలను ప్రచారం చేయటానికే. అయితే దీంతో ప్రపంచం మారి పోతుందనే భ్రమలు నాకూ, గోవింద్, బుద్ధాకి లేవు. ఇదే మొదటి ప్రయత్నం అని మేం అనుకోవటం లేదు. నీలాంటి వారు మనతో జాయిన్ అవుతారు. బీ రెడీ.. ఇంక మనం రంగంలోకి దిగుతున్నాం" అన్నాడాయన.

"ఈ ప్రయత్నంలో నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను సర్" అన్నాడు రిత్విక్.

* * *

తులసి ముంబయ్ ఎయిర్ పోర్టులో దిగగానే ప్రభాత్ ఎదురు చూస్తున్నాడు. అప్పుడు రసజ్ఞ గుర్తు వచ్చింది. అప్పుడే తన ఫోన్‌ని ఓపెన్ చేసింది. వెంటనే ముందు మనవరాలికి చేసింది.

"నిద్రపోతున్నావా?"

"లేదు అమ్మమ్మా...."

"ఇప్పుడే ముంబయ్ ఎయిర్ పోర్టులో దిగాను. ప్రభాత్ నన్ను తీసుకు వెళ్లటానికి వచ్చాడు".

(సశేషం)

వలసవాసనలు వదలించుకుంటున్న పశ్చిమ ఆఫ్రికా

పశ్చిమ ఆఫ్రికా మేలుకొన్నది. కొత్త ప్రపంచాన్నీ, అందులో వస్తున్న మార్పులనూ గమనిస్తున్నది. అందుకే, అక్కడ గబోన్, నైగర్ వంటి దేశాలలో సైనిక తిరుగుబాట్లు జరగడమే కాదు, ఆ దేశాలను నిన్నటివరకు పరోక్షంగా పాలించిన ఫ్రాన్స్‌ను హెచ్చరించే వరకు వెళ్లాయి. ఆ దేశాలు సహజ వనరులలో ఎంతో సుసంపన్నమైనవైనా, ప్రజలు సామాజిక, ఆర్థిక ఒత్తిళ్లకు గురై, ఒక్కపూట తిండికి కూడా ముఖం వాచి ఉన్న పరిస్థితిలోకి దిగజారి పోయారు. దీనితో అక్కడ 'ప్రజాస్వామికం'గా ఎన్నికయ్యామని చెప్పుకునే ప్రభుత్వాలు, నాయకులు అక్కడి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు. దీని కారణంగా, ఆయా దేశాలలో నిరంతర నిరసనలు, అల్లర్లు నిత్యకృత్యమయ్యాయి. ముఖ్యంగా, పశ్చిమ, మధ్య ఆఫ్రికాలో అయితే సైనిక తిరుగుబాట్లకు, అవి విధించే ఆంక్షలకు వ్యతిరేకంగా 2000వ సంవత్సరంలో చేసుకున్న 'లోమ్ ప్రకటన'ను ఉల్లంఘిస్తూ, మునుపెన్నడూ లేని రీతిలో 2021 నుంచి అక్కడ సైనిక తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. చాడ్, గినియా, మాలి (రెండుసార్లు), సూడాన్ (2022 మొదట్లో), ఇప్పుడు తాజాగా బుర్కినా ఫాసోలో తిరుగుబాట్లు జరిగాయి. కాగా, 2021లో నైగర్‌లో సైనిక తిరుగుబాటును విఫలమైనప్పటికీ ఇప్పుడు సఫలమైంది.

సైనిక తిరుగుబాట్లు లేక ఇతర నిరసనలు, పోరాటాలు కొనసాగుతున్న పలు ఆఫ్రికాదేశాలలో ప్రజాస్వామ్యం అత్యంత బలహీనంగా ఉంది. అయా దేశాలలో రాజకీయ వ్యతిరేకత పట్ల పరిమిత సహనం, వాక్ స్వాతంత్ర్యంపై , స్వతంత్ర మీడియాపై ఆంక్షలతో పాటుగా న్యాయస్థానాలు కూడా ప్రభుత్వ ప్రభావం కిందనే ఉండిపోవడం వంటివి ఈ పరిస్థితికి కారణాలుగా కనిపిస్తున్నాయి. అయితే, వీటన్నింటినీ మించి ప్రజలు దారిద్ర్యంలో మగ్గిపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అంగట్లో అన్నీ ఉన్నా... అన్న నానుడిలా, తమ దేశాలలో అమూల్యమైన వనరులు ఉన్నా తాము మాత్రం కడుపు నింపుకోలేని స్థితి ఉండడమే ఈ పరిణామాలకు దారి తీసిందని నిరభ్యంతరంగా చెప్పవచ్చు.

ఆఫ్రికా, ఆసియాల వలస చరిత్ర

తాము ఎంతో నాగరికులమని చెప్పుకునే పాశ్చాత్య దేశాలు తమ స్వార్థం కోసం, సామ్రాజ్యవాద కాంక్షతో ఆసియా, ఆఫ్రికా దేశాలను ఆక్రమించి, అక్కడి సంపదను నిస్సిగ్గుగా, నిర్దయగా కొల్లగొట్టిన విషయం మనకు తెలిసిందే. 19వ శతాబ్దానాటికి ఆఫ్రికా ఖండాన్ని, ప్రాచ్య ఆసియాను దాదాపు మొత్తంగా అక్రమించుకుని, తమ వలస పాలనను ప్రారంభించిన ఐరోపా దేశాలు తమ పారిశ్రామిక పురోగతి కోసం ముడిసరుకు, శ్రమశక్తి, సహా ఆసియా, ఆఫ్రికా ఖండాల వనరులను క్రూరంగా కొల్లగొడుతూ, అక్కడి ప్రజలను, వారి సంస్కృతినీ అనాగరికంగా అభివర్ణిస్తూ అణచివేశాయి.

సహించినంత కాలం సహించిన ప్రజలు తిరగబడడంతో 1945-1960 కాలం మధ్యలో ఆసియా, ఆఫ్రికా ఖండాలలో మూడు డజన్ల దేశాలు ఐరోపా వలస పాలకుల నుంచి స్వాతంత్ర్యాన్ని లేదా స్వయం ప్రతిపత్తిని పొందాయి. అనేక ఇతర దేశాలలో సుదీర్ఘ పోరాటం తర్వాతే వారికి స్వేచ్ఛ లభించింది. కొత్తగా స్వాతంత్ర్యం సాధించిన కొన్ని దేశాలు వెంటనే స్థిరమైన ప్రభుత్వాలను పొందగా, కొన్ని దేశాలు మాత్రం నియంతలు, సైనిక పాలకుల ఏలుబడిలోనో లేక దీర్ఘ అంతర్యుద్ధాలలోనో మునిగిపోయాయి.

దారుణమైన సరిహద్దుల సృష్టి

అనేక దేశాలలో చేసినట్టుగానే వలసపాలకులు ఆయా దేశాలకు గతంలో ఎన్నడూ లేని సరిహద్దులను గీసి, ఆ ప్రాంతాలలో భాషాపరంగా, జాతిపరంగాను, సహజ లక్షణాల పరంగానూ విభజనను సృష్టించాయి. ఈ కారణంగా, అనేక ఆఫ్రికా రాజ్యాలలో భౌగోళిక, భాషాపరమైన, జాతిపరమైన లేదా రాజకీయంగా సంబంధం లేని గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సరిహద్దు సమస్యల కారణంగా కొన్ని దేశాలలో ఆహార సరఫరా, నీటి వనరుల కోసం పోటీ ఏర్పడి పేదరికాన్ని మరింత

పెంచాయి.

వలస సంస్కృతి నుంచి విముక్తి కోసం ఈ దేశాలలో జరిగిన ప్రయత్నాలూ, పోరాటాలూ సోవియట్ రష్యా, యునైటెడ్ స్టేట్స్ మధ్య నెలకొన్న ప్రచ్ఛన్నయుద్ధం కారణంగా ప్రభావితమయ్యాయి. తాము పాలించిన అనేక వలస దేశాలలో ఎన్నికైన పాలకులు లేదా, సైన్యంతో పాశ్చాత్య శిబిరంలోని కొన్ని దేశాలు సంబంధాలు ఏర్పరచుకుని పరోక్షంగా వారిని పాలిస్తూ నిన్న మొన్నటి వరకూ అక్కడి వనరులు కొల్లగొడుతూ యథేచ్ఛగా ప్రవర్తించాయి. ప్రస్తుతం పరిస్థితి అడ్డం తిరిగింది. పశ్చిమ ఆఫ్రికా ఈ వలసపాలకుల జాత్యహంకారాన్ని, దోపిడీనీ సహించమని అక్కడి తిరుగుబాటు నాయకులు మాటల ద్వారా, చేతల ద్వారా కూడా ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా ఫ్రాన్స్‌కు అంతర్జాతీయ ధరల ప్రకారం యురేనియం ధరను నిర్ణయించి, ఇష్టమైతే కొనుక్కోండి లేకపోతే లేదని నిర్మొహమాటంగా చెబుతున్నారు. ఇకపై, దోపిడీని సహించబోమనీ, పేదరికంలో మగ్గబోమనీ తిరుగుబాటు నాయకులు ప్రతిజ్ఞలు చేస్తున్నారు.

ఐరోపా వలస కాలనీలలోనే తిరుగుబాట్లు

కాగా, ఇందులో మెజారిటీ సైనిక తిరుగుబాట్లు ఫ్రెంచి మాజీ వలసరాజ్యాలలో జరగడం గమనార్హం. దీనితో ఫ్రాన్స్ విలవిల్లాడిపోతున్నది. తాము శుద్ధమైన అణుశక్తిని వాడుతున్నామని చెప్పుకునే ఫ్రాన్స్, తన ముడి సరుకును చవకగా ఇక్కడి నుంచి అణాకి కాసుకి ఎత్తుకుపోతూ, ఆ దేశాలను పేదరికంలో మగ్గేలా చేస్తోంది. తమకు అనుకూలమైన ప్రభుత్వాలు ఆయా దేశాలలో సుదీర్ఘకాలంపాటు కొనసాగేందుకు తోడ్పడుతూ, వారికి లంచాలు ఇస్తూ ఇష్టానుసారం ఈ దేశాలలోని సహజ వనరులను దోపిడీ చేసుకుంటూ పోతున్నది. అందుకే, ఇక్కడి దేశాలలో దాదాపు ఐదు దశాబ్దాల పాటు ఒకే వ్యక్తి పాలించడమే కాక, అనంతరం తన కుటుంబ సభ్యుడే అధినేత అయ్యేందుకు మార్గాన్ని సుగమం చేసి మరీ

మరణించినవారు ఉన్నారంటే, అక్కడి ప్రజలు ఎందుకంత అనహనానికి లోనవుతున్నారో అర్థమవుతుంది. ఇలా కనీసం రెండు, మూడు దశాబ్దాలపాటు ఈ దేశాలను పాలించిన, పాలిస్తున్న పాలకులు పాశ్చాత్య దేశాలు, ఫ్రాన్స్‌తో కుమ్మక్కయ్యి, పూర్తిగా అవినీతితో కూరుకుపోయి పాలన సాగిస్తూ, ప్రజలను నిరుపేదలుగా ఉంచడం వల్లే ఈ సైనిక తిరుగుబాట్లు జరిగాయి.

పశ్చిమ ఆఫ్రికాలో సైనిక తిరుగుబాట్లు

మాలి, 2020:

అవినీతి, రాచరికపు పోకడలతో సుదీర్ఘకాలంగా పాలనను కొనసాగిస్తున్న అధ్యక్షుడు బౌబకర్ కీతా, ప్రధాని బౌబౌ సిస్సెలు తిరిగి 2020లో ఎన్నిక కావడాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న ప్రదర్శనలు, నిరసనలకు స్పందనగా కల్నల్ అస్సిమీ గొయితా సైనిక తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు ప్రజలు వీధులలోకి వచ్చి తమ మద్దతు తెలిపారు.

సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, 2020-21

ప్రస్తుత అధ్యక్షుడు ఫాస్టిన్ ఆర్చాంజ్ టౌడెరా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు మాజీ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ బొజిజె నేతృత్వంలోని తిరుగుబాటు దారులు చేసిన ప్రయత్నం విఫలం అయింది. కాగా, అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి.

చాడ్, ఏప్రిల్ 2021

దాదాపు ముప్పై ఏళ్లపాటు నిరాటంకంగా చాడ్‌ను పాలించిన సైనికాధికారి ఇద్రిస్ డెబీ పట్ల

దేశంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అయితే, ఈ నిరసనల, వ్యతిరేకతల నడుమ ఆరవసారి కూడా ఎన్నిక అయిన అతడు, ఫ్యాక్ట్ పేరుతో ప్రతిపక్ష నేతృత్వంలో జరిగిన పోరాటంలో మరణించాడని ప్రకటన రావడంతో ప్రజలు సంతోషించారు. కానీ, అది ఎంతో కాలం నిలవకుండానే అతడి కుమారుడు మహమత్ డెబీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, సైనిక పాలక మండలి చైర్మన్‌గా తనను తాను నియమించు కున్నాడు.

మాలె, రెండవ తిరుగుబాటు, 2021

రెండవసారి జరిగిన తిరుగుబాటుతో తాత్కాలిక ప్రభుత్వ అధ్యక్షుడు బాహ్ నోవ్, ప్రధాని మోక్టార్ క్వేన్ పదవీచ్యుతులయ్యారు. ఈ రెండు తిరుగు బాట్లకు నాయకత్వం వహించిన కల్నల్ గోయితానే తాత్కాలిక అధ్యక్షుడిగా తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఈ పరిణామాలతో ఎకోవాస్ (ECOWAS)తో పాటు ఇయు మాలెపై ఆంక్షలు విధించినప్పటికీ, ప్రజలు సైన్యానికి అనుకూలంగా ఉండడమే కాదు, దేశం నుంచి ఫ్రెంచి రాయబారిని వెళ్లగొట్టినందుకు సంబరాలు చేసుకున్నారు.

గినీ, 2021

మొట్టమొదటిసారి 2010లో సైనిక తిరుగుబాటు జరిగింది. ప్రజాస్వామికంగా ఎన్నికైన అధ్యక్షుడు ఆల్ఫా కోండేను పదవీచ్యుతుని చేశారు. తిరుగుబాటు నేత మమాదీ దౌంబౌయా పగ్గాలు చేపట్టి ప్రభుత్వాన్ని, రాజ్యాంగాన్ని రద్దు చేసి, సరిహద్దులను మూసి వేశాడు. దానితో పాటుగా కోండేని బందీగా తీసుకు వెళ్లారు. కోండే రాజ్యాంగాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. దీనిని వ్యతిరేకించిన ప్రజా పోరాటా లను, నిరసనలను దారుణంగా అణచివేయడం తాజా పరిణామాలకు కారణమైంది.

బుర్కినా ఫాసో, 2022

ఎన్నికైన అధ్యక్షుడు రోచ్ మార్క్ క్రిస్టియన్ కబోర్‌ను లెఫ్టెనెంట్ కలొనెల్ పాల్ హెన్రీ సాండాగో దమిబా నాయకత్వంలో సైన్యం పదవీచ్యుతుడిని చేసింది. రాజకీయాలలోకి వచ్చే ముందు బ్యాంకర్‌గా ఉన్న కాబోరే 1994, 1996లోనూ ప్రధాన మంత్రిగా, 2002 నుంచి 2012 మధ్య జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఉన్నారు. సైనికుల జోక్యం లేకుండా గెలిచిన నాయకుడిగా అతడు పేరు సంపాదించినప్పటికి, అతని పాలన పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొనడం వల్లనే ఈ తిరుగుబాటు సాధ్యమైంది.

గినీ - బిస్సా 2022

ఇక్కడ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా, ఆ ప్రయత్నం మాదక ద్రవ్యాల వ్యాపార సామ్రాజ్యంతో సంబంధం కలిగినదని, ఇందులో సైన్యానికి ఎటువంటి సంబంధం లేదని అధ్యక్షుడు ఉమారో సిస్సోకో

ఎంబాలో చెప్పడం విశేషం.

నైగర్, 2023

ప్రపంచంలోనే అత్యంత నిరుపేద దేశం నైగర్ కూడా ఫ్రెంచి వలస పాలకులకు అనుకూలమైన తమ పాలకులపై తిరగబడింది. అత్యంత శక్తిమంత మైన ప్రెసిడెన్షియల్ గార్డ్ అధిపతి జనరల్ అబ్దౌర్ రహమానే చియానీ సైనిక తిరుగుబాటు చేసి తనను తాను నాయకుడిగా ప్రకటించుకున్నాడు. అంతే కాకుండా, ఆఫ్రికా దేశాల కూటమి ఎకోవాస్‌ను ఇందులో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. తమ దేశాన్ని అస్థిరం చేసేందుకు 1500 దళాలను ఫ్రాన్స్ తమ దేశంలో ఉంచిందని చియానీ ప్రత్యక్షంగా ఆరోపించారు. వాస్తవానికి నైగర్ ప్రాంతం, ఆఫ్రికాలోని అత్యంత వ్యూహాత్మక స్థానంలో ఉంది. ఇంకా చెప్పాలంటే, తూర్పు, పశ్చిమ, మధ్య ఆఫ్రికా కూడలిలో ఉంది. ఈ దేశంలోని ఖనిజాలు, చమురు, రీ సైక్లింగ్ ఇంధనాలను అభివృద్ధి చేసేందుకు దాని సామర్థ్యం వంటివి ఉండటం వల్లే ఇక్కడి తిరుగు బాటు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

సుసంపన్నమైన సహజ వనరులు

కాగా, మారుతున్న ప్రపంచ క్రమంలో సహజ వనరులు కలిగిన దేశాలే శక్తిమంతమైన దేశాలు కానున్నాయి. ఈ క్రమంలో యురేనియం, బంగారం వంటి అమూల్యమైన వనరులు కలిగిన ఆఫ్రికా దేశాలు తమ శక్తిని గుర్తించాయి. ప్రపంచంలో 40శాతం బాక్సైటు, ఐదు శాతం యురేనియం, నాలుగు శాతం ముడి ఇనుము, ముడి చమురు, పెట్రోలియం, సహజవాయువుకు సంబంధించిన భారీ నిక్షేపాలను ఆఫ్రికా ఖండంలోని పశ్చిమ ప్రాంతంలో గల 16 దేశాలు కలిగి ఉన్నాయి.ఈ ప్రాంతాలలోనే సైనిక తిరుగుబాట్లు జరగడం గమనించవలసిన విషయం. ప్రస్తుతం జరిగిన సైనిక తిరుగుబాట్ల ద్వారా అధికారం చేపట్టిన నాయకు లంతా దాదాపు ముప్పయవ పడిలో ఉన్న యువకులు కావడం, తమ దేశాలను వలసపాలకులుగా ఉన్నవారు ఇప్పటికీ దోపిడీ చేస్తున్నారని గుర్తించిన వారు కావడంతో శక్తిమంతమైన ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. "ఇంతకాలం తమ నుంచి విలువైన వనరులను దోచుకుంటూ, దానికి అణాకాణీ రేటును కట్టి, తమను పేదరికంలో ఉంచి, తమ నుంచి దోచుకున్న డబ్బునే తమకే అప్పుగా ఇస్తూ, గొప్పవారిలా నటిస్తున్న నాయకుల నాటకాలు ఇక నడవవనివ్వమని," అక్కడ నూతనంగా అధికారాన్ని చేపట్టిన నాయకులు హెచ్చరించడం గమనార్హం.

రష్యా ప్రభావం

బుర్కినా ఫాసో, మాలిలలో జరిగిన సైనిక తిరుగుబాట్ల వెనుక రష్యా ప్రభావం ఉందని కొన్ని వర్గాల వాదన. ముఖ్యంగా వాగ్నర్ గ్రూప్ రష్యా

ప్రభావిత రాజ్యాలలో బాగా విస్తరించిందని వారి ఆరోపణ. అయితే, వారు అక్కడ ఉన్న రాజకీయ, సైనిక బలహీనతలను తనకు అనుకూలంగా మార్చు కున్నాయే తప్ప ప్రత్యక్షంగా జోక్యం చేసుకోలేదనే వాదన కూడా ఉన్నది. ఏమైనా ప్రచ్ఛన్న యుద్ధకాలం నుంచీ రష్యా ఏదో ఒకరకంగా ఆఫ్రికా దేశాలను ప్రభావితం చేస్తూనే ఉన్నదన్నది వాస్తవం.

చైనాకు పోటీగా భారత్ పెట్టుబడులు

ఇలా ఉండగా, భారతదేశం కూడా ఆఫ్రికాతో సంబంధాలను బలపరచుకునేందుకు ప్రయత్నాలను ప్రారంభించింది. గత ఏడాది జరిగిన పెట్టుబడుల సమావేశానికి 17 ఆఫ్రికా దేశాలకు చెందిన 40 మంది ఉన్నత స్థాయి అధికారులను ఆహ్వానించింది. ఇప్పటికే చైనా అక్కడ కొన్ని దేశాలలో తిష్టవేసి, తన దిగుమతులతో వాణిజ్యాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆఫ్రికా దేశాలతో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ సమావేశానికి పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బుర్కినా ఫాసో, కెమరూన్, ఎస్వాతిని, నైజీరియా, దక్షిణ సూడాన్, జాంబియా సహా పలుదేశాల మంత్రులు, అధికారులు హాజరయ్యారు.

ఆఫ్రికా దేశాలకు ప్రధానంగా శుద్ధి చేసిన పెట్రోలియం, ఔషధాలు సహా పలు పెట్రోలియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తుండగా, అక్కడి నుంచి ఆఫ్రికా దేశాలు ముడి చమురు, బంగారం, బొగ్గు, ఇతర ఖనిజాలను ఎగుమతి చేస్తున్నాయి. దాదాపు 74 బిలియన్ యుఎస్‌డి పెట్టుబడులతో భారత్ ప్రస్తుతం అగ్ర ఐదు పెట్టుబడిదారులలో ఒకటిగా ఉంది.

జి20లో సభ్యత్వం

ఢిల్లీలో జరుగనున్న జి20 సమా వేశాలలో ఆఫ్రికన్ యూనియన్‌కు (ఎయు)కు కూడా యూరోపియన్ యూనియన్ (ఇయు)లాగే, శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత జూన్‌లోనే ప్రతిపాదించారు. దానికి మద్దతు రావడమే కాదు, సెప్టెంబర్ 9, 2023న ప్రారంభ మైన జి20 సదస్సులో దాని సభ్యత్వాన్ని ఖరారు చేశారు. జి20 పేరును జి21 అని మార్చకుండా వారిని కూడా సభ్యులుగా చేర్చుకోవాలన్న ప్రతిపాదన రావడం పెరుగుతున్న ఆ దేశాల ప్రాబల్యానికి చిహ్నంగా చెప్పుకోక తప్పదు. ఆఫ్రికా ఖండపు ఉత్తర, దక్షిణ, తూర్పు పశ్చిమ ఆసియాలోని సుమారు 55 దేశాలతో ఏర్పడిన ఈ యూనియన్‌లో సైనిక తిరుగుబాట్లు జరిగిన దేశాలు కూడా ఉండడం గమనార్హం. జి20లో సభ్యత్వం లభించడం అన్నది ఆఫ్రికా అభివృద్ధికి దారి తీస్తుందని ఆశిద్దాం. ★



మన

ఇండియా దటీజ్ భారత్ అని సంబోధిస్తుంది భారత రాజ్యాంగం. ఇందులో ఇండియా అన్న పేరు ఈ దేశానికి అవసరం కాదు అన్న అభిప్రాయం ఎప్పటి నుంచో ఉన్నది. దేశంలోనే చాలాచోట్ల, చాలా విదేశాలలో హిందూస్తాన్ అన్న పేరు కూడా స్థిరపడింది. ఇప్పటికీ ఉత్తర భారతదేశంలో చాలాచోట్ల ఈ పేరే వినియోగంలో ఉన్నది. కాబట్టి ఒకే దేశానికి ఇన్ని నామాలు ఏమిటి అన్న ప్రశ్న చాలా పాతదే. ఆంగ్లంలో ఉండే అన్ని పత్రాలలోను 'ఇండియా' అని రాశారు. రిపబ్లిక్‌గా పేరు ప్రస్తావించినప్పుడు, విదేశాలతో, స్వదేశంలో లావాదేవీలు జరిపినప్పుడు కూడా ఇండియా అన్న పదం వినియోగించారు. కానీ దాని పక్కనే హిందీలో భారత్ అని కూడా ఉంటుంది. తాజాగా దేశం పేరును భారత్‌గా మార్చబోతున్నారన్న ఒక అభిప్రాయం ఒక్కసారిగా భళ్లుమంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇండోనేషియా పర్యటన వివరాలలో ప్రైమ్‌మినిస్టర్ ఆఫ్ ఇండియా అనికాకుండా, భారత్ ప్రధానమంత్రి అని పేర్కొన్నారు. అలాగే జి 20 ఢిల్లీ సదస్సు సందర్భంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులు, భారత రాష్ట్రపతి అని పేర్కొన్నారు. ఇవి దేశం పేరును మారుస్తారు అన్న అభిప్రాయాన్ని బలపరిచాయి. దీనికి తోడు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వార్త కూడా ఈ అభిప్రాయానికి ఊతమిచ్చింది.

ఒక్కటే ప్రశ్న మన దేశాన్ని 'భారత్' అని పిలవడానికి ఎవరికైనా ఎందుకు అభ్యంతరం ఉండాలి? మేరా భారత్ మహాన్ అని నినదించినప్పుడు లేని అభ్యంతరం కొత్తగా ఎందుకు వచ్చింది. 'భారత్ జోడో యాత్ర' నాడు లేని అభ్యంతరం బీజేపీ ప్రభుత్వం ఈ అంశాన్ని తెర మీదకు వచ్చిన మరక్షణంలో ఎందుకు వివాదంగా మారిపోయింది? వీటి గురించి ఆలోచించవలసి ఉంది.

'ఇండిమా' అన్న పదానికి ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఉపయోగించునని రాజ్యాంగం ఒకటో అధికరణం చెబుతుంది. భారతవర్ష అన్న పేరును మొదట చరిత్రకారులు హాథిగుంఫా శాసనంలోనే కనుగొన్నారు. క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దానికి చెందిన ఖారవేలుడు ఈ శాసనం వేయించాడు. భారత గణతంత్ర రాజ్యాలు అన్న వాడుక కూడా చరిత్ర పుటలలో ఉన్నది. అంటే పురాతనకాలం నుంచి మన దేశాన్ని భారత్, భారతా, భారతవర్ష అని పిలిచేవారు. రుగ్వేదం కూడా ఈ నేలను భారత్ అనే పేర్కొన్నది. ఆర్యావర్తమన్న పేరు పురాణాలలో కనిపిస్తుంది. భారత్, భారతి పేర్లతో ఇటీవలి కాలంలో కూడా ఎంతో సాహిత్యం వచ్చింది. జయ జయ ప్రియభారత జనయిత్రి... భారతమాతకు జేజేలు, తల్లీ భారతి వందనం... ఇలా ఎన్నో.

ఇక్కడ ఒక శ్లోకాన్ని ఉదహరించవచ్చు.

ఉత్తరం యత్సముద్రస్య, హిమాద్రేశ్చైవ దక్షిణమ్ ।
వర్షం తద్ భారతం నామ, భారతీ యత్ర సంతతిః॥

(సాగరానికి ఉత్తరాన, హిమసానువులకు దక్షిణాన ఉన్న దేశాన్ని భారతవర్షమని పిలుస్తారు. అక్కడ నివశించేవారే భారతీయులు). అసలు భారత్ అన్న పేరుకు ముందు ఈ నేలను జంబూద్వీపే అనేవారు. ఈ మాట కూడా సంకల్పంలో వస్తుంది. దీనికి ఆగ్నేయాసియా దేశాలలో ప్రాచుర్యం ఉన్నది. థాయ్‌లాండ్, మలేసియా, జావా వంటి ప్రాంతాలలో అడపాదడపా ఈ పేరును ఉపయోగిస్తారు.

85 కోట్ల మంది హిందువులు చెప్పుకునే సంకల్పంలో భరతవర్షే భరత ఖండే అనే ఉంది. ఇండియా అన్న పేరుకు ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగంలో కూడా ఈ పేర్లు వినియోగించిన మాట కూడా నిజమే. మహా భారతం ఈ దేశాన్ని భారత్ అనే సంభావించింది. భరతుడి వారసులం కాబట్టి ఆ పేరు వచ్చిందన్నదీ ఒక వాదం. ఇండియా అన్న పేరు ఇండస్ (సింధుకు భ్రష్ట రూపం) వచ్చిందని వాదించే వర్గం కూడా ఉంది. అయితే ఈ దేశాన్ని పాలించిన బ్రిటిష్ వాళ్లు ఇండియా అన్న పేరును ఎక్కువ వినియోగించారు కాబట్టి ఆ పేరు ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చింది. చిరకాలంగా జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో స్థిరపడిన ఇండియా అన్న పేరును నరేంద్ర మోదీ ప్రభుత్వం మార్చడం ఎందుకు అన్నది ఇప్పుడు ఒక వర్గం వేస్తున్న ప్రశ్న.

మద్రాసును చెన్నై అని ఎందుకు మార్చారు? కలకత్తాను కోల్‌కతా అని ఎందుకు మార్చినట్టు? షిమోగాను శివమొగ్గ అన్న అసలు పేరుతో పిలవాలని ఇటీవలి దశాబ్దాలలో ఎందుకు భావించవలసి వచ్చింది? కేరళను కేరళం అని

భారత్‌లో హిందువుగా నా దృక్పథం

నేను హిందువుగా పుట్టాను. నాకున్న గుర్తింపు హిందువు. కానీ దేశంలో చట్టాలు నా మీద మతవాది ముద్ర వేస్తున్నాయి. భారతదేశంలోని హిందువు తన విశ్వాసాన్ని దాచిపెట్టాలి. ఆ విషయం బహిరంగంగా మాట్లాడకూడదు. అతడు లేదా ఆమె తాను లౌకికవాదినని, హిందూమతంపై జరుగుతున్న దాడులను, అవమానాలను నహించమని ప్రకటించేలా చేశాయి. హిందువులు అన్ని మతాలు ఒకే సత్యానికి దారులని భావిస్తారు. కానీ ఇతర మతాలు అవి చెప్పినవే సత్యానికి ఏకైక మార్గమని పేర్కొంటాయి. వారి మతంలో చేరాలని అమాయకులను ప్రలోభ పెడుతున్నారు. ఇతరులను మతం మార్చే హక్కు ఉందని వారు తేల్చి చెపుతున్నారు.

అవతలి మతాల వారు వీధి మూలల దగ్గర హిందూ దేవుళ్లను, దేవతలను అపహాస్యం చేస్తారు. కానీ హిందువులు స్పందించ కూడదు. మైనారిటీ సమూహాలు కాబట్టి ఇతర మతాల, మత స్థలాల నిర్వహణలో ఉన్న వాటిపై ప్రభుత్వాలు ఆధిపత్యం చేయవు. జోక్యం కూడా చేసుకోవు. హిందువుల జీవితాలను ప్రభుత్వం నియంత్రిస్తుంది. కానీ మైనారిటీ వర్గాలకు వారు ఏమి కోరుకుంటారో, దానిని వాస్తవం చేసుకునే స్వేచ్ఛ ఉంది. శ్రీరాముని జన్మదినం, శ్రీకృష్ణుని జన్మదినం, ఇవేవీ జాతీయ పర్వదినాలు కావు. ప్రవక్త, ఏసుక్రీస్తు జన్మదినాలు జాతీయ దినాలు. హిందువులు సహనశీలులు కాబట్టి వారు పట్టించుకోరు. ఈశ్వర్ అల్లా తేరే నామ్ అని ఒక పాట ఉంది. హిందువులు తప్ప మరెవరూ పాడరు. తమ మతాన్ని విమర్శించినా, దుర్భాషలాడినా కూడా వారిని హిందువులు సహనంతో గౌరవించారు. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, బిఎన్ రావు, ఇతరులు కూడా భారత రాజ్యాంగ

భారత్

ఇటీవలనే మార్చలేదా? టర్కీని తుర్కియే అంటూ ఎందుకు మార్చారు? రొడీసియాను జింబాబ్వే అని ఎందుకు పిలవనారంభించారు? పెకింగ్‌ను బీజింగ్ అని ఎందుకు మార్చుకున్నట్టు? కారణం– వలన వానలను వదలించుకోవడం. లేదా దాని పూర్వపు నామాన్ని తిరిగి వినియోగంలోకి తేవడం. మోదీ ప్రభుత్వం చేయదలుచుకున్నదీ బహుశా ఇదే కావచ్చు.

దీనికి సహజంగానే బీజేపీ, ఇతర మితవాద పక్షాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. దీనిని వ్యతిరేకిస్తున్న వర్గాలు రెండు. ఒకటి బీజేపీ ఏం చేసినా వ్యతిరేకించడమే విధానంగా ఉన్న పార్టీలు, సంస్థలు. రెండు భారత్ అంటే అందులో హిందుత్వను చూస్తే శక్తులు. బీజేపీ, ఇతర హిందూత్వ పార్టీలు ఇప్పటికే తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. ఇండియా అని ఇప్పటికీ పిలవడం బానిసత్వానికి నిదర్శనమని వారి వాదన. ఇండియా అన్న పేరులో బోలెడు సెక్యులరిజం ఉంది కాబట్టి మార్చవలసిన అవసరం లేదని వ్యతిరేక వర్గాలు ప్రతివాదనకు సిద్ధపడుతున్నాయి. ప్రతిపక్ష యూపీయే కన్నుమూసి, ఇండియా పేరుతో కొత్తది జన్మించింది కాబట్టి, దానిని చూసి బీజేపీ భయపడుతున్నది కాబట్టి భారత్ అనే పేరును ప్రాచుర్యంలోకి తెస్తున్నారన్న వికృత వాదనను తెచ్చేవారు కొందరు.

మొదట భారత్ అన్న పేరు పెట్టి తరువాత మెల్లగా హిందుస్తాన్ అన్న పేరును తెర మీదకు తీసుకువస్తారని అతి తెలివితో వాదించేవాళ్లూ ఉన్నారు. ఒక దేశం పేరును వీలైనన్నిసార్లు మార్చేసే దుస్సాహసానికి ఎవరూ ఒడిగట్టరు. భారత్ అన్న పేరు హిందూ ఆధిపత్యాన్ని సూచిస్తుందని ఇంకొందరు కుహనా సెక్యులరిస్టులు వాదన ప్రారంభించారు. మరి మెజారిటీ ప్రజల మనోభావాలు ఎప్పటికీ అణగారి ఉండవలసిందేనా? భారత్ అన్న పేరు వారు కోరుకుంటు న్నప్పుడు ఎందుకు ఉపయోగించు కోరాదు? దేశంలో ఉన్న 20 కోట్ల ముస్లింల మనోభావాలు గాయ పడతాయని ఇంకొందరి వాదన. కారణాలు ఏమైనా భారత్ అన్న పేరు మార్పు మీద రాజకీయ ప్రకటనలకు దూరంగా ఉండాలని, సాంస్కృతిక పరమైన అంశాల గురించే మాట్లాడాలని ప్రధాని మోదీ తన మంత్రివర్గ నవాచరులకు సూచించినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే భారత్ అన్న పేరు పార్లమెంటు ఆమోదం తరువాతే అమలులోకి వస్తుంది.

చారిత్రక, సాంస్కృతిక నేపథ్యంతో దేశం పేరు మార్పును ప్రపంచం అంగీకరిస్తున్నది. ఇండియా పేరు భారత్ అని మారబోతున్నదన్న వార్తలు వెలువడిన నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి కూడా అలాంటి ప్రతిపాదనలను తాము స్వాగతిస్తామని ప్రకటించడం విశేషం. సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ గుటెరస్ ఈ వ్యాఖ్య చేశారు. టర్కీ తన దేశం పేరును తుర్కియే అని మార్చుకోబోతున్నట్టు ప్రతిపాదనలు పంపగానే తాము ఆమోదముద్ర వేశామని కూడా ఆయన చెప్పారు. ప్రపంచమంతటా ఉన్న ఈ సంప్రదాయం గురించే గుటెరస్ చెప్పారని భావించాలి.

భారతీయులు అనడం గౌరవంగా ఉంటుంది. ఇండియన్స్ అన్న పదం మనసును తాకేది కాదు.



భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో, హక్కుల పేరుతో, మత విశ్వాసాల పేరుతో ఒక దేశానికి ఉన్న పురాతన నామాన్ని వినియోగంలోకి రాకుండా రాజకీయాలు చేయడం విజ్ఞత అని పించుకుంటుందా? సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ భారత వ్యతిరేకులు పిలుపునిస్తున్న తరుణంలో భారత్ అంటే స్పందించే హృదయాలు ఏకం కావలసిన అవసరం ఉంది. ఈ దేశంలో చాలా ప్రాంతాల పేర్లు విదేశీయుల పాలనలో మరుగున పడ్డాయి. వాటిని పునరుద్ధరించడం మనోభావాలతోనో, మత భావాలతోనో ముడిపడి లేదు. అది పూర్తిగా చారిత్రక దృష్టికి సంబంధించినదే అవుతుంది. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న ఈ దేశంలో బహుశా అంతా ముక్తకంఠంతో ఆమోదించగలిగే పేరు భారత్. దేశ ఐక్యతకు భారత్ అన్న పదం ఉపయోగపడితే, హృదయాల మధ్య వారధి కాగలిగితే మంచిదే. దీనిని గుర్తించాలి. హిందువులకు అనుకూలమైన ప్రతిదానినీ, బీజేపీ ప్రతిపాదించిన ప్రతి అంశాన్నీ నిలువరించాలని అనుకోవడం దేశ ఐక్యతకు ఉపయోగపడేది కాదు. మెజారిటీ మతస్థులు నిరంతరం మౌనంగా ఉండిపోవాలని శాసించడం సరికాదు. ★

రూపకల్పనలో గణనీయమైన కృషి చేసారు. కాని వారు హిందూమతాన్ని ఖండించలేదు. కాబట్టే వారిని మనం మరచిపోయాం.

హిందువులు.. మాక్స్‌ముల్లర్‌ని, అతని హిందూ మతపరమైన రచనలను ఆంగ్లంలోకి అనువదించినందుకు మెచ్చుకున్నారు. అయితే అతను వాటిని హిందూమతం కంటే క్రైస్తవ మతం గొప్పదని చూపించడానికి అనువదించాడని ఎవరూ గట్టిగా అనరు. ఆఖరికి పత్రికలు, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు హిందూ విశ్వాసాలను ఎవరైనా దూషిస్తే వారిని ప్రశ్నించవు. అది వారి పరిభాషలో సెక్యూలరిజం. 1886లో మాక్స్ ముల్లర్ తన భార్యకు ఇలా రాశాడు: 'నేను నా పని పూర్తి చేస్తానని ఆశిస్తున్నాను. నేను దానిని చూడటానికి జీవించలేనని నేను నమ్ముతున్నాను. నా ఈ ఎడిషన్, వేదాల అనువాదం ఇకపై భారతదేశ విధిపై, ఆ దేశంలోని మిలియన్ల హిందువుల ఆత్మ విశ్వాసాలపై ప్రభావం చూపుతుంది. ఇది గత 3000 సంవత్సరాలలో సనాతన ధర్మం నుండి వికసించిన అన్నింటినీ నిర్మూలించే ఏకైక మార్గం అని నేను కచ్చితంగా అనుకుంటున్నాను.' భారత ప్రాచీన సనాతన ధర్మం నాశనమైందని క్రైస్తవమతం అడుగు పెట్టాలని అతను భారతదేశానికి సంబంధించిన రాష్ట్ర కార్యదర్శికి కూడా రాశాడు. నిజమైన హిందువులుగా, మేము అతని ఉద్దేశాలను పట్టించుకోలేదు. ఇంకా చెప్పాలంటే అతని పనిని మెచ్చుకున్నాం. మైనారిటీల గురించి గత ప్రభుత్వాలు బుజ్జగిస్తున్న తీరు చూసి నేను బాధపడ్డాను. అవతలివారు హిందువులను తేలికగా తీసుకుంటారు. వారి సహనాన్ని బలహీనతగా చూస్తారు. సెక్యులర్ ప్రభుత్వాలు హిందువుల మనోభావాలను తుంగలో తొక్కుతున్నాయి. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఉద్రిక్తతలకు కొన్ని దశాబ్దాలుగా చలామణి లో ఉన్న సెక్యులర్ విధానాలే కారణం. మతం ఆధారంగా ప్రజలను విభజించడంలో ప్రభుత్వాలు ఏకమవుతున్నాయి. బ్రిటిష్ వారు విభజించి పాలించు విధానాన్ని అనుసరించారు. వారు వెళ్లిపోయారు. ఇక శ్వేతజాతి ధోరణికి విరుద్ధంగా పని చేయాలనేది మా నిర్ణయం. హిందువులు ప్రతివిషయంలో అప్రమత్తులై ఉండాలి. అలసత్వం పనికిరాదు. మౌనం అన్నిటికీ పరిష్కారం ఇవ్వదు. సనాతన ధర్మ ప్రతినిధిగా ప్రతి హిందువు క్రియాశీలుడై ఉండాలి.

– డాక్టర్ పృథ్వీరాజు కాకాని

ఏది నిలుస్తుంది! 'భారత్' లేక

మన రాజ్యాంగం 'భారత్' అనే పదాన్ని, 'ఇండియా' అనే పదాన్ని సమానార్థకాలుగా వాడింది. కాని ఒకే దేశానికి రెండు పేర్లు ఉండవలసిన అవసరం ఏమిటి? ఈ విచిత్ర పరిస్థితి కేవలం దేశపు పేరు దాకానే పరిమితం కాలేదు. మనకి రెండు జాతీయగీతాలు ఉన్నాయి. ఒకటి జనగణమన, రెండవది వందేమాతరం. రాజ్యాంగం ఈ రెండింటికీ ఒకే రకమైన గౌరవ ప్రపత్తులను కలిగించింది. కానీ గత పార్లమెంటు సమావేశాల్లో ఈ విషయంలో చాలా చర్చ జరిగింది. వందేమాతరానికన్నా జనగణమనకి ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే మనకి రెండు జాతీయ భాషలు ఉన్నాయి. ఇంగ్లీషు, హిందీ. హిందీ జాతీయ భాష అనీ, ఇంగ్లీషు అనుసంధాన భాష అని అంటున్నాం. ఇంగ్లీషుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. హిందీ వెనుకకి పోయింది. ఇదంతా హఠాత్తుగా జరగలేదు. స్వాతంత్ర్యోద్యమ ద్వితీయార్థంలో జాతీయ జీవనంలో కనబడిన రెండు విభిన్న ఆలోచనా ధోరణుల మూలంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. ఆ రెండు ఆలోచనా ధోరణుల్ని మనం 'భారత్' (దేశీయ) 'ఇండియా' (విదేశీ) ధోరణులుగా గుర్తిద్దాం. 'ఇండియా' ధోరణి ఎక్కువమందిలో కనబడింది. మన భవిష్యత్తును గురించి అంచనా వేసేందుకు ఈ రెండింటి గురించీ తెలుసుకోవాలి.

'ఇండియా' (విదేశీ) ఆలోచనాధోరణిని బ్రిటిషువారు పెంచి పోషించారు. బ్రిటిషువారు ఇక్కడ అడుగుపెట్టినప్పుడు వారికి తమ సంస్కృతి కన్నా భిన్నమైనది, అన్ని విధాలా ఉన్నతమైన సంస్కృతి కనబడింది. అప్పట్లో ఈ దేశాన్ని గురించి వాళ్లు రాసుకున్న రాతల్లో అన్నీ పొగడ్తలే. దీని మూలంగా బ్రిటన్ నుండి ఇక్కడికి పరిపాలనా విషయాల్ని పర్యవేక్షించేందుకు వచ్చిన బ్రిటిష్ యువకుల్లో ఆత్మన్యూనతా భావం కలిగింది. ఇది గమనించిన ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు తమ యువకుల్లోని ఆత్మన్యూనతా భావాన్ని తొలగించడానికి ప్రయత్నాలు చేశారు. జాన్ స్టూవర్ట్ మిల్ భారతీయ చరిత్ర రచనకీ పూనుకున్నాడు. ఈస్ట్ ఇండియా కంపెనీవారు అతనికి కావలసిన సమాచారాన్ని అందించారు. భారతదేశంపై ఎప్పుడూ కాలుపెట్టని జాన్ స్టూవర్ట్ మిల్ ఆరు సంపుటాల భారతీయ చరిత్రని మాత్రం రాసేశాడు. గిబ్బన్ రచించిన రోమ్ సామ్రాజ్య చరిత్ర ఎంత గొప్ప రచనో మిల్ రాసిన భారతీయ చరిత్రా అంతే గొప్ప రచన అని లార్డ్ మెకాలే పొగిడాడు.

మిల్ రాసిన చరిత్రలో భారతీయ నాగరికత, సంస్కృతి, ఆధ్యాత్మికతలను దూషించాడు. తాను ముందుగా నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం మిల్ భారతీ యులు నైతికంగా పతనమయ్యారని, దీనికి వారి మతం, సామాజిక వ్యవస్థ, న్యాయవ్యవస్థ కారణమని రాశాడు.

భారత్ అభివృద్ధి సాధించాలంటే ప్రస్తుత వ్యవస్థలన్నింటినీ వదిలించుకుని పాశ్చాత్య విధానాలను అవలంబించడమే ఏకైక మార్గం అని రాశాడు. ఈ పుస్తకం 25 సంవత్సరాలపాటు ఐ.ఏ.యస్. పరీక్ష రాసేవారికి పాఠ్య పుస్తకంగా ఉండేది. ఎంతో గొప్ప పని చేయడానికి ఇండియాకి వెళుతున్నామని, అక్కడి ప్రజల్ని చక్కదిద్ది, వారికి సంస్కృతీ , సభ్యతలను ఇవ్వవలసిన బాధ్యత తమపై ఉందనే భావం దీని ద్వారా బ్రిటిష్ యువకులకి కలిగించగలిగారు. ఆ విధంగా వారిలో తాము భారతీయుల కన్నా గొప్పవారమనే భావం చోటు చేసుకుంది.

ఆ తరువాత ఇక్కడి న్యాయపాలనా వ్యవస్థల్నీ మార్చే పనికి పూనుకున్నారు. గ్రామ పంచాయితీల ద్వారా ఆ గ్రామానికి తగిన వ్యవస్థ ఆ గ్రామానికి ఉం డేది. అలాంటి వికేంద్రీకరణ వ్యవస్థ స్థానంలో కేంద్రీకృత వ్యవస్థని నిలిపేందుకై అవసరమయ్యే వ్యక్తుల తయారీ కోసం ఆంగ్ల విద్యని ప్రవేశ పెట్టారు. ఈ ఆంగ్ల విద్యని ప్రవేశ పెట్టినప్పుడు దాని ద్వారా "పై రూపురేఖలకి మాత్రమే భారతీయుడు కానీ ఆలోచనా విధానం, ఆచార వ్యవహారాలకు యూరోపు పద్ధతుల్ని అవలంబించే వ్యక్తులను తయారుచేయడం, అలాంటివారి ద్వారా పరిపాలన నిర్వహించడం ఆంగ్ల విద్యావిధానం లక్ష్యమని పేర్కొన్నారు. ఆంగ్ల విద్యని అభ్యసించేవారంతా భారత్ ఎప్పుడూ సమైక్యంగా లేదని, భిన్న జాతులకు చెందినవారు ఇందులో నివసిస్తున్నారని, చరిత్రలో అనేక సమయాల్లో అనేక జాతులవారు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారని దృఢంగా నమ్మేట్లు చేశారు. బ్రిటిష్‌వారు రాకముందు ఈ దేశంలో అనేక చిన్న చిన్న సంస్థానాలు ఉండేవని, ఆ సంస్థానాధీశుల మధ్య ఎప్పుడూ తగాదాలు ఉంటూ ఉండేవని, ఏనాడూ ఈ దేశం రాజకీయ పరంగా సమైక్యంగా లేదని బోధించేవారు.

ఇంతేకాకుండా ప్రభుత్వోద్యోగాల్లో సంస్కృత పండితుడికన్నా, పర్షియన్ పండితుడికన్నా, వచ్చీరాని ఇంగ్లీషు మాట్లాడేవారికే ప్రాధాన్యం ఉండేది. ఇలాంటి విధానాల మూలంగా స్వదేశీ విద్యావిధానం కేవలం 50 సం॥ల్లో కుప్పకూలి పోయింది. దీనినే మహాత్మాగాంధీ 'అందమైన మహావృక్షం కూలిపోయింది' అని వర్ణించారు. అదే సమయంలో మిషనరీలు కూడా తమ ప్రచారం సాగించారు. ప్రస్తుత సమస్యలన్నింటికీ పాశ్చాత్య విధానాలే వరిష్కారమని, వాటిని అనుసరిస్తేనే భారతదేశం అభివృద్ధి సాధించగలదని ప్రచారంసాగించారు. చరిత్రని హిందూ, మొగల్, బ్రిటిష్ కాలఖండాలుగా విభజించి, హిందూ కాలఖండాన్ని గురించి అతి తక్కువ రాశారు. ఇలాంటి చరిత్ర ఇక్కడి యువకుల మనసులపై చెడు ప్రభావాన్ని కలిగిస్తోంది. తమ పూర్వీకులు వ్యాపారరంగంలోనూ, విజ్ఞాన రంగంలోనూ, సామ్రాజ్య విస్తరణలోనూ ఎలాంటి విజయాలు సాధించారనేది బ్రిటిష్ పిల్లలు తెలుసుకోగలుగుతున్నారు. అందుచేత వాళ్లు తాము కూడా తమ పూర్వీకుల లాగానే ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించాలని ఆలోచిస్తారు. కాని మన దేశంలో మాత్రం పిల్లలకి తమ పూర్వీకులు రాజ్యాలు స్థాపించనే లేదని చెపుతారు. కాని మరి వాళ్లు ఏం సాధించారు? అంటే ఏమీలేదు అని చెబుతారు. దీనివల్ల మన పిల్లలు పాశ్చాత్యుల్ని అనుకరించడం మొదలుపెట్టారు. "వారిలో ఆత్మ విశ్వాసం పోయింది" అని రవీంద్రనాథ్ టాగూర్ మన ఆత్మ విస్మృతికి

‘ఇండియా’?

సుదర్శన్‌జీ

కారణం చూపగలిగారు.

ఇలా పాశ్చాత్య అనుకరణవల్ల తయారయిన మేధావుల్నే మనం ‘ఇండియా’ (విదేశీ) ఆలోచనా ధోరణిగల వారని అంటున్నాం. వీరు తమ మాతృ సంస్కృతి నుండి పూర్తిగా వేరు చేయబడ్డారు. తమ సొంత ప్రజలన్నా, తమ దేశ చరిత్ర అన్నా వీరికి ఎక్కడలేని వెగటు, అసహ్యం. “నేను పొరపాటున హిందువుగా పుట్టాను, సంస్కృతిపరంగా నేను ముస్లింని, విద్య పరంగా యూరోపియన్‌ని” అని అన్న జవహర్‌లాల్ నెహ్రూ ఇలాంటి వారందరికీ ప్రతినిధి. వీరికి తోడు కమ్యూనిస్టు ఆలోచనా ధోరణిగల మేధావులు. ఇలాంటివారి గురించి ఆర్నాల్డ్ టాయన్బీ ఇలా అన్నారు, “మేధావులుగా చెలామణి అయ్యే ఈ మూఢులంతా విదేశీ భావాల్ని తమ దేశంలో ప్రచారం చేద్దామని ప్రయత్నిస్తూ ఉంటారు. తమకున్న పేరు ప్రతిష్టలతో ఇలాంటి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కానీ కొన్ని రోజులకి అనుకున్న పరపతిని కోల్పోతారు.” బ్రిటిష్‌వారి కాలంలో ఇలాంటి మేధావులు పరిపాలనా వ్యవస్థలో ముఖ్యమైన పదవుల్లో ఉండేవారు. ఆ తరువాత వీరే సెక్యులరిస్టులుగా, ప్రగతివాదులుగా మారి తమ హిందూ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నారు. వారు ఏ సంఘటననైనా ఇదే దృష్టితో చూస్తారు. కాని పైకి మాత్రం తాము ఎంతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లు కనబడతారు.

‘భారత్’ ఆలోచనాధోరణి గలవారు ఈ దేశ సంస్కృతి, సభ్యతల పట్ల గౌరవం, అభిమానం కలిగినవారు. తమ పూర్వులు తమకి అందించిన ఈ సంస్కృతీ సంపదని కాపాడుకోవాలని ఆలోచించేవారు. వీరికి ప్రతినిధులు దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, గాంధీ, సావర్కర్, సుభాష్‌చంద్రబోస్ డా॥ హెడ్గెవార్, గోళ్వాల్కర్, అంబేద్కర్, అరవిందయోగి, పటేల్ మొదలైనవారు. వీరంతా బ్రిటిష్‌వారి కుట్రల్ని, కుతంత్రాల్ని గ్రహించగలిగారు. అందుకనే దేశ ప్రజల్ని జాగృతం చేయడానికి ప్రయత్నించారు.

ఈ రెండు ఆలోచనాధోరణులు పూర్తి వ్యతిరేకమైనవి. వేరు వేరు సంఘటన పట్ల వీరి ప్రతిస్పందన కూడా వేరుగా ఉంటుంది. ‘ఇండియా’ ధోరణి గల వారంతా బ్రిటిషువారు వచ్చిన తరువాతనే ఈ దేశం ఒకటిగా నిలచిందని, ఈ ఐక్యత కూడా రాజకీయ, భౌగోళికపరమైనదేనని అంటారు. కాని ‘భారత్’ ఆలోచనా ధోరణి కలవారంతా ఇది అతి ప్రాచీనమైన సంస్కృతిగా విలసిల్లుతూ వచ్చిందని, భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ప్రత్యేకతని అంటారు. విదేశీ భావాలు గలవారంతా ఈ దేశం వివిధ జాతులు, సంస్కృతులు, భాషల కలయిక అని అనుకుంటే, స్వదేశీ భావాలు కలవారు ఈ దేశం సాంస్కృతికంగా ఒకటేనని భిన్నత్వం అనేది పైకి కనిపించే లక్షణమేనని అంటారు. ఈ దేశం పాశ్చాత్య విలువలపై నిర్మితమైన రాజ్యాంగం మూలంగానే ‘సెక్యులర్ దేశంగా’, ప్రజాస్వామ్య దేశంగా మనగలుగుతోందని ఒకరు నమ్మితే, హిందువులు అధిక సంఖ్యాకులు కాబట్టి ఇది సాధ్యపడిందని మరొకరు నమ్ముతున్నారు.

ఒక గడ్డిపరక కూడా మొలవదని దేశానికి చెందిన భూభాగాలైన ఆక్సాయిచిన్, హాజిపుర్, తిథ్‌వాల్, కుచ్, తిన్‌బిగాలను పాకిస్తాన్, చైనాలకి దానం చేసేందుకు సిద్ధపడ్డారు కొందరు. కాని మరికొందరికి ఈ భూమిలోని ప్రతి మట్టి రేణువు ఎంతో పవిత్రమైనది. ఇది కేవలం మట్టి కాదు. ఈ దేశమాతని రక్షించుకునేందుకు ప్రాణాలైనా అర్పించాలి. వందేమాతరం విగ్రహారాధనకి దారితీస్తుంది. మైనారిటీ లకి నచ్చదు కాబట్టి ఆ గీతాన్ని మనం పాడకూడదని కొందరంటే, వందేమాతరం జాతికి లభించిన ఒక మహామంత్రమని, దేశమాత దాస్య శృంఖలాల్ని తొలగించేం దుకు తగిన స్ఫూర్తిని ఇచ్చిన గీతమని మరికొందరు భావిస్తారు.

విదేశీ భావాలు కలవారికి సెక్యులరిజానికి వేరు వేరు పార్టీల్లో ఎంతమంది ముస్లింలు ఉన్నారనేది కొలబద్ద. వీరికి ముస్లింలీగ్ నూటికి నూరుశాతం సెక్యులర్ పార్టీ. నెహ్రూ నుండి అర్జున్‌సింగ్ దాకా, నంబూద్రిపాద్ మొదలైన కమ్యూనిస్టు నాయకులకి క్రైస్తవులు, ముస్లింలు ఇతర మనారిటీల హక్కుల గురించి మాట్లాడటమే సెక్యులరిజం. హిందువుల సమస్యల గురించి కనీసం ఆలోచించడం కూడా మతతత్వమే. కాని స్వదేశీ భావాలు కలవారు మాత్రం జనాభాలో 85 శాతం ఉన్న హిందువుల మనోభావాల్ని గౌరవించాలని, వారి శ్రేయస్సుపైననే దేశ శ్రేయస్సు ఆధారపడి ఉందని నమ్ముతారు. మెజారిటీ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటేనే మైనారిటీలకి భద్రత అని అంటారు.

ముస్లింలతో సంబంధం ఉన్న ఏ విషయం గురించి మాట్లాడాలన్నా విదేశీ మేధావులకి భయం. అది ఆర్టికల్ 370కాని, ఉమ్మడి చట్టంకాని, గోహత్యా నిషేధం కాని. వాళ్లు ఎప్పుడూ ముస్లిం మనోభావాలకు కష్టం కలిగించడానికి ఇష్టపడరు. అస్సాం, బెంగాల్, బిహార్‌లలో అక్రమ చొరబాటుదారుల సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు వీరికి అసలు ఆ సమస్య కనబడనే కనబడదు.

ఇక ఆర్థికరంగంలో పాశ్చాత్య విధానాలను అనుసరించి దేశంలోని సహజ వనరుల్ని ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయాలని ‘ఇండియా’ ధోరణి గల వారనుకుంటే, కోరికల్ని అదుపులో పెట్టుకుని, నిరాడంబరంగా జీవించాలని, సహజ వనరుల్ని పొదుపుగా వాడుకోవాలని ‘భారత్’ ధోరణి కలవారు అనుకుంటారు. విదేశీ భావాలు కలవారి దృష్టిలో స్వయం సమృద్ధి, స్వదేశీ అనేవి అర్థం లేని భావాలు.

అయోధ్య రామజన్మభూమి విషయంలో ఈ రెండు ఆలోచనా ధోరణులు మరొకసారి స్పష్టంగా బయటపడ్డాయి. ప్రజాభిప్రాయం రామమందిర నిర్మాణానికి అనుకూలంగా ఉన్నా, విదేశీ భావాలు కలవారు పురావస్తు సాక్ష్యాల్ని సైతం లెక్కచేయకుండా మందిర నిర్మాణానికి అనేక అడ్డంకులు కల్పించారు. కోర్టులు కూడా మత విశ్వాసానికి సంబంధించిన విషయాలలో తీర్పు చెప్పడానికి నిరాకరిం చాయి. కాని డిసెంబరు 6న విదేశీ భావాలు కల మేధావులు ఇంతకాలం చేసిన అవమానాలకి సమాధానం చెప్పింది. స్వదేశీభావాలు కలవాళ్లకి బలం చేకూరింది. ఇది విదేశీ మేధావులకి భయాన్ని పుట్టించింది. అందుకనే వాళ్లు హిందూ జాగృతిని ఫాసిజం, సెక్యులరిజానికి ముప్పు, దేశ సమైక్యత సమగ్రతలకి ప్రమాదం అని అనడం మొదలుపెట్టారు. స్వదేశీ భావాల్ని అణచివేసేందుకు తమకి ఉన్న పదవీ బలాన్ని వాడాలని అనుకున్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఎవరు గెలుస్తారో తేలిపోతుంది. విదేశీ సామాజిక – ఆర్థిక – రాజకీయ విధానాలను సమర్థించే వారో లేక సర్వం ఖల్విదం బ్రహ్మ (అంతటా ఆ బ్రహ్మయే), సర్వేభవంతు సుఖినః (అంతా సుఖంగా ఉండాలి), తేనత్యక్తేన భుంజిథాః (ప్రకృతిని రక్షించాలి) మొదలైన ఉన్నత ఆదర్శాలు కలవారు గెలుస్తారో తేలిపోతుంది. భారతదేశ చరిత్రలో ఒక నవ్యయుగం ఆరంభం కాబోతోంది. ప్రస్తుతం కనబడుతున్న మార్పులు అందుకు ప్రతీకలు మాత్రమే.

‘జాగృతి’ ఫిబ్రవరి 15-21, 1993

'సనాతన ధర్మ భారత్ మన మూలం'

సింధునది ప్రవహించే ప్రాంతం ఉంది. ఇదంతా ఉచ్చరించడం చేతకాని విదేశీయులు 'ఇండస్' అన్నారు. ఇదే 'ఇండియా'గా రూపాంతరం చెందింది అనే వారికి ఈ దేశ మూలచరిత్ర తెలియదనే చెప్పాలి. బ్రిటిష్ దాడి కన్నా ముందు మహమ్మదీయుల దాడి జరిగింది. వారు మన భూభాగాన్ని హిందూస్తాన్ అనే పిలిచేవారు. దానికి కారణం సింధునదీ పరీవాహక ప్రాంతంలో అంతకుముందే పరిఢవిల్లిన నాగరికత, హిందు నాగరికత అనేది చరిత్ర. అది కేవలం ప్రస్తుతం ఉన్న దేశానికి పరిమితం కాక దానిని దాటుకొని కొన్ని ఇతర దేశాల్లో సైతం వెళ్లాలనుకొన్న సంస్కృతి అనేది మరువరాని విషయం. ఇక్కడ వెళ్లాలనుకున్నది సంస్కృతి మాత్రమే, సామ్రాజ్య కాంక్ష కాదు.

హిందూధర్మం సనాతనధర్మంలో అంత ర్లీనంగా ఉంటుంది. కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, కటక్ నుండి అటక్ వరకు ఇతర మతాలు చొరబడడానికి ముందు నుండే హిందూ అనే జీవన విధానంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పాటు సరస్వతి, లక్ష్మి, పార్వతి దేవుళ్ల, దేవతల, ఇతర దేవతామూర్తుల ఆరాధన ఉంది. ప్రతి దేశానికీ మూలచరిత్ర ఉన్నట్లే మన దేశానికీ ఉంది. 'భరతుడు పాలించిన నేలను భారతదేశం'గా పిలుచుకుంటున్నామన్న వాదన కూడా ఉంది. తెలుగువారికి అర్థమయ్యే విధంగా చెప్పాలంటే గుంటూరు జిల్లాలోని చుండూరుని బ్రిటిష్ వారు ఇంగ్లిష్‌లో 'TSUNDURU' అని రాసిన ఆనవాళ్లు నేటికీ అక్కడ రైల్వేస్టేషన్ వద్ద దర్శనమిస్తాయి. బ్రిటిష్ వారికి నోరు తిరగక రాసిన బోర్డ్ ఇప్పటికీ అలాగే పెట్టుకొని వేళ్లాడుతున్న మనం సింధూ సంస్కృతి నుండి వచ్చిన హిందూ అనే పదాన్ని 'ఇండ్'గా తీసుకొని 'ఇండియా'గా బ్రిటిష్ వారు మార్చిన పదాన్ని పట్టుకొని వెళ్లాడుతున్నాం. పరాయి పాలకులు వెళ్లిపోయి ఏడున్నర దశాబ్దాల పూర్తయినా వారి అవశేషాలను కాపాడుకోవడం ఏమిటన్నదే ప్రశ్న. అంతేకాదు, మన మూలాలను కాపాడుకోవలసిన బాధ్యత కూడా ఉంది.

మేధావుల ముసుగులో కొందరు భారతదేశాన్ని ఆర్యులు లేదా ద్రవిడులు అంటూ విభజించే ప్రయత్నం చేయడం మనకు తెలుసు. అలాంటివారు ఆలోచించవలసినది ఒక్కటే. ఆర్యులలో ఎంత శాతం మంది, ద్రవిడులలో ఎంత శాతం హిందూ దేవతా మూర్తులను కొలుస్తున్నారు! రాజకీయాలను పక్కన పెట్టి ఆలోచిస్తే మన దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర ప్రాంతాల్లో శివ-పార్వతీదేవి, విష్ణువు-శ్రీలక్ష్మీదేవి అంశలోని మూర్తులను 75% నుండి 80% మంది ప్రజలు కొలుస్తున్నారంటే అర్థం ఏమిటి? ఆర్యులు లేదా ద్రవిడులనేది కేవలం రాజకీయ లబ్ధి కోసం చేసే వాదన అనిపించడం లేదా? ఇది మరింత కాలం కొనసాగదు. సనాతన

ధర్మం ఈ విభజన రేఖలను చెరిపి వేస్తున్నది. హిందూమతం సనాతన ధర్మంలో విడదీయలేని భాగం. భారతదేశ జ్ఞాన సంపద, సహజ సంపద, ఆర్థిక సంపద మీద కన్ను పడిన మహమ్మదీయులు, బ్రిటిష్ వారు ఇక్కడకు వచ్చారు. దీని పరిణామమే ఇస్లాం, క్రైస్తవ మతాల రాక. వివిధ కారణాల వల్ల ఆ మతాలను ఆచరించే వారిని కూడా మనవారు హిందూ భావజాల సనాతన ధర్మాన్ని కాపాడు కుంటూనే అక్కున చేర్చుకున్న ఔదార్యం భారతీయ సమాజంలో కనిపిస్తుంది. అయితే ఆ ఉదాత్తతనే ఉదాసీనతగా భావించి మన సనాతన ధర్మాన్ని అవమానిస్తే మాత్రం దాన్ని తీవ్రంగా పరిగణించక తప్పదు. సనాతన ధర్మాన్ని నిలుపుకోవడం కోసం ప్రజలను జాగృత పరచవలసిందే.

ఈ మధ్య తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్ 'హిందూ సనాతన ధర్మం' గురించి ప్రతికూలంగా మాట్లాడి నాలుక కరుచుకొని తన గాత్రాన్ని సవరించుకున్నా, తన అభిప్రాయం తప్పుకాదంటున్న విషయం గమనార్హం. నాడు మహమ్మదీయులు, బ్రిటిష్ వారి దండయాత్రల అనంతరం వందలాది సంవత్సరాల వారి పాలన ప్రభావం వల్ల 20 నుండి 25 శాతం హిందువులను మతం మార్చగలిగారు, నేటి సూడో సెక్యులర్లు దాన్ని పెంచే ప్రయత్నంలో ఉన్న వారే. బ్రిటిష్ వారు చేసిన నామకరణాన్ని తీసివేయడాన్ని నిరాకరిస్తూ, మన దేశ మూలాలను ప్రతిబింబించే విధంగా ఇప్పటికే భారత దేశ రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా 'భారత్' అనే పేరుతో మన దేశాన్ని పిలవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతున్నవారు ఈ దేశ సంస్కృతిని దెబ్బతీసిన మెకాలే వారసులుగా మిగిలిపోతారు. 'భారత్' అనే పదం రాజ్యాంగంలోనే పొందు పరచినప్పుడు ప్రధాని నిర్ణయాన్ని విపక్షాలు వివాదం చేయడం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నమే.

ఏ దేశమైనా తనదైన ప్రత్యేకతను నిలుపు కుంటూ, అనాది నుంచి ఉన్న పేరును, ఆ దేశంలో పుట్టిన భాషలలో ఉచ్చరించడం, పిలవడం సర్వ సాధారణం. కాబట్టి మన దేశంలో దాదాపు అన్ని భాషలలో గరిష్టంగా 'భారత్ లేదా భారతదేశమనే' మాతృభూమిని పిలుచుకుంటున్నారు. అలాగే చాలా సందర్భాల్లో తెలుగు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా దేశాన్ని 'భారత్' అని రాయడం చూశాం. మహమ్మదీయుల దాడి అనంతరం ఏర్పడిన హిందూస్తాన్ అన్న పేరును మన నుండి విడిపోయి, ఇస్లాం దేశాలుగా ఏర్పడిన పాకిస్తాన్, బంగ్లాదేశ్ మీడియా నేటికీ ఉపయోగిస్తున్నది. కాబట్టి భారత్ అని కాకుండా హిందుస్తాన్ అని పిలవాలని చెబితే కుహనా లౌకికవాదులు సంతోషించి ఉండేవారా?!

రాజ్యాంగం, ఆర్టికల్ 1లో 'భారత్' అని మన దేశం పేరు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభ ఆమోదంతో రాసిన మాట వాస్తవం. కానీ వీళ్లంతా ఇప్పుడు అదే పేరుతో పిలవమంటే దేశం పేరు మార్చారని ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నం చేస్తున్నవారు 'భారత్ జోడో' పేరుతో యాత్ర ఎందుకు చేశారో చెప్పాలి. విదేశీయులు పెట్టిన పేరు ఇండియా విస్తృత ప్రచారం జరిగి మన మూలాలున్న భారత్ అనే పేరు మరుగున పడిపోయే ప్రమాదాన్ని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్ అనే పేరు మాత్రమే వాడాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలో అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఆ పేరు ఎవరు పెట్టారో చెప్పగలరా? అలాగే మన దేశంలో మద్రాస్‌ని చెన్నైగా, కలకత్తాని కోల్‌కతాగా మార్చిన వారెవ్వరు? బ్రిటిష్ వారి మూలాల నుండి ఆ నగరాల పేర్లు బయటపడి ఆ ప్రాంత సంస్కృతి ప్రతిబింబించాలనే ఆకాంక్ష దేశానికి అవసరం లేదా? ప్రాంతాల అస్థిత్వం ఆ ప్రాంత మూలాల నుండి వారసత్వంగా రావడం సర్వ సాధారణం. మన దేశంలోనే కాదు, ప్రపంచంలో చాలా జాతులు వారి దేశం పేరును వారి ప్రాచీన అస్తిత్వం ప్రతిబింబించే లాగా మార్చుకున్నాయి. భారత్ అనే పేరు కొత్తగా తెచ్చి పెట్టింది కాకపోయినా ఇంత రాద్ధాంతం ఎందుకు? ఇంత చారిత్రక నేపథ్యాన్ని విస్మరించి I.N.D.I.A. అనే కూటమి కట్టిన విపక్షాలకు వ్యతిరేకంగా 'భారత్' అని మార్చారనే పేలవమైన వాదన తెస్తున్నారు. ఈ I.N.D.I.A.కీ ఆ INDIAకీ మధ్య చాలా తేడా ఉందనేది మరచి, వనలేని రాజకీయం చేయడం దౌర్భాగ్యం.

మోదీయే స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్ట్‌అప్ ఇండియా అని పెట్టారని, అప్పుడే 'భారత్' అని ఎందుకు పెట్టలేదని కూడా అడిగేవారు లేకపోలేదు. దీనికి పెద్దగా తల బాదుకోనవసరం లేదు. ఎక్కడో ఒక చోట మార్పుకి శ్రీకారం చుట్టాలి. ఆలోచన వచ్చినప్పుడు, అది మంచి ఆలోచన అయినప్పుడు, ఇటువంటి ప్రభుత్వ కార్యక్రమాలకు లేదా పథకాలకు గతంలో పెట్టిన పేర్లు ప్రభుత్వం మార్చుకోగలదు. సనాతనధర్మం రాజ్యాంగం కన్నా గొప్పదా అని ప్రశ్నించే కొందరు అర్థం చేసుకో వలసింది ఒక్కటే. సనాతన ధర్మం మన మెదడైతే-

లంకా దినకర్
B.com.,F.C.A.

మన రాజ్యాంగం గుండెతో సమానం.

మనం ప్రస్తుతం ఆచరిస్తున్న జీవన విధానం, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి, ఆస్తికత, నాస్తికత, తర్కం కాలానుగుణంగా మారుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది మన సనాతన ధర్మం. అందులో భాగంగా మహమ్మదీయ, క్రైస్తవ మతాల ప్రారంభానికి పూర్వం నుండి ఆచరణీయమై, మన ప్రాంతాల పైన ఎన్ని దాడులు జరిగినా, ఏ కారణం చేతనైనా ఆ మతాలను ఆచరించే వారితో కలిసి మెలిసి జీవించే విధానంతో చెక్కుచెదరకుండా మన ధర్మాన్ని కాపాడుకోగలిగాం. భవిష్యత్తులో కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనదే. ఏ మతాన్ని ఆచరించినా భారతదేశంలో పుట్టిన ప్రతిఒక్కరు భారతీయులే. మన సనాతన ధర్మానికి, దాని మూలాలకు చెదలు పట్టించాలనుకునే వారే కాలగర్భంలో కలసిపోతారు. ★

ఇందులో ఉన్న యాభై ఐదూ ప్రత్యేక పరిశోధనాత్మక రచనలు. అనుబంధం 1,2 (సీమ దొరతనం మీద మన గిరిసీమల పోరు, స్వరాజ్య సమరంలో అక్షరాయుధం) అనేవి విలక్షణమైన అదనపు జోడింపులు. కాలం అంటే భూత, భవిష్యత్, వర్తమానాలు. ఈ కాలత్రయ నేపథ్యంలో – భారత స్వాతంత్ర్య ఉద్యమంలోని అరుదైన ఘట్టాల విశ్లేషణ ఎంతో సాహసోపేతం. ఇటువంటి కలం బలాన్నే అలవాటుగా మలచుకున్న వ్యక్తి కాబట్టే, డాక్టర్ గోపరాజు నారాయణరావు తన శక్తినంతటినీ ఇలా 'కాలరేఖలు'గా పొందుపరిచారు. ఈయన పేరు వినీ వినగానే మన్యం వీరుడు అల్లూరి గాథ సమస్తం 'ఆకుపచ్చ సూర్యోదయం'గా మన ముందు ప్రత్యక్షమవుతుంది. నాటి చారిత్రక కథాంశమంతటినీ పత్రికా రచన రీతితో తీర్చిదిద్దిన వైనం గుండె ఉప్పొంగేలా చేస్తుంది. అదే కోవలో 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' భవ్యస్ఫూర్తితో, ఇప్పుడు వెలువరించిన కాలరేఖ ఒక్కొక్కటీ క్రాంతి మయూఖ. కాంతీ విక్రాంతీ రెండూ ఈ పుస్తకంలోనే!

క్రాంతి మయూఖ

అత్యవసర పరిస్థితి కాలంలోని తెలుగు పత్రికల గురించి సునిశిత పరిశోధన చేసిన గోపరాజువారు ఇప్పుడు సాక్షాత్తూ 'జాగృతి' సంపాదకులు. మునుపు 'సాక్షి' పత్రికలో ఉన్నప్పుడు అశేష విశేష చారిత్రక ఘట్టాలెన్నింటినో ధారావాహికగా వెలయించారు. మన తరాన్ని బానిసత్వం నుంచి రక్షించిన అలనాటి త్యాగచరితుల, మరుగునపడిన ధీరవరుల వివరాలన్నింటినీ వెలికి తెచ్చారు. ఆనాటి గీతలను, దృఢచరిత సందర్భాలను విడివిడిగా సమీక్షిస్తూ తనవంతు ప్రధాన బాధ్యతలా కృతజ్ఞతాంజలి సమర్పించుకున్నారు. ముందు మాటలో తనే విపులీకరించినట్లు, చరిత్ర పరంగా ప్రతీ ఒక్కరికీ స్పృహ ఉండి తీరాల్సిందే. సామాజికం మాదిరిగానే చారిత్రక స్పృహ. అదే లక్ష్య సాధనకు వీలుగా – కాలరేఖలను సంస్కరణల స్నానంతో ఆరంభించి, చివరి అంకం పేరిట, దీటుగా ముగించారాయన. అక్షర సత్యమే కదా– 'చరిత్ర రచనలో చివరి వాక్యం ఉండదు...' గతాన్ని తిరిగి లిఖించుకోవడమన్నది అవసరం, అనివార్యం కూడా. రేఖ అంటే ఆకృతి, అనుక్రమం. వీటిని పరిపూర్ణంగా సాధించడంలో రచయితగా తాను సఫలీకృతులయ్యారు.

ఇదివరకే మూడు నవలలు, ఆరు పదులకుపైగా కథలు, పలు పత్రికల్లో వందలాది సాహిత్య వ్యాసాలు, లెక్కకు మిక్కిలి సమీక్షలు సాగించిన ఈ రచయితకు భారతదేశ చరిత్ర రచనపైనే మక్కువ ఎక్కువ. వాస్తవాల రూపురేఖలను మార్చరాదని; ఏ విధమైన దోషాలకీ ఎటువంటి దగాలకీ చోటివ్వకూడదని ఎంత ప్రబలంగా విశ్వసిస్తారంటే... ఇదిగో ఈ కొత్త పుస్తకాన్ని తెచ్చినంత! కొన్ని జీవితానుభవాలు చరిత్రపుటల్లోకి చేరలేదన్న భావనతో, అంతర్ మథనంతోనే కాలరేఖలకు శ్రీకారం చుట్టి విస్తరింపచేశారు. అందుకే ఇది మన స్వాతంత్ర్యో ద్యమ చరిత్ర సమగ్ర దర్శనిలా అనిపిస్తుంది. ఎన్ని వీలైతే అన్ని ఘట్టాలను వెలికి తేవాలన్న పాత్రికేయ తపన ప్రతీ పేజీలోనూ కనిపిస్తుంది. చరిత్రపుటల్లో సముచిత స్థానం లభించని త్యాగచరితులను 'ధ్రువ తారలుగా' సంభావిస్తూ వరస వ్యాసాలు రచించిన అనుభవం తనది. స్వేచ్ఛాసాధన ఉద్యమంలో కదం తొక్కిన తెలుగు ప్రజానేతలనూ చరిత్ర రచనా ప్రక్రియలోకి చేర్చాలన్న నిబద్ధతా ఉంది. ఇన్నిన్ని నిండి ఉన్నందునే పేరూ తీరూ ఒకటిగా వెలిగే దీటైన పుస్తకం – ఈ కాలరేఖలు.

చరిత్ర పుటలన్నాక, వాటిల్లో సమాజ గతమంతా ప్రతిఫలించాలి. ప్రతీవ్యక్తి, సంస్థ, సందర్భం, పూర్వాపరాలన్నీ ప్రతిబింబించాలి తప్ప 'కొంత' అనే మాటకే తావు ఉండకూడదు. అక్కడ ఉండాల్సింది అంతా! ఈ సంపూర్ణత కోసమే పరిశ్రమిస్తూ వస్తున్న నారాయణరావు ఇదే అదనుగా కలానికి మరెంతో పదునుపెట్టి శీర్షికల మొదలు వ్యాసాల ముగింపు వాక్యాల వరకు ఎప్పటికప్పుడే చిత్రికపట్టారు. వాక్య విన్యాసాలతో చదువరి ఉత్సుకతను ఎక్కడికక్కడ పెంచి పోషించగలిగారు. సరిగ్గా అదే సమయంలో చారిత్రక వాస్తవాలకు రక్షణఛత్రం పడుతూ వచ్చారు. ఇవిగో ఇవన్నీ ఉదాహరణలు పరంపరలే.

1. సంస్కరణ ఉద్యమ ఆద్యుడు రాజా రామ్మోహన్ రాయ్, వివిధ సామాజిక, రాజకీయ అంశాల బహిరంగ చర్చకు ఏర్పాటైందే బ్రహ్మ సమాజం. కానీ ఆయన మరణించాక, అది మొత్తం ఆశయాల నుంచే పక్కకు జరిగింది. ఎందుకు?
2. నాడు మొదట్లో సంస్కరణ ఉద్యమానికే పరిమితమైన పత్రికా రంగం అటు తర్వాత జాతీయభావాల వేదికగా మారింది. ఏమిటి కారణం? మద్రాసులో తెలుగువారు స్థాపించిన తొలి రాజకీయ పత్రికల్లో 'ఆంధ్రప్రకాశిక' కూడా ఉంది. ఎలా?
3. ఆనాడు కాంగ్రెస్ సమావేశాలకు కొన్ని సందర్భాల్లో బ్రిటిష్ అధికారి అధ్యక్షత వహించారు. వారు ఎవరు? ఎప్పుడెప్పుడు? ఇంకో విశేషం. విదేశీ యుడైన హ్యూమ్ ఏకంగా దివ్యజ్ఞాన సమాజంలో సభ్యుడు కావడమేమిటి?
4. ఆ రోజుల్లో కొన్నిచోట్ల పెత్తందార్లమీద దాడులు కుండలు, పెనంతో కొనసాగాయి. వాటిల్లో స్త్రీలు విరివిగా పాల్గొన్నారు. ఇంకా కొన్నిచోట్ల కత్తులు, శూలాలతో ప్రతిఘటనలు కొనసాగాయి. వీరత్వమే ఉద్యమ పంథాగా మారింది. ఏమిటి కారణం?
5. విశాఖ మన్యం ప్రాంతంలోనివారు ఆంగ్ల పాలన మీద నిరసన భేరి మోగించారు. తిరుగుబాటు జెండాలు ఎగురవేసి, నినాదాలతో హోరెత్తించి, అధికారు లందరినీ గడగడలాడించారు. ఇంకా మరికొన్ని ప్రదేశాల్లో ఆంగ్లేయుల అతిథి గృహాల దహనం. ఈ అన్నింటి వెనక ఎవరున్నారు?
6. ఎప్పుడు 1887లో రెండు కరపత్రాలు పన్నెండు భాషల్లో ముద్రితమై గ్రామీణ భారత దేశమంత టికీ చేరాయి? వాటిల్లో ఒకటి విజయ రాఘవ చార్యులు రాశారు. ఎవరాయన? రెండు పత్రాలనీ రాసి అంతటా పంచి పెట్టించింది హ్యూమ్. అలనాటి కాంగ్రెస్ స్థాపకుడు. ఆ తర్వాత ఏమైంది? పరిస్థితులు ఎందుకు అంతవేగంగా మారిపోయాయి?
7. భక్తి, సంస్కరణలతోపాటు బ్రిటిష్ ఇండియా పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధ తంత్రాన్ని ప్రోత్సహించిందెవరు? ఆ ఆధ్యాత్మిక నాయకుని అనుచరు లకు, ఆంగ్లేయ పోలీసులకు శంబరికొండ మీద పోరుసాగింది. ఆ ప్రాంతం ఎక్కడుంది?
8. గుంటూరు ప్రాంతం కోటప్పకొండలో శివ రాత్రి తిరణాల వేళ సంఘట నల ఫలితంగా 1909లో 'సైసై చిన్నపరెడ్డి, నీపేరే బంగరు

కడ్డీ' పాట మారుమోగింది. ఎందుకు? ఏమైంది? 'స్వరాజ్య' నినాదం అప్పుడు అక్కడ ఏ కారణంగా ప్రతిధ్వనించింది?

9. అభినవ భారత్ అనే తీవ్ర జాతీయవాద సంస్థ స్థాపకుడు ఎవరు? అదే విధంగా కాలక్రమంలో ఏర్పాటైన యుగాంతర్, అనుశీలన సమితి అసలు లక్ష్యా లేమిటి? మరో కోణంలో, ప్రబోధాత్మక ప్రసంగాలవల్ల ఎటువంటి ఫలితా లొచ్చాయి? 'భరత ఖండంబు చక్కని పాడియావు' పద్యం రాజమండ్రిలో ఎవరి నోటి నుంచి వెలువడింది?
10. తొలి ప్రపంచ యుద్ధానికి ఎన్ని నెలల ముందు గదర్ పార్టీ ఏర్పడింది? అదే పేరుతో ఉన్న పత్రిక దిగువన ఉపశీర్షిక ఏమని ఉండేది? సంస్థ ప్రధాన కార్యాలయం ఏ దేశంలో ఏర్పాటైంది? పార్టీ పతాకానికి ఎన్ని రంగులు?
11. దర్శి చెంచయ్య ఎవరు? ఎవరి ప్రభావంతో ఆయనలో సంఘ సంస్కరణ అభిలాష పెల్లుబికింది? తెలుగునాట కనిగిరి నుంచి ఆయన అమెరికాకు ఎందుకు వెళ్లారు? రాజకీయ ప్రమేయమంటూ లేని తన జీవిత విశేషా లేమిటి? అన్నాప్రగడ కామేశ్వరరావుది గుంటూరు ప్రాంతం లోని ఏ గ్రామం? జీవిత కాలంలో 18 సంవత్సరాలకుపైగా అజ్ఞాతంలోనే ఉండిపోవడానికి ఏ పరిస్థితులు కారణ మయ్యాయి?
12. జలియన్‌వాలాబాగ్ దురంతానికి మూలకార కుడు డయ్యర్ చివరికి ఎటువంటి వ్యాధికి గురయ్యాడు? కొద్దిపాటి ఉద్వేగం కలిగినా చావు తప్పని స్థితికి ఎందుకు చేరుకున్నాడు? అతగాడికి అంత్యక్రియలు రెండుసార్లు ఎందుకు జరిగాయి?
13. డయ్యర్‌ను కాల్చి చంపిన ఉద్ధమ్‌ను ఇంగ్లండ్‌లో ఉరితీశారు ఆంగ్ల పాలకులు. అది 1940. అదే అమరవీరుడి చితాభస్మం భారత్‌కు వచ్చింది 1975లో. మధ్యకాలం 35 ఏళ్లు! పూర్వాపరాలు వివరాలేమిటి?
14. హిందూ ఆధ్యాత్మికతను, జాతీయ ఐక్యతను బలోపేతం చేసిన తిలక్ పూర్తిపేరు ఏమిటి? స్వామి వివేకానందను ఆయన రైల్లో కలుసుకుంది ఏ సంవత్సరంలో?
15. స్వరాజ్యం అంటే రామరాజ్యం అన్నదెవరు? ఆ భావాన్ని రామ్‌నగర్‌లో ప్రత్యక్షం చేయాలని ఎందుకు అనుకున్నారు? అదే రామ్‌నగర్‌ను తాళనగరం అని కూడా పిలుచుకున్నది ఎందుకు?
16. ఉద్యమకారులతో 'వందేమాతరం-మనదే రాజ్యం' అనిపించిన శ్రీరామరాజు ఇప్పటికి సరిగ్గా శతాబ్ది క్రితం కాకినాడలో జరిగిన ఏ సమావే శాలకు మారువేషంలో వెళ్లారు. అక్కడ ఎటువంటి స్థితిగతులను ఆయన గమనిం చారు?
17. తమను రాజకీయ ఖైదీలుగా గుర్తించాలంటూ లాహోర్ కారాగారంలో భగత్‌సింగ్ 116 రోజుల నిరశన దీక్ష పాటించారు! ఆ నిరశన కార్యక్రమం అంతటా ఎటువంటి ప్రభంజనాన్ని సృష్టించింది?
18. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు ప్రభావంతో జాతీయోద్యమం లోకి ప్రవేశించిన వేంకటాచారి (భయంకరాచారి) ఆయనను ఏ సంవత్సరంలో కలుసుకున్నారు?

ఇంకా ఎన్నెన్నో ప్రశ్నలకు సవివర సమాధానాలు, చదువుతున్నంతసేపూ ఉత్సుకత రేకెత్తించే అనుభ వాలు ఈ 'కాల రేఖలు'తో సిద్ధిస్తాయి. 'పాకిస్థాన్ – కేరాఫ్ కేంబ్రిడ్జ్', 'కాల్పులతో చెదిరిన కల 'ఖక్సర్', 'మహాసంవాదం', 'చారిత్రక వైచిత్రికి చిరునామా', 'నాగేటి చాళ్లలో పుట్టిన విప్లవం', 'ఉద్యమానికి నిప్పుల ఊపిరి', 'అగ్నిధార', 'రెండు మాటలు-రెండు తూటాలు', 'ఉప్పుకణంతో రణం' వంటి శీర్షికలు మన పఠనాసక్తిని మరింతగా పెంచి తీరతాయి. వివిధ సందర్భాల, విభిన్న స్థితిగతుల సమాహారంగా ఉన్న ఈ పుస్తకం ఆగకుండా చదివిస్తుంది. చదివాక ఆలోచనల పరంపరను పెంచుతుంది. అనంతర దశగా, మన మనసుల్ని ఒక ప్రగాఢ భావోద్విగ్నత ఆవహిస్తుంది.

రచయితే అన్నట్లు, మన దేశానికి స్వాతంత్ర్య సాధన అన్ని వర్గాల ఉమ్మడి కృషి. అందులో భాగంగానే, అడవుల్లో అగ్నిశిఖల ఊరేగింపులు జరిగాయి. సంగ్రామ సంచలనాలు అనేకంగా చోటు చేసుకున్నాయి. ఆశయం నెరవేరేలా దేశమంతటా, 'ఆంధ్రపత్రిక', 'స్వరాజ్య', 'గోలకొండ', 'మీజాన్' పత్రికల ఆచరణాత్మక కృషినీ డాక్టర్ గోపరాజు నారాయణరావు విశదీకరించారు. ప్రత్యేకించి- ముఖచిత్రం ఎంతో భావయుక్తంగా, ఆలోచనలు రగిలించేలా మనముందు నిలుస్తోంది. ప్రసార, సమాచార, ప్రచార రంగాలలోని ప్రతి ఒక్కరూ తప్పక చదివి తీరాల్సిన ఉత్తమ స్థాయి పుస్తకమిది. ★



కాలరేఖలు

రచయిత : డాక్టర్ గోపరాజు నారాయణరావు
పుటలు : 256, **వెల:** రూ.300/-
ప్రతులకు : శ్రీరాఘవేంద్ర (ఎస్.ఆర్.) పబ్లికేషన్స్, విజయవాడ, హైదరాబాద్.
సెల్ : 9494875959, 9032428516
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని బుక్‌షాపుల్లో కూడా.

ద్రవ్యవిలువను కాపాడు

కె. గోపీకృష్ణ
విశ్రాంత ఉపన్యాసకులు

డబ్బు సంపాదించడం కాదు, దానిని దాచుకోవడం తెలియడమే అసలైన కళ– సామెత

ద్రవ్యోల్బణం వల్ల మన దగ్గరున్న డబ్బు విలువ క్రమక్రమంగా తగ్గుతుంది. ద్రవ్యోల్బణ రేటు 4శాతం నుండి 8 శాతానికి పెరిగినట్లయితే, మనం పొదుపు చేసిన బ్యాంకు డిపాజిట్ల నుంచి మనకు తిరిగి వచ్చే ద్రవ్య విలువ సుమారు – 2 శాతం తగ్గుతుంది.

మీరు 1999 సంవత్సరంలో లక్ష రూపాయలు పొదుపు చేశారనుకుందాం. 6 శాతం వడ్డీ ప్రతి సంవత్సరం మీ ఎఫ్‌డితో కలుస్తుంది. దానిపై టిడిఎస్‌గా బ్యాంకులు పన్నులు వసూలు చేస్తున్నాయి.

1999 సం॥ రూ. 1,00,000 వడ్డీ 6%
2000 సం॥ రూ.106,000 ద్రవ్యోల్బణం రేటు 6%
2005 సం॥ రూ.136,000
2010 సం॥ రూ.1,66,000
2020 సం॥ రూ.2,26,000
2022 సం॥ రూ.2,38,000

ద్రవ్యరూపంలో రెట్టింపును తిరిగి పొందినా, దానిలో ద్రవ్యోల్బణం రేటు అదే మొత్తంలో ఉన్నందున మిగిలేది 'శూన్యం'. పైగా పన్ను రూపంలో దాని విలువపై చెల్లింపు చేయటంవల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

మరి, మీ ద్రవ్యపు ప్రస్తుత విలువను ఎలా సంరక్షించుకోవాలి? మీరు మదుపచేసే స్కీమ్ వల్ల చేకూరే అదనపు లాభం ద్రవ్యోల్బణం రేటు కన్నా ఎక్కువగా ఉండాలి. భవిష్యత్‌పై అధిక భయాల కారణంగా భవిష్యత్ నిధులు, బీమాలలో పెట్టుబడుల వల్ల వ్యక్తులకు మిగిలేది కేవలం 'ఆత్మతృప్తి' మినహా ఎలాంటి రక్షణలు కలుగవు. కలలలో, ఊహాలలో జీవించటాన్ని వదలి వాస్తవికతను అర్థం చేసుకోవటమే 'ఆర్థికజ్ఞానం.'

ద్రవ్యోల్బణ నియంత్రణ - సూచనలు

1. నిరంతరం పెరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధేతర వ్యయాన్ని నియంత్రించాలి.
2. ప్రభుత్వ యంత్రాంగంపై చేసే రెవెన్యూ వ్యయాలను తగ్గించాలి
3. ప్రజోపయోగ పథకాల ఖర్చుపై నియంత్రణ, పరిమితి ఉండాలి.
4. ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలపై వ్యయాలను తగ్గించాలి.
5. లోటు బడ్జెట్ విధానానికి ముగింపు పలికి, మిగులు లేదా సంతులిత బడ్జెట్ విధానాలవైపు మళ్లాలి. అంటే, రెవెన్యూ లోటు, కోశ లోటులను స్థూల దేశీయోత్పత్తిలో 2 శాతం కన్నా పెరగ కుండా చూడాలి.
6. బడ్జెట్ లోటును పూరించేందుకు తగిన రాబడులను సమకూర్చుకోవాలి.
7. ప్రజలపై పన్నుల భారం పెరగకుండా ఇతర ఆదాయ వనరులపై దృష్టి సారించాలి.
8. దేశీయ రుణం, విదేశీ రుణాలపై తగిన నిర్దుష్టమైన నియమావళిని పాటిస్తూ వడ్డీల భారాన్ని కనిష్టం చేయాలి.
9. దేశీయ అవసరాలకు పోగా మిగులుగా ఉన్న ఉత్పత్తులను మాత్రమే ఎగుమతులకు అంగీకరించాలి.
10. దేశీయ వస్తు ఉత్పత్తి పెంపుదలకు కావలసిన అవస్థాపక చర్యలు తీసుకోవాలి.
11. అక్రమ నిల్వలు, నల్ల వ్యాపారం లాంటి అనైతిక పద్ధతులను అణచి వేయాలి.
12. బహుళజాతి సంస్థలు చేసే ఆహార వస్తువుల ఫ్యూచర్ టర్మ్‌లపై నియంత్రణ ఉంచాలి.
13. నిత్యవసర వస్తువులపై దిగుమతుల సుంకాలను తగ్గించాలి.
14. ఆహార ద్రవ్యోల్బణ నియంత్రణకు తగిన సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి.
15. ధరల స్థిరీకరణకు "ద్రవ్య సప్లయి" విధానం రూపొందించాలి.

బడ్జెట్, పొదుపు బాధ్యతాయుతమైన రుణాలు

'కుటుంబ బడ్జెట్' అంటే! ఒక వ్యక్తి తన కుటుంబ అవసరాలు తీర్చేందుకు రాబోయే కాలంలో ఎంత ఖర్చు చేయవలసి వస్తుంది, దానికిగాను తాను ఎంత మొత్తంలో భవిష్యత్‌లో ఆదాయం సమకూర్చుకోగల్గుతాడు అనే రెండు ప్రధాన అంశాలపై ఒక క్రమపద్ధతిలో 'ప్రణాళిక'ను రూపొందించుకోవడమే 'కుటుంబ బడ్జెట్'.

'నీ దగ్గర డబ్బు ఉండాలంటే రెండే మార్గాలు: ఒకటి– మరింత సంపాదించు. రెండు– తక్కువ ఖర్చుపెట్టు.
జాన్ హోప్ బ్రయాంట్ (అమెరికా ఆర్థిక నిపుణుడు, 'హోప్' ఇంక్ అధిపతి.

కుటుంబ బడ్జెట్ ఎందుకు?

ముందుగానే ఒక ప్రణాళికాయుతమైన ఆలోచనా ప్రక్రియ ద్వారా బడ్జెట్ రూపకల్పన చేయటంవల్ల కుటుంబ ఖర్చులపై నియంత్రణతోపాటు భవిష్యత్ అవసరాలకు, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం 'పొదుపు'ను పెంపొందించుకో గలుగుతారు.

ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ప్రతి కుటుంబం–కుటుంబ ఆదాయం, వ్యయాలను అంచనావేసి ఒక ప్రణాళికను రూపొందించుకొని, సంవత్సరం తరువాత వాస్తవిక పరిస్థితులలో చేయవలసి వచ్చిన 'ఖర్చులను' సరిపోల్చు కోవడం ద్వారా కొంతమేరకు 'ఆర్థిక క్రమశిక్షణ' అలవడుతుంది.

ఫలితంగా, ఆర్థిక ప్రణాళికల రూపకల్పనా నైపుణ్యాలు మెరుగవుతాయి. ఆర్థిక అవసరాలను ముందుగానే అంచనా వేయగలిగే సామర్థ్యాలతో పాటు, వృధా ఖర్చులను తగ్గించుకోవటంవల్ల, ఉన్న ఆర్థిక వనరులను సక్రమంగా సకాలంలో వినియోగించుకోగలుగుట వల్ల బహుళ ప్రయోజనాలు పొందగలుగుతారు.

'పొదుపు' అంటే?

వ్యక్తి ఆదాయంలో ఖర్చులు పోగా మిగిలేదానిని పొదుపుగా పరిగణింపరాదు. వ్యక్తి వ్యయానికిగాను ఆదాయంలో ఎంత కేటాయించాలి, ఎంత మిగులుగా ఉంచాలి అని ముందుగానే ఒక స్థిరమైన అంచనాతో, ఖర్చుల నియంత్రణతో 'భవిష్యత్' అవసరాల కోసం దాచుకొనే మొత్తాన్ని 'పొదుపు'గా వ్యవహరిస్తాం.

'అధిక వడ్డీల' ఆకర్షణలతో ప్రైవేటు వ్యక్తులు, సంస్థలలో పొదుపు చేయటం అవివేకం. ఆకర్షణీయమైన లాభాలు, రాయితీల ద్వారా వేగ వంతంగా రాబడులు వస్తాయి అనే 'వాణిజ్య ప్రకటన'లు చూసి 'అత్యాశ'కు పోతే మిగిలేది దుఃఖమే. మనం పొదుపుచేసే సొమ్ము తక్షణం ద్రవ్యంగా మార్చుకోగలిగే సదుపాయం ఉండాలి. బంగారానికి ద్రవ్యత్వం ఎక్కువ. స్థిరమైన స్థలాలు, ఇండ్లుపై పెట్టుబడులు తక్కువ ద్రవ్యత్వం కలిగి ఉంటాయి.

అంటే, ప్రతి నెలా, మనకు వచ్చే ఆదాయంలో ముందుగానే ఎంత శాతం 'పొదుపు'గా మదుపు కోసం ఉంచుకొని, మిగిలినదాన్ని దైనందిన వ్యవహారాల కోసం, వస్తుసేవల నిమిత్తం ఖర్చు చేయటంవల్ల 'పొదుపు' సంచయనం జరుగుతుంది.

'పొదుపు' ఎందుకు? ఆవశ్యకత ఏమిటి?

ఊహించిన, ఊహించని భవిష్యత్ స్థితిగతులలో ఆర్థిక స్థిరత్వం కోసం 'పొదుపు' ఉపయోగపడుతుంది. ఇటీవల కాలంలో 'కరోనా' వ్యాప్తితో దేశంలో 'లాక్‌డౌన్' విధించటంవల్ల దైనందిన ఆర్థిక కార్యక్ర మాలకు ప్రతిష్టంభన ఏర్పడి అనేకమంది దిగువ, మధ్య తరగతి, అల్పస్థాయి ఆదాయ వర్గాల స్థితిగతులు దెబ్బతిన్నాయి. ఇటువంటి ప్రమాదకర పరిస్థితులలో వ్యక్తికి, కుటుంబానికి అండగా, చేయూతనిచ్చి, మానసిక ధైర్యాన్ని 'పొదుపు' కల్పిస్తుంది.

సాధారణ స్థితులలో 'పొదుపు'వల్ల ఎలాంటి ప్రయోజనం కలుగకపోయినా అత్యవసర స్థితులలో 'పొదుపు' వల్ల కలిగే ప్రయోజనం అనంతం.

కోవటం ఎలా?

ఎడారి ప్రయాణంతో వ్యక్తులకు దాహం తీర్చటంలో ఒయాసిస్‌ల వలె, ఆర్థిక మాంద్యం సంభవించినప్పుడు, అనుకోని అనారోగ్య స్థితిగతు లలో, ప్రయాణాలలో రక్షణకవచంగా పొదుపు ఆదుకొంటుంది. పొదుపు, ఎలా, ఎంత మొత్తంలో, ఏ రూపంలో చేయాలి?

'పొదుపు'కు కావలసిన '3' ముఖ్యాంశాలు

ఎ) పొదుపు మొత్తం సంరక్షణ (Safety)

బి) 'పొదుపు' చేసిన సొమ్ముకు 'ద్రవ్యత్వము (Return)

సి) పొదుపునకు తగిన ప్రతిఫలం (రాబడి) అంటారు.

ఎవరైనా, పొదుపు చేసేటప్పుడు ప్రధానంగా పై మూడు విషయాలను దృష్టిలో ఉంచుకొని తగిన 'స్కీమ్'లతో పొదుపు చేయాలి.

'పొదుపు'ను ఎలా సంరక్షించుకోవాలి, ఎలాంటి పథకాలలో మదుపు చేయాలి అంటే మనం చేసే 'పొదుపు'కు ఎలాంటి నష్టమూ కలగని పథకాలు ఎంచుకోవాలి. ప్రభుత్వం జారీ చేసే బాండ్లు, బ్యాంకులలో 'ఫిక్స్‌డ్ డిపాజిట్లు' వంటివాటిని చాలావరకు ఎలాంటి నష్ట భయం లేనివిగా పరిగణించవచ్చు.

'అధిక వడ్డీల' ఆకర్షణలతో ప్రైవేటు వ్యక్తులు, సంస్థలలో పొదుపు చేయటం అవివేకం. ఆకర్షణీయమైన లాభాలు, రాయితీల ద్వారా వేగ వంతంగా రాబడులు వస్తాయి అనే 'వాణిజ్య ప్రకటన'లు చూసి 'అత్యాశ'కు పోతే మిగిలేది దుఃఖమే.

మనం పొదుపుచేసే సొమ్ము తక్షణం ద్రవ్యంగా మార్చుకోగలిగే సదుపాయం ఉండాలి. బంగారానికి ద్రవ్యత్వం ఎక్కువ. స్థిరమైన స్థలాలు, ఇండ్లుపై పెట్టుబడులు తక్కువ ద్రవ్యత్వం కలిగి ఉంటాయి.

బ్యాంకులలో 'పొదుపు'ను వెంటనే మనం ద్రవ్యంగా మార్చు కోగలుగుతాం.

మరి పొదుపుపై వడ్డీ లేదా రాబడులను అనేక అంశాలు నిర్ణయిస్తాయి. పొదుపు ఖాతాలపై బ్యాంకు చాలా తక్కువ వడ్డీ చెల్లిస్తుంది. షేర్లు, డిబెంచర్లలోకి పొదుపు మరలించటంవల్ల అధిక లాభాలు స్వల్ప కాలంలో కలుగుతాయి. కానీ, దానికి నష్ట సంసిద్ధత కలిగుండాలి.

పెట్టుబడులు - నష్ట సంసిద్ధత

ఎలాంటి పెట్టుబడులైనా కొంతమేరకు నష్టభయం ఉంటుంది. రాబడులకు, నష్టాలకు మధ్య ప్రత్యక్ష సంబంధముంటుంది. ఎంత తెగింపుతో ముందుకు సాగితే, అంతగా రాబడులు సాధ్యమవుతాయి. నష్టాలు, లాభాలు ఒకే నాణానికి రెండు ముఖాలు. ఏ వ్యాపారంలోనైనా కొంతకాలం లాభాలు ఆర్జించగలుగుతారు. కొంతకాలం నష్టాలలో సాగుతుంది. లాభనష్టాలు ఎగసిపడే సముద్రపు కెరటాలు లేదా ఆటుపోట్లు. దానికి భయపడి తీరంలోనే నౌకలను నిల్పటంవల్ల ప్రయాణం ముందుకు సాగదు. ఆటుపోట్లను తట్టుకొని ముందుకు సాగితేనే, చేరవలసిన గమ్యం సాధ్యమౌతుంది.

కొన్నిసార్లు ప్రాథమిక స్థాయిలోని పెట్టుబడులు కూడా తిరిగి రాని స్థితి వ్యాపారంలో అతి సహజం. లాభాపేక్షతో ముందుకు సాగాలి అనుకొంటే అన్ని వేళల్లో అది సాధ్యంకాదు. గాలివాటు లాభాలు, నష్టాలు పెట్టుబడులకు కలుగు తాయి. స్పెక్యులేషన్ / ముందుగా ఊహించి తీసుకొనే నిర్ణయాలు కొన్ని సార్లు మంచి లాభాలకు కారణం అవుతాయి. మరికొన్నిసార్లు నష్టాలను మిగులిస్తాయి. కనుక, వ్యవస్థాపకుడు లాభనష్టాలను ముందుగా విశ్లేషించుకొని, తగిన ప్రణాళిక ద్వారా, క్రమశిక్షణతో సాగితే, కొంతమేరకు విజయం అందుకోగలగవచ్చు.

నష్టాలను ముందుగా అంచనా వేయకుండా, గుడ్డిగా ఎలాంటి పథకాలలో పెట్టుబడులను పెట్టరాదు. ఏదైనా ఒక స్కీమ్‌లో పెట్టుబడిని పెట్టే ముందు, ఆ స్కీమ పూర్వాపరాలు, దాని నిర్వహణ తీరుతెన్నులు, దాని ఆర్జనా శక్తి సామర్థ్యాలు తదితర అనేక ఆర్థిక అంశాలను పరిశీలించిన తదుపరి పెట్టుబడులు పెట్టాలి.

తెలివితో, పరిశీలన, విశ్లేషణలతో, స్కీమ్స్ పని తీరులను తెలుసుకొని, భవిష్యత్‌లో రాబోయే మార్పులను అంచనావేస్తూ, దశలవారీగా, తెలివిగా పెట్టుబడులను పెట్టాలి. **(సశేషం)**

గీత సాహి

ప్రతిభ అంటే సృజన. అప్పటికప్పుడే వికసించే తేజం. అదొక ప్రభ, వన్నె, శోభ, మెరుపు, ప్రజ్ఞ కూడా. వీటన్నింటినీ పేరులో, తీరులోనూ నిండి ఉన్న భారతీయ వనితారత్నం ప్రొతివా బోస్. మనదైన పరిభాషలో ప్రతిభా బోస్. ఎవరీమె? సంగీత నిధి. సాహిత్య పెన్నిధి. ఎక్కడివారు? బెంగాలీ. ఎంత వయసు? అక్షరాలా 91 సంవత్సరాలు. ఏ విధంగా సుప్రసిద్ధులు? అనేక విధాలుగా. దేశ స్వాతంత్ర్య సాధనకు 32 ఏళ్ల ముందు ఉదయించారు. స్వాతంత్ర్యం అనంతరం 59 సంవత్సరాలకు అస్తమించారు. తమ జీవిత కాలంలో ఎన్నెన్నో విశేషాల పరంపరలు. ఎంత బాగా రాశారో అంత చక్కగా పాడేవారు. అంతే శ్రద్ధా సక్తులతో పుస్తకాలు చదువుతుండేవారు. రచనా వ్యాసంగం, మృదుమధుర ఆలాపనం, నిత్య నిరంతర పఠనం...ఆమె దీర్ఘాయువు రహస్యాలేమో...! ఎప్పుడూ పనిలోనే. పనితోనే తనకు విక్రాంతి విశ్రాంతి!

ప్రతిభ స్వరపటిమ 'విశ్వకవి' రవీంద్రనాథ్ టాగూర్ ప్రత్యేక ప్రశంస అందుకుంది. ఒకసారి కాదు...అనేకసార్లు. ఆ ప్రజ్ఞాశాలి రచించిన పుస్తకాలు అన్నీ ఇన్నీ కావు. రెండువందలకు పైనే. తన నవలలు చలనచిత్రాలుగా నిర్మితమై వేలాది ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నాయి. ఆ సినిమాలు సంఖ్యాపరంగా ఎన్నో మరెన్నో. ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా అందుకున్న పురస్కారాలైతే లెక్కకు అందనన్ని. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తా విశ్వవిద్యాలయం ప్రతిభ బోస్‌కు కైమోద్పులు అందిం చింది. స్వభాష బెంగాలీకి ఆ మహిళామణి చేసిన సేవలను వేనోళ్ల ప్రస్తుతించింది. సాహిత్యపరంగా సమున్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు సువర్ణ పతకాన్ని అశేష విశేషంగా రూపొందించి బహూక రించింది. ఆ సముదాత్త పురస్కారానికి ఎంత గొప్ప పేరు పెట్టారో తెలుసా? జగన్మోహినిలా, సారస్వత రంగాన 'భువన మోహిని'.

విశ్వ కళాక్షేత్రంలో విజ్ఞానం నిండించిన
ప్రతి ఒక్కరి గుండెలోనూ బంగారం పండించిన
జగతి ప్రగతి మార్గాన జైత్రయాత్ర సాగించిన
ప్రజా హృదయ మందిరాన నవభేరీ మోగించిన

సృజనకారిణిగా అందరూ ఆమెను సంభావిం చారు.

వికసించిన అరవిందం మకరందాన్ని విరజిమ్ము తుందని /వెలిగించిన కళాజ్యోతి ఆనందాన్ని సర్వత్రా విస్తరిస్తుందని/హృదయం పులకించి,ఉదయాన్ని తిలకించి నవచేతన వీణపైన జయగీతిక పలికిస్తుం దని..అంటూ ఆ కవయిత్రికి అక్షరాభిషేకం నిర్వహిం చింది యూనివర్సిటీ. ఎంత విఖ్యాత విద్యాలయం అది? ఏనాడో ఏర్పాటైల ఇప్పటికీ జేగియమాన మవుతూనే వస్తోంది. ఆ వ్యవస్థ వయసు ఎంతో తెలుసా? 160 ఏళ్లకు మరో ఆరేళ్లపైనే. అంతటి మహనీయత కలిగిన సంస్థ దేశంలో మరేది కని పించదు. రవీంద్ర కవీంద్రుల వారూ దానితో ప్రగాఢ బంధం ఉన్నవారే. అదే మాదిరిగా, మరో పుర స్కారం సయితం ప్రతిభా బసును ఏరికోరి వరిం చింది. అది ఆనంద బహూ కృతి. బెంగాలీ సాహిత స్రష్టలకు అందించే మహో న్నత కానుక రూపం. వీటితో ఆమె ఖండాంతర వ్యాప్తి పొందింది. ప్రపంచ సాహితీ రంగమంతటా పేరు మారుమోగింది. అభిమాన కోటి నుంచి జేజేలు అందుకుంది.

ప్రతిభది ఒక కుగ్రామానికి చెందిన సాధారణ కుటుంబం. తల్లిదండ్రులు సరాజుబాల,అశుతోష్. చిన్నప్పుడు ఈమెను ముద్దుగా 'రాణూ' అని పిలిచేవారు. సంగీతం పట్ల ఎనలేని ప్రేమ. కేవలం 12 ఏళ్ల వయసులోనే తొలి పాట రికార్డ్‌గా వెలువడింది. అది 1927వ సంవత్సరం. అదే మొదలుగా ఎన్నో వసంత పర్యంతం ఆమె పాడుతూనే ఉ న్నారు. రోజూ కార్యక్రమాలు ఉండేవి. ఒక్కొక్కసారి వరుస వెంబడి ప్రయాణాలు చేసి మరీ పాడాల్సి వచ్చేది. 'ఏ పాటైనా ఎలా ఉ ండాలి (సంగీత పరంగా)?' అని ఒకనాడు ఒకరు అడిగిన ప్రశ్నకు ప్రతిభ సమాధానాన్ని వచన రూపకంగా భావించి చూస్తే ఇదిగో అచ్చం ఇలాగే ఉంటుంది.

సంగీతం సాహిత్యం... రెండూ రెండే!
పరమార్థం మాత్రం ఒక్కటే... మదిని
కదిలించడం
అంతటికి మూలం, కీలకము మాటే కదా
మాటలో పాట ఉంటుంది
పాటలోను తీపిదనాల మాట దాగుంటుంది
అక్షరాల్ని పొందుపరిచి
మనం మాట్లాడుతుంటే... రాస్తుంటే
పాడినట్లే ఉండాలి.. వీణానాదంలా వినిపించాలి
దివ్వెల వెలుగైనా,మువ్వల రవళి అయినా
మాట,పాట... ఈ రెండే..
ఆహ్లాదం వీటివెంటే...
కలం, గళం జత కూడినప్పుడే
సమాజ హితం మనోగత ఆనందం
సాదిద్దాం పదిలం చేసుకుందాం.

మనకు జాతీయ గీతాన్ని అందించి రవీంద్ర నాథ్ టాగూర్ సంగీత ఆరాధనలో అగ్రగణ్యులు. గానమంటే అత్యంత అనురక్తి. ప్రధానంగా జానపద గేయాలను ఎంతగానో ఇష్టపడేవారు. దీటులేని శ్రోత మాత్రమే కాదు. సాటిరాని గాయకుడు కూడ. అంతెందుకు? మనదైన రసరమ్యమైన రవీంద్రుని సంగీతానికి కర్త కర్మ క్రియ తానే. అంతటి ఆయనే ప్రతిభా బసు పాటలను మరింతగా ఆరాధించారు. ఆమె సాక్షాత్ ఉస్తాద్ గుల్ మొహ్మద్‌ఖాన్ శిష్యురాలు. ఆయన శతాధిక వసంతాలు జీవించారు. తమ దేశాధిపతి నుంచి 'ప్రైడ్ ఆఫ్ ఫర్‌ఫార్మెన్స్' అవార్డు అందుకున్నారు. గురువుకు తగిన శిష్యురాలైన ప్రతిభలోని సృజనాత్మకత రవీంద్రుల వారిని మురిపిం చింది. తాను రచించిన

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

తీ 'ప్రతిభ'

గీతికలను వినిపించి ఆమెతో పాడించుకున్న సందర్భాలు అసంఖ్యాకం. ముఖ్యంగా గేయం ఎత్తుగడ, ముగింపు వేళ ఆ స్వర లహరి, గళవిన్యాసం ఆపాత మధురమని పలుమార్లు అన్నారాయన.

కొంతకాలానికి ప్రతిభ మనసు సాహిత్య వైపు పూర్తిగా మళ్లింది. 1940లో వెలువడిన మోనోలీన ఆమె మొట్టమొదటి నవల. దానికి చదువరుల ఆదరణ అపారంగా లభించింది. ఉజ్వల ఉద్ధార, యాత్రా దశదిన, వివాహిత , ...మరెన్నో గ్రంథాలు వెలయించారు. కథానికలు, వ్యాసాలు,విశ్లేషణలు, గేయాలు, పద్యభాగాలు, రూపకాలు...ఇలా పలు ప్రక్రియల్లో ప్రతిభా సామర్థ్యాలు కనబరిచారామె. ఏది రాసిన,ప్రజాప్రయోజన పరిరక్షణకే ప్రాధాన్య మిచ్చారు. అర్థభరిత పదాలతో,సునిశిత వ్యాఖ్యలతో, ప్రయోగ చాతురితో పాఠకలోకాన్ని అలరించారు. ఆమె రచనల సత్వర ప్రచురణకు ఎంతో మంది పోటీ పడేవారు. విమర్శకుల ప్రశంసలనీ కైవసం చేసుకున్న సాహితీవేత్తగా ఆమె ప్రత్యేకత సాధించారు.

పుస్తకాలకు పెట్టిన పేర్లే ఆమె ప్రశస్తిని చాటి చెబుతాయి. శ్రేష్టగల్ప, గల్ప సమగ్ర, సముద్ర హృదయ, దస్తి ఉపన్యాస్ వంటివి అందుకు కొన్ని ఉదాహరణలు. ప్రతభా బోసు శతజయంతి మహోత్సవాలు మహోత్సవంగా జరిగాయి. భర్త బుద్ధదేవ్ బసు సైతం విఖ్యాత రచయిత. అక్కడి నుంచే ఉత్సాహ ప్రోత్సాహాలు ఆ నారీమణికి పుష్కలంగా లభించాయి. స్వస్థలమైన విక్రంపూర్ వాతావరణం తన అభిరుచికి వన్నెదిద్దింది. ఆ సారస్వత మూర్తి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నారా! అన్నట్టు కూతుళ్లిద్దరు (మీనాక్షి, దమయంతి) రాణించారు. 'మీరు రాసిన వాటిలో మీకు బాగా నచ్చినవేవి? అని పత్రికల వారు అడిగితే, 'ఒక జాబితా ఉంది నా దగ్గర' అనేవారామె నవ్వుతూ. తరచి తరచి అడిగినప్పుడు-విశేషించి అగ్నితుషార్, నిరుపమర్ చోక్ వంటి పేర్లు చెప్పేవారు. ఏ సభలో ప్రసంగించినా సాహిత్య సంగీతాల బంధాన్ని విపులీకరించే వారు విషాద వినోదాల సమ్మిళతమే జీవితం. 'గుండెలు పిండు బాధనొక గుప్పిటపట్టి, హృదంతరంబులో/మండు దావాగ్ని చిర్నగవు మాటున దాచి,పరార్థమే భవత్/పాండితి/ కిన్ ఫలం బనెడి భావముతో రసభాండముల్ కళా/ ఖండములన్ మోర్చుము యుగాల మొగాలు జిగేలు జిగేలు మనన్' అని కదా కవి భావన! తనదైన భావం, భాష, శైలి కలగలిపి ప్రతిభా బోసు పాడిన పాటలు కానీ, చేసిన రచనలు కానీ కలకాలం నిలిచేవి..వెలుగులను మిగి ల్చేవి. మాటను పాటను సమరసంగా నడిపిన ఆ పడతి.. సృజనశీలతను ఆవరించిన కళాజ్యోతి. ★

సేవాభారతి - తెలంగాణ 'సుపోషణ' శిక్షణ కార్యక్రమం

రక్తహీనత (ఎనీమియా) మన భారతావనిలో ముఖ్యంగా బాలికలు, యువతరాలను పట్టి పీడిస్తున్న వ్యాధి. యువతుల్లో, కిశోర బాలికల్లో యాభై శాతానికి పైగా రక్తహీనత కోరల్లో చిక్కుకుని వయస్సుకు తగిన శారీరక, మానసిక సామర్థ్యం లేక చదువుల్లో వెనుకబడి, త్వరగా అనారోగ్యానికి గురవుతున్నారు. రక్తహీనత తీవ్రతను గుర్తించి

2018లో కేంద్ర ప్రభుత్వం 'ఎనీమియా ముక్త భారత్'ను ప్రకటించింది. రక్తహీనతను వైద్య పరీక్షల ద్వారా గుర్తించి వైద్యచికిత్సతోపాటు సరైన పోషకాహారం అందించి ఈ వ్యాధిని అరికట్టవచ్చు.

రాష్ట్రీయ సేవాభారతి దేశం అంతటా 'సుపోషణ' పేరుతో ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టి, వివిధ రాష్ట్రాలలోని సేవాభారతి సంస్థల ద్వారా అమలు చేస్తున్నది. తెలంగాణలో సుపోషణను పైలట్ ప్రాజెక్ట్‌గా స్వీకరించి డా॥ పృథు, డా॥ గోమతి సహకారంతో 279 మంది బాలికలకు వైద్య పరీక్షల అనంతరం చికిత్స, పౌష్టికాహారం అందించి ఆశా జనకమైన మార్పును సాధించింది. విజయం వంత మైన సుపోషణ ప్రాజెక్టును విస్తరించాలని సంక ల్పించి ఈసిఐఎల్ వారి సిఎస్ఆర్ ఆర్థిక సహ కారంతో బీబీనగర్‌లోని ఎయిమ్స్ వారి సాంకేతిక వైద్య సహకారంతో ఎంపిక చేసిన 50 బస్తీల్లోని వెయ్యిమంది బాలికలను రక్తహీనత బారి నుండి విముక్తి చేయడానికి 150మంది కార్యకర్తలకు రక్తహీనతను గుర్తించే విధాననంలో సెప్టెంబర్ 7న శిక్షణను ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, ఈసిఐఎల్ జీఎమ్- హెచ్ఆర్ మాల్వియా, మునికృష్ణ, సేవాభారతి తెలంగాణ ప్రాంత కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సహ కార్యదర్శి జయప్రద, కార్యవర్గ సభ్యులు పి.బాలేంద్ర సుపోషణ ఇన్‌చార్జ్ అనురాధ, క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, రాజేంద్ర పాల్గొన్నారు. ★

అఫ్జల్‌ఖాన్‌ను చంపిన ఆయుధం స్వదేశానికి

బీజాపూర్ సుల్తాన్ల సైన్యాధికారి అఫ్జల్‌ఖాన్ వధ గాథ వింటే చాలా సంగతులు స్ఫురిస్తాయి. అక్కడ ముల్లును ముల్లుతోనే తీయాలన్న వ్యూహాన్ని ఛత్రపతి శివాజీ మహారాజ్ అనుసరించడంలో ఎంతో వాస్తవికత ఉందని అనిపిస్తుంది. తనని వెన్నుపోటు పొడవాలనుకున్న వాడిని శివాజీ ముందు తానే కడతేర్చాడు. అందుకు ఉపయోగించిన ఆయుధం పేరే వాఘ్‌నాఖ్ (పులిగోళ్లు). శతాబ్దాలుగా ఇంగ్లండ్‌లో ఉండి పోయిన ఆ ఆయుధం ఇప్పుడు భారతదేశానికి రాబోతోంది. విచ్చిన పులిపంజాను గుర్తుకు తెచ్చే ఇనుప వాఘ్‌నాఖ్‌తోనే శివాజీ 1659లో అఫ్జల్‌ఖాన్‌ని అతని శిబిరంలోనే చంపాడు. ప్రస్తుతం ఇంగ్లండ్‌లోని విక్టోరియా అండ్ అల్బర్ట్ పురావస్తు ప్రదర్శనశాలలో ఈ ఆయుధం ఉంది. బహుశా వచ్చే నెలలో మహారాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సుధీర్ ముంగంటివార్ ఆ దేశం వెళ్లి, ఆ ఆయుధాన్ని స్వదేశానికి చేర్చే విషయమై అవగాహన ఒప్పందం మీద సంతకం చేస్తారు.

ఈ ఆయుధం మీద అంత మోజు ఎందుకు వచ్చిందో తెలియదు కానీ, ఈస్టిండియా కంపెనీ అధికారి జేమ్స్ గ్రాంట్ డఫ్ దానిని తనతో ఇంగ్లండ్ పట్టుకుపోయాడు. ఇతడు 19 శతాబ్దం ఆరంభంలో సతారాలో బ్రిటిష్ ఏజెంట్‌గా పనిచేశాడు. ఇప్పుడు ఆయన వారసులు పెద్ద మనసు చేసుకుని ఆ ఆయుధాన్ని ఆ పురావస్తు ప్రదర్శనశాలకు బహూకరించారు. ఆ ఆయుధాన్ని ముంబై తీసుకువచ్చి ఛత్రపతి శివాజీ వస్తు సంగ్రహాలయంలో ఉంచుతారు (గతంలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం). వాఘ్‌నాఖ్‌ను భారత్‌కు తీసుకురావాలని చిరకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా, ముంగంటివార్ మంత్రి అయిన తరువాత ఆ ప్రయత్నాలు వేగవంత మయ్యాయి. ఇంగ్లిష్ పాలకులు ఇష్టారీతిన ఈ దేశం నుంచి కళాఖండాలు, చారిత్రక ప్రాధాన్యం ఉన్న వస్తువులు తమ వెంట వాళ్ల దేశానికి తీసుకు పోయిన సంగతి తెలిసిందే. అందులో కోహినూర్ వజ్రం వంటి ఎన్నో విలువైనవి ఉన్నాయి. అన్నట్టు, జగదాంబ కరవాలం అని పిలిచే శివాజీ ఖడ్గం కూడా ఇంగ్లండ్‌లోనే ఉంది. దానిని కూడా ఇక్కడికి తేవాలన్న ప్రయ త్నాలు జరుగుతు న్నాయి. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే శివాజీ ఆ కరవాలాన్ని ధరించేవారు. ★

నిత్యజీవితంలో హాస్యాన్ని వెతుకు, లేకుంటే

'నిత్యజీవితంలో హాస్యాన్ని చూసేందుకు ప్రయత్నించు. కనిపించకపోతే నీవే సృష్టించు'... టైమ్స్ ఆఫ్ ఇండియా కార్టూనిస్టు సందీప్ కలసిన ప్పుడు ప్రఖ్యాత రాజకీయ వ్యంగ్య చిత్రకారుడు అజిత్ నైనన్ ఇచ్చిన సలహా ఇది. ఇదే కదా కార్టూనిస్ట్ పని. అందుకే ఆయనను గొప్ప రాజకీయ వ్యంగ్య చిత్రకారుడిగా దేశం మన్నించింది. ఎమర్జెన్సీ మీద అద్భుతమైన వ్యంగ్యచిత్రాలు వేసిన అబూ అబ్రహాం అజిత్‌కు సమీప బంధువే. ఈ ప్రముఖ రాజకీయ వ్యంగ్య చిత్రకారుడు అజిత్ పుట్టింది హైదరాబాద్‌లోనే. ఈ సెప్టెంబర్ 8న కన్ను మూశారు. ఆయన అత్యవసర పరిస్థితి నాటి చీకటిని కూడా చూశారు. ఆ కాలంలో ఆయన వేసిన కార్టూన్లు కూడా సెన్సార్ అయినాయి.

ఇండియా టుడేలో చేరమని అడిగినప్పుడు ఆయన వాస్తవం చెప్పేశారు. అది దేశంలో మారి పోతున్న రాజకీయ వాతావరణానికి అద్దం పట్టేదే. ఇప్పటి రాజకీయ వాతావరణంలో బోలెడంత హాస్యం ఉంది. దానితో పాటు కావలసినంత రిస్క్ కూడా ఉంది అన్నారట. జనతా పార్టీ అధికారంలో ఉండగా ఆయన ఆ సంస్థలో చేరారు. తొలిపేజీలో కింద ఎడమ భాగంలో ఉండే పాకెట్ కార్టూన్ వేసేవారు. ఆయన జీవితకాలంలో మొత్తం పదిమంది ప్రధాన మంత్రులను చూశారు. అందులో ఆయనకి ఇష్టమైన ముఖం పీవీ నరసింహారావుది కావడం విశేషం.

అజిత్ తన పని తను చేసుకుంటూనే ఎదుటి వారు చెప్పేదీ వింటూ ఉండేవారు. చెవి అటు ఒగ్గినా, చేతిలో ఉన్న పెన్ను లేదా పెన్సిల్ అలవోకగా కదులుతూ ఉండేది. కొద్దిసేపు మాట్లాడిన తరువాత నిష్క్రమించడానికి లేస్తే అజిత్ వారి చేతిలో ఒక కాగితం ఉంచేవారు. అది వారి కొంటెబొమ్మ (కారికేచర్) కావచ్చు. లేదా అంతవరకు జరిగిన సంభాషణ మీద ఒక వ్యంగ్య చిత్రమైనా కావచ్చు. అంటే అజిత్ కార్టూనింగ్‌ని, ఆ కళని శ్వాసించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఇండియా టుడే లేదా ఔట్‌లుక్ వంటి పెద్ద పత్రికలలో చేరిన తరువాతే ఆయన ఎదగలేదు. విద్యార్థి దశ నుంచి నిరంతరం కార్టూనింగ్ కళను అభ్యసిస్తూనే ఎదిగారు. మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో చదువుకుంటున్నప్పుడు సహ విద్యార్థులంతా ఆయనను సినిమాలకూ షికార్లకూ తీసుకుపోయే వారు. అందులో గొప్ప స్వార్థం ఉంది. హోటల్‌కి వెళితే మొదట అజిత్ కొన్ని కార్టూన్లు వేసి తక్కువ ధరకు అక్కడికక్కడే వాటిని అమ్మేవారు. వచ్చిన

మీరెటువైపు?

అక్కడ జీ20 సమావేశాల సందోహంలో కాస్త ప్రాచుర్యం తగ్గింది కానీ, లేకుంటే ఈ వార్త కూడా తక్కువదేమీ కాదు. మొత్తం జాతి ముందు ఒక ప్రశ్నను నిలిపే ఘటన. పౌరులారా! మీరు ఎటు వైపు? అన్న కీలక ప్రశ్న కూడా. టుబి ఆర్ నాట్‌టుబి అన్నంత పెద్ద మీమాంస ఇందులో ఉంది మరి! కన్యాశుల్కంలోనే పబ్లీకున ఏమిటీ సరసం? అని నిలదీసిన సన్నివేశం కూడా ఉంది.

సెప్టెంబర్ రెండోవారంలో ఒకరోజు. ఢిల్లీ మెట్రోలో కిక్కిరిసిన ఆ బోగీలో ఒక పెద్దావిడ ఆ ఇద్దరి మీద భగ్గుమంది. ఎందుకంటే– ఒక జంట (పెళ్లి అయిన జంటో కాదో, పెళ్లి చేసుకోబోతున్న జంటో వివరాలు పేర్కొనలేదు) సర్వం మరచి, ఒకరి చేతులు ఒకరు నలుపు కోవడం... అది చాలదన్నట్టు బుగ్గలు గిల్లుకోవడం చేస్తున్నారు. ఓ పెద్దావిడకి చిర్రెత్తుకొచ్చింది.

ఇది మీ ఇల్లేమీ కాదని గుర్తు చేశారు. దీనికి

నీవే సృష్టించు..!

డబ్బుతోనే బిల్లు చెల్లించేవారు. ఆయనని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయడంలోనూ కార్టూనింగ్ ఉంది. మా మీద శరవేగంగా స్కెచ్‌లు వేసి వెళ్లమన్నారు వాళ్లు. అజిత్ కార్టూన్లలో ఇన్‌స్పెక్టర్ మూచూవాలా అంటే జనానికి చాలా ఇష్టం. ఆయన టార్జెట్ అనే పిల్లల పత్రికలో పనిచేసినప్పుడు దీనిని సృష్టించారు. వాల్రస్ అనే నీటి జంతువు మీసాల్లాంటి వాటితో ఆ చిత్రం ఉంటుంది. ఇతడితోపాటు అదనంగా పూచ్ అనే కుక్క కూడా వినోదం పంచడం భాగస్వామిగా ఉండేది. నాయకుల ముఖాలలో కూడా కొన్ని జంతువుల పోలికలను తెచ్చే అలవాటు ఆయనకుంచెకు ఉండేది. ఒకసారి అజిత్ నాటి బీజేపీ నాయకుడు జస్వంత్ సింగ్‌ను కార్టూనించారు. జస్వంత్ ఒంటె మీద వెళుతూ ఉంటారు అందులో. సింగ్ ముఖం, ఒంటె ముఖం ఒక్కలాగే ఉంటాయి. ఆ రెండు ముఖాలు రాజస్థాన్ అస్తిత్వాలే. అజిత్ ఆత్మకు సద్గతులు కలగాలని ఆశిద్దాం. ★

కొందరు, పెద్దావిడే గాని, భలే చెప్పింది అనుకున్నారు. ఇంకొందరికి ఆ పబ్లీకు ప్రణయం ఆనందాన్ని ఇచ్చింది. అందుకే అందులో తప్పేముందని వాదించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ వలెనే ఎదుటివారి మీద ప్రేమని బహిరంగ ప్రదేశాలలో కూడా వ్యక్తం చేసే హక్కు ఉంది కదా! ఆ మాత్రం లోకజ్ఞానం లేకుంటే ఎలా అని వెంటనే హక్కుల పంచాంగం విప్పారు. సరే, ఇంతకీ ఇందులో మీరెటువైపు? పెద్దావిడ వైపా? ఇలాంటి హక్కుల ప్రవక్తల వైపా? ★

అపచారం.. అపచారం

కేరళలో ఏం జరిగినా అహో అనిపించేటట్టే ఉంటుంది. నీవు హిందువుల దేవుడిని దర్శించదలచుకుంటే, ఇక ప్రభువు సేవలకి స్వస్తి పలుకవలసిందే అని చెప్పింది అక్కడి చర్చి. శబరిమలై వెళ్లి అయ్యప్పను దర్శించుకోవాలని అనుకుంటున్నాను అని తిరువనంతపురంలో పనిచేసే రెవరెండ్ డాక్టర్ మనోజ్ కేజీ ఒక ప్రకటన ఇచ్చాడు. అంతే, ఇక మీరు మా దేవుడి అర్చనా కార్యక్రమాలు చేయడానికి వీలులేదు అంటూ అందుకు సంబంధించిన యావత్తు దస్త్రాన్ని వెనక్కి తీసేసుకుంది చెన్నైలో ఉండే ఆంగ్లికన్ చర్చ్ ఆర్చిడైకోసిస్. ఈ క్రైస్తవ మతగురువు, అందునా ఐదు పదుల వయసు వాడు, ఈయనేమిటి, చాదస్తం మరింత ముదరబెట్టుకోవలసింది పోయి, మౌఢ్యం ప్రదర్శించవలసింది పోయి శబరిమలై దర్శనం అంటాడేమిటి అనుకుంటున్నారు అంతా. నా మతం, దాని విశ్వాసాలను విడిచిపెట్టకుండానే, ఇతర మతాల సారాన్ని కూడా తెలుసుకోవాలని ఉంది, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను అంటున్నాడు డాక్టర్ మనోజ్. సెప్టెంబర్ 20న ఈయన శబరిమలై ప్రయాణం పెట్టుకున్నాడు. అందుకు కావలసిన తతంగం కూడా పూర్తి చేసుకున్నాడు. ఒక స్థానిక హిందూ దేవాలయంలో 'దీక్ష' స్వీకరించాడు. దానిలో భాగంగా వారు ఇచ్చిన ఒక రుద్రాక్షమాలని కూడా మెడలో వేసుకున్నాడు.

డాక్టర్ మనోజ్ పూర్వాశ్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. 2010లో ఆధ్యాత్మిక చింతన వైపు వచ్చాడు. 2015లో ఉద్యోగాన్ని వీడి పూర్తి సమయం ఆధ్యాత్మిక వేత్తగా మారిపోయాడు. 2022లోనే ఆయనకి పురోహితుడి హోదా కూడా ఇచ్చారు. కానీ తాను ఏ చర్చికి కూడా పరిమితం కాబోననీ, ఆధ్యాత్మిక చింతన లోతులను స్వేచ్ఛగా అన్వేషిస్తాననీ, శ్రామికులూ ప్రజల మధ్యనే ఉంటాననీ ప్రకటించాడు. దీనికి పరాకాష్ట శబరిమలై యాత్ర. దీనితోనే ఆంగ్లికన్ చర్చి భగ్గుమంది. క్రమశిక్షణా చర్యలలో భాగంగా అర్చకత్వ హోదాకు సంబంధించిన అనుమతులన్నీ తొలగించింది. ★

మోసాల పోషకుడు దిగ్గీరాజా

అబద్ధాలు కుమ్మరిస్తేనో, దొంగ లెక్కలు చెబితేనో బీజేపీ ఓడిపోతుందా? లేదా గెలుస్తుందా? కానీ రాహుల్ గాంధీ రాజకీయ గురువు దిగ్విజయ్‌సింగ్ ఆ రెండింటితో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని అందలం ఎక్కించవచ్చునని గట్టిగా నమ్ముతున్నట్టే కనిపిస్తున్నది. దిగ్గీరాజా అని అంతా క్లుప్తంగా పిలిచే ఈ దిగ్విజయ్‌సింగ్ వివాదాల పుట్ట. అసమర్థ నాయకుడు. కానీ ఒక సమర్థ గురువు. ఇదెలా చెప్పగలం! చెప్పవచ్చు. ప్రియశిష్యుడు రాహుల్‌కి అంతర్జాతీయ స్థాయిలో అబద్ధాలు ఆడడం, దుష్ప్రచారం చేయడం ఎంత బాగా నేర్పాడు మరి!

త్వరలోనే మధ్యప్రదేశ్ శాసనసభకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ మెజారిటీ సాధిస్తుంది, కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుంది, సునామీ సృష్టిస్తుంది అంటూ ఒక జాతీయ స్థాయి న్యూస్ చానెల్ చేసినట్టు చెప్పే సర్వే ఒకటి సామాజిక మాధ్యమాలలో హఠాత్తుగా దర్శనమిచ్చింది. అది ఆ రాష్ట్ర ప్రజలనే కాదు, సదరు న్యూస్ చానెల్ సిబ్బందినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సర్వే తామెప్పుడు చేశామో వాళ్లకీ కొద్దిసేపు అంతుపట్టలేదు. కానీ అంతా ఆ చానెల్ వ్యవహారమే. సిబ్బంది, వాళ్ల పేర్లు, జర్నలిస్టులు అంతా ఆ చానెల్ వారే. కాస్త ఆలోచించాక విషయం తేలిపోయింది. దిగ్గీరాజా, ఈయన తోడు దొంగ, ఆ రాష్ట్ర కాంగ్రెస్ మీడియా విభాగం అధిపతి కేకే మిశ్రా ఆ సర్వేను సామాజిక మాధ్యమాలలో వదిలిపెట్టారు. ఇంతకీ అది గడచిన శాసనసభ ఎన్నికల కోసం చేసిన సర్వేనే. దానినే దిగ్గీరాజా దర్జాగా తాజా సర్వేలా ముస్తాబు చేసి దేశం మీదకి వదిలిపెట్టేశారు. కానీ చానెల్ వాళ్లకి కాస్త కోపం వచ్చింది. ఈ దొంగల మీద, దొంగ సర్వే మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకి ఫిర్యాదు చేశారు. దాంతో మిశ్రా ఠక్కున దీనిని సామాజిక మాధ్యమాలని తిరుగు టపాలో వెనక్కి తీసేసుకున్నారు. శతాధిక వర్షాల పార్టీకి ఎలాంటి దరిద్రం పట్టిందో కదా! ★

కథ

ఇంటి



చాలా దూరం నడిచి వచ్చేసింది వైశాలి. వాకింగ్‌కని బయలుదేరి నెమ్మదిగా నడుస్తూ నడుస్తూ అరగంటపైనే అయింది. నెమ్మదిగా మొదలైన కాలు నొప్పి తెలుస్తోంది. పది బారల దూరంలో చిన్న పార్క్ కనిపించి నెమ్మదిగా అటు నడిచింది. నడక వేగం తగ్గింది. అక్కడ పార్క్ లో పిల్లలు, కాస్త దూరంలో వారి వారి తల్లులు చాలామందే ఉన్నారు.

ఏడున్నర దాటినా ఇంకా సూర్యుడస్తమించలేదు. అయినా ఎండలో వేడి లేదు.

అందరికీ కాస్త దూరంగా సిమెంటు బెంచీ చూసుకుని కూచుంది. మనసులో ఎంత అణుచుకున్నా దుఃఖం పొంగి వస్తోంది. ఇది అని చెప్పలేని బాధ లోలోపల తొలిచేస్తోంది.

అవును. అందరికీ తను నచ్చాలని రూలేమీ లేదుగా, ఎందుకింత తల్లడిల్లి పోతోంది?

అవమానంగానే ఉంది.

జీవితంలో దేన్నైనా ఒదులుకుందిగాని ఆత్మాభిమానాన్ని కాదు. ఆ ఆత్మాభిమానం కోసమే అడుగడుగునా ఎన్ని బాధలు పడింది, ఎన్ని ముళ్లదారుల వెంట నడిచింది?

చదువంటే కేవలం పుస్తకాలూ, మార్కులూ, ఉద్యోగాలూ కాదు వైశాలికి. చదివిన ప్రతి విషయమూ మనసున ఇంకిపోయేది. అలాగే ఇంకిపోయిన తార్కికత, హేతువాదం, సమకాలీన సమాజంలో అప్పుడప్పుడే పుంజుకుంటున్న అభ్యుదయం జీవితానికి మార్గదర్శకంగా నిలిచాయి.

ఆర్నెల్ల క్రితం ఉద్యోగ విరమణ వరకూ నమ్మిన బాటనే నడిచింది వైశాలి. చిన్నప్పటి నుండీ మూఢ నమ్మకాల పట్ల ఆచారాల పట్ల పెద్ద సదభిప్రాయం లేదామెకు.

కులమతాలూ, మనం గీసుకున్న గీతలే అని గొప్ప నమ్మకం. ఎంతమందికో ఎన్ని విధాలుగానో సలహాలు ఇచ్చిన అనుభవం. ఉద్యోగంలో పేరూ ప్రఖ్యాతీ సంపాదించుకుని ఆధునికత, అభ్యుదయం సంతరించుకున్న స్త్రీగా ఎంతో గుర్తింపు పొందిన మనిషి. గళం విప్పితే కంచుగంటలా ప్రతిధ్వనించాల్సిందే. ఆమె చెప్పినది కాదనే సాహసం ఎవరికుంది? ప్రత్యర్థులనూ ఒప్పించగల వాగ్ధాటి.

ఇద్దరు కొడుకులనూ ఆ విధంగానే పెంచి పెద్దజేసింది. మంచి చదువులు చదివించింది. పెద్ద ఉద్యోగాలు సంపాదించుకుని ఒకడు ఆస్ట్రేలియాలో, ఒకడు కెనడాలో స్థిరపడ్డారు.

గతం ఏదైనా కానీ వైశాలి ఉద్యోగ విరమణ చేసాక ఇద్దరు కొడుకులూ వెంటపడ్డారు– "ఇన్నాళ్లు ఉద్యోగం అన్నావు, అదన్నావు ఇదన్నావు. ఇప్పుడైనా వచ్చి మాతో ఉండవచ్చుకదా? ఒక్కదానవు ఎందుకుండాలి?" అంటూ.

పెద్దగా ఇష్టం అనిపించకపోయినా కొడుకులను చిన్నబుచ్చడం ఇష్టం లేక తల ఊపింది. ముందుగా ఆస్ట్రేలియాలో ఉన్న చిన్న కొడుకు దగ్గరకు వెళ్లింది.

వాడికి పెళ్లయి పన్నెండేళ్లు దాటింది. వస్తూ వస్తూ బాగానే ఖర్చుపెట్టి ఇద్దరు మనవరాళ్లకు బంగారు గొలుసులూ, డ్రెస్‌లూ తోచిన వాటితో రెండు సూట్ కేస్‌లూ నింపుకుని వచ్చింది. కోడలు కూడా ఉద్యోగస్తురాలు. ఆసరాగా పనిపాటల్లో సాయం చెయ్యాలనుకుంది కాని వచ్చిన మూడో రోజే తెలిసి పోయింది.

గ ది లో ం చి బయట కాలుపెడితే చాలు "ఏం కావాలి అత్తయ్యా! టీ తాగుతారా? కూచోండి తెస్తాను" అంటూ కోడలు ప్రత్యక్షం. వంటిల్లు అద్దం లా, అప్పుడే కట్టించిన కొత్త ఇల్లులా తళతళలాడుతూ ఉంటుంది.

అక్కడికీ అడిగింది కూడా "ఏదైనా సాయం చెయ్యనా లలితా?" అని.

"అబ్బే సాయనికేముంది? పెద్ద పనేమీ కాదు. మీరు కూచుని టీవీ చూడండి" అంటూ మరో సందు ఇవ్వలేదు.

మనవరాళ్లు ఎప్పుడూ కంటికే కనబడరు. పొద్దున్నే ఏడుకల్లా స్కూల్ అంటూ వెళ్తే తిరిగి వచ్చేది రాత్రి ఎనిమిదికే.

సంగీతం క్లాసు, డాన్స్ క్లాసు మరోటి, మరోటి. వచ్చాక హోమ్ వర్క్‌లూ ఆన్ లైన్ క్లాస్‌లూ.

వండి అక్కడ పెట్టి ఆఫీస్ పని అంటూ గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంటుంది కోడలు. ఎప్పుడు ఇంట్లో ఉందో ఎప్పుడు బయటకు వెళ్లిందో కూడా తెలియదు.

అక్కడికీ కొడుకుతో చెప్పుకుంది.

"ఏం పనిలేక బోర్ గా ఉందిరా పోనీ వంట నేను చెయ్యనా?" కంగారుపడి చుట్టూ చూసి భార్య లేదని నిర్ధారించుకుని,

"ఎందుకమ్మా ఇన్ని రోజులూ ఎలాగూ చేసి చేసి అలసిపోయావు. కోడలు చేసి పెడుతోందిగా! చక్కగా విశ్రాంతి తీసుకో" అన్నాడు.

" విశ్రాంతి ఎందుకురా..."

ఆవిడను మధ్యలోనే ఆపి,

"అమ్మా నీ కోడలికి అతి శుభ్రం రోగం. ఎక్కడ నీటి చుక్క కనబడినా శివాలెత్తి పోతుంది. ఇల్లు కడిగిన ముత్యంలా ఉండాలి. ఎవరు ఏం చేసినా నచ్చదు. చూసావుగా సింక్ కూడా కడిగి పేపర్‌తో తుడుచుకుంటుంది. డిష్ వాషర్ ఉన్నా అన్నీ శుభ్రంగా తోమి అందులోపెట్టి వేడి గాలితో సానిటైజ్ చేస్తుంది. కిచెన్ ప్లాట్‌ఫాం రోజుకి మూడుసార్లు తుడుచుకుంటుంది. ఎక్కడ ఒక చిన్న నలుసు కనిపించినా పదిసార్లు క్లీన్ చేస్తుంది. అంతెందుకు బాత్ రూమ్ గ్లాస్ డోర్ అద్దం రోజూ తుడవకపోతే

Raga

పయనం

స్వాతీ శ్రీపాద

స్నానమే చెయ్యదు. చేసాక మళ్లీ తుడవాలి. వద్దులే అమ్మా, నీకీ వస్తువుల గురించి తెలీదు తననే చేసుకోనీ."

అవాక్కయిపోయింది. అంటే పెట్టింది తిని ఒక మూల కూచోవాలి.. అంతే. చదువులకు ఉద్యోగాలకూ ఇల్లుదాటే వరకూ ఒక్కరోజైనా పిల్లలకు వండి వడ్డించకుండా ఉందా ఏనాడైనా?

నిజమే ఇంత శుభ్రత నాకెలా తెలుస్తుంది? ఒక పక్క ఉద్యోగం మరోపక్క పిల్లలు, ఇల్లు... ఎలా చేసి ఉండాలి? తండ్రిలేని పిల్లలను తనే తల్లీ తండ్రీ అయి ఎలా పెంచింది? ఇండైరెక్ట్‌గా నా ఇల్లు నా ఇష్టం అని చెప్పడమేగా?

అప్పటి నుండి ఒక గ్లాస్ నీళ్లు తాగాలన్నా భయంగా ఉండేది. నెలరోజులు ముళ్లమీద ఉన్నట్టు గడిపి వెనక్కు వెళ్లిపోయింది. వచ్చినందుకు సంతోషం కాని వెళ్తున్నందుకు బాధ కాని ఒక్కళ్ల మొహాల్లోనూ కనబడలేదు.

రెండు నెలలు గడిచాయో లేదో పెద్దకొడుకు ఆహ్వానం. కాదనలేక పోయింది.

పెద్దకొడుక్కి ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి. ఒక అబ్బాయి.

పిల్ల పదకొండో క్లాస్. పిల్లడు ఎనిమిదో క్లాస్. ఇద్దరికీ మేడపైన గదులు.

కిందే మాస్టర్ బెడ్ రూమ్, ఒక గెస్ట్ బెడ్ రూమ్ ఉన్నాయి. వైశాలికి కింద గెస్ట్ బెడ్ రూమ్ ఇచ్చారు.

వెళ్లిన మర్నాడు కాని పిల్లలు కంటికే కనబడ లేదు. వాళ్ల కోసం కూడా తోచిన బహుమతులు తెచ్చింది. వాటినోసారి చూసి థాంక్స్ అంటూ అక్కడే పారేసి వెళ్లారు.

మర్నాడు స్కూల్‌కి వెళ్లేందుకు కిందకు దిగి "హాయ్" అంటూ ఒక చూపు విసిరి వెళ్లిపోయారు.

పెద్దకోడలు వాణి కాస్త పద్ధతిగానే కనిపించింది. మొహాన బొట్టు, కాళ్లకు మట్టెలు. పొద్దున్నే పూజ, అమ్మయ్య అనుకుంది వైశాలి. కాని అది ఎంతోసేపు నిలవలేదు.

ఆస్ట్రేలియాలో చిన్నకొడుకు ఇల్లు కడిగిన ముత్యం అయితే ఇక్కడ దానికి పూర్తిగా వ్యతిరేకం. ఎక్కడివక్కడే పడేసి ఉన్నాయి. డైనింగ్ టేబుల్ మీద తిని వదిలేసిన ప్లేట్లు. ఈ మూలా, ఆ మూలా కాఫీలు టీలు తాగి పెట్టిన కప్పులు.

సింక్ నిండా వాడిన గిన్నెలు. కొడుకు క్లీనింగ్‌కి పూనుకుంటే వెనకాల కొంగు బిగించి సాయం చేసింది వైశాలి. అనలు నిజానికి చిన్నప్పటి నుండీ పిల్లలకు ఎవరి ప్లేట్ వాళ్లు తీసి సింక్‌లో వెయ్యడం అలవాటు చేసింది. ఉద్యోగం వల్ల పనిపనిషి తప్పనిసరై అన్ని పనులూ అదే చేసేది తప్ప ఒక్కరోజునా కనీసం భర్త ఎంగిలి కంచం కూడా తీసినదీ, కడిగినదీ గుర్తులేదు.

రెండు రోజుల్లో ఇల్లూ ఇంట్లో పనీ వైశాలి నెత్తిన పడ్డాయి.

అయితే, ఒండినదేదీ పిల్లలకు నచ్చదు. కోడలికీ నచ్చదు. పళ్లేలలో పెట్టుకుని అయిష్టంగా మూడు మెతుకులు మూతికి అంటించుకుని పక్కకు తోసేసి వెళ్లిపోతారు. రోజూ వండడం సగం పారెయ్యడమే. వైశాలికి అనుమానం వస్తోంది నిజంగా తనకే వండటం రాదా?

అయినా ఆఫీస్‌లో రోజూ కొలీగ్స్‌తో వంటలు షేర్ చేసుకున్నప్పుడు, 'ఇంత బాగా ఎలా వండుతావు వైశాలీ, ఒట్టి ఉప్పూకారం వేసి వండినా ఎంత రుచిగా ఉంటాయి' అనేవారు. అసలు మొదటి నుండి అందరూ అనేవారు చాలా బాగా వండుతావు అని.

అంతేనా అసలు నువ్వు వంట చేస్తే ఇల్లు వంట చేసినట్టుగానే అనిపించదు. ఎంత అద్దంలా ఉంటుంది నీ వంటిల్లు అనేవారు. ఆ శుభ్రత చిన్నకోడలికి చాలదు. ఈ వంట పెద్దకోడలికి నచ్చదు. పోనీ చేసుకోమందామా? ఏమను కుంటారో...

ఆ సందిగ్ధంలో ఉండగానే ఒక ఆదివారం రోజున పొద్దున్నే వంట మొదలు పెట్టింది వాణి

ఎవరో మిత్రులను పిలిచారట భోజనానికి. ఏం చెయ్యబోయినా నేను చేసుకుంటాను అనేసరికి ఊరుకుంది వైశాలి. కాని క్లీనింగ్ చెయ్యాలి, కోసి ఇవ్వాలి. ఏం అర్ధం కాలేదు వైశాలికి. అంటే వచ్చిన వాళ్లు తననే మెచ్చు కోవాలనా? ఏమో, వచ్చిన వాళ్ల ముందు మాత్రం క్లీనింగ్ చేస్తూ రోజూ తనే కష్టపడిపోతున్న బిల్డప్.

మరో రోజు అంతే, సత్యనారాయణ వ్రతం అన్నారు. సాయం చెయ్యబోతే నే చేసుకుంటాను అంటుంది. కూతురు వచ్చే రాక సాయం చేసినా సరే గాని తను చెయ్యకూడదు.

అప్పుడు వచ్చింది అనుమానం, తను చెస్తే పనికి రాదేమో, మనసు చిన్నబోయింది. పనికి రాకపోడానికి ఒకటి తనకు భర్త లేకపోడమో, రెండు తను వేరే కులం వాడిని పెళ్లి చేసుకున్నందుకో. దుఃఖం పొంగుకు వచ్చింది.మాటి మాటికీ వచ్చే కన్నీళ్లు తుడుచుకుంటూ ఉండిపోయింది.

మళ్లీ మర్నాటి నుండి యథావిధిగా క్లీనింగ్ పనికి వస్తుంది.

బాధనిపించింది. టికెట్ ప్రీపోన్ చేసుకు వెళ్లిపోదామనిపించింది. అయినా తప్పు తన మీదకు రావద్దన్నట్టుగా ఊరుకుంది.

ఈలోగా శ్రావణ మాసం. నాలుగురోజుల్లో వరలక్ష్మీ వ్రతం. ప్రతి ఏడాదీ నాలుగు శుక్రవారాలూ పూజ చేసేది వైశాలి. ప్రతి వారమూ మంచిదో మామూలుదో కొత్త చీర కొనుక్కునేది. భర్త ఉన్నప్పుడూ వెళ్లిపోయాక కూడా ఆ అలవాటు తప్పలేదు.

తెల్లారితే శుక్రవారం. కొత్త చీర తీసిపెట్టుకుంది.

కాని ఉదయం అయిదింటికే లేచిన కోడలు చకచకా అయిదారు రకాలు వండుకుని గిన్నెల్లో సర్దుకుని పూజ కానిచ్చింది కాని, రమ్మని పిలవలేదు. కూతుళ్లకూ మొగుడికీ తోరణాలు కట్టుకుని పూజ ముగించుకుని వండిన వంటలు టేబుల్ మీద పెట్టేసి

చివుక్కుమంది వైశాలి మనసు. వంటకూ పూజకూ పనికిరానితనమా? ఎంతమందికి ఎన్ని విధాలుగా మూఢాచారాల గురించి, పనికిరాని సాంప్రదాయాల గురించీ, స్త్రీలను కించపరచటం గురించీ సోదాహరణలతో ఉపన్యసించేది? తనకూ, భర్తకూ ఎప్పుడూ ఇలాటి నమ్మకాలు లేవు. 'వైశూ! నువ్వెప్పుడూ ఇలాగే ఉండాలి కళకళలాడుతూ... నేనున్నా లేకున్నా' అనేవాడు. 'మీరెక్కడికి వెళ్తారు నాకంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ నాతోనే ఉంటారుగా' అనేది. అదే నమ్మకంతో బ్రతుకుతోంది.

గదిలోకి వెళ్లి తలుపేసుకుంది.

చివుక్కుమంది వైశాలి మనసు. వంటకూ పూజకూ పనికిరానితనమా? ఎంతమందికి ఎన్ని విధాలుగా మూఢాచారాల గురించి, పనికిరాని సాంప్రదాయాల గురించీ, స్త్రీలను కించపరచటం గురించీ సోదాహరణలతో ఉపన్యసించేది? తనకూ, భర్తకూ ఎప్పుడూ ఇలాటి నమ్మకాలు లేవు. 'వైశూ! నువ్వెప్పుడూ ఇలాగే ఉండాలి కళకళలాడుతూ... నేనున్నా లేకున్నా' అనేవాడు. 'మీరెక్కడికి వెళ్తారు నాకంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ నాతోనే ఉంటారుగా' అనేది. అదే నమ్మకంతో బ్రతుకుతోంది.

కుంకుమ పెట్టుకుంటుంది, మంగళసూత్రాలు మట్టెలు ఏవీ తియ్యలేదు.

వేసవి వస్తే రోజూ మల్లెలు కొంటుంది. అవి తనకూ అతనికీ కూడా ఇష్టమని. అలాటిది రోజూ నీళ్లు పోసి మల్లె చెట్లను పిల్లల్లా చూసుకునే తనను ఒక్కమాటా అడగలేదు, పూలు పెట్టుకుంటారా? అని మొత్తం పెద్దమాల కట్టి తలనిండా తురుముకుంది.

కొత్త చీర లోపల పెట్టి గదిలోనే ఉండిపోయింది.

ఏరికోరి కొడుకు ఎంచుకుని చేసుకున్న పిల్ల. ఏమైనా అంటే మీ అమ్మ వచ్చి మనకు గొడవలు పెట్టిందని అంటారేమో ...

అయినా ఏమనడానికి తనకేం హక్కుంది? ఈ రోజున ఆయన ఉంటే ఈ ఇంట్లో నీళ్లైనా ముట్టనిచ్చే వాడా? ఏది తిన్నా విషంలానే అనిపించింది.

మళ్లీ వినాయక చవితికీ అదే వరస. జీవితంలో మొదటిసారి ఆయన పోయిన సంవత్సరం వినాయక పూజ చెయ్యలేదు. ఇది రెండోసారి. కొడుకు ఆఫీస్‌కూ, పిల్లలు స్కూళ్లకూ వెళ్లిపోతారు.

పూజ చేసుకుని తినేసి వెళ్లిపోయింది కాని తినమని కూడా అనలేదు. పూజ చెయ్యకపోయాక ఏమీ తినాలని అనిపించలేదు.

ఇంటికి వచ్చిన పిల్లలకూ, మొగుడికీ ప్లేట్లల్లో పెట్టి తినడానికి ఇచ్చింది. కాని తిన్నవా అని అడగలేదు. తన మిత్రులకూ వండినవి పంపుకుంది. ఏం వండిందో కూడా తెలియదు.

ఇప్పుడే ఇలా ఉంటే ఇహ ఖర్మగాలి మంచం పడితే... కనీసం గుక్కెడు నీళ్లైనా ఇస్తుందా?

ఊహించుకోలేక పోయింది వైశాలి.

అయినా ఇది తన ఒక్కదాని కథ కాదు, ఇంటింటి కథ. అత్తగారు ఎనభయ్ ఎనిమిదేళ్లు బతికినా ఒక్క రే ఉన్నారు గాని పదిమంది పిల్లల్లో ఒక్కరి దగ్గరా ఉండటానికి ఇష్టపడలేదు. తన కొలీగ్స్, మిత్రులూ దాదాపు తొంభై శాతం ఒక్కళ్లే ఉంటున్నారు.

తనకెందుకంత జంకు?

పార్క్ నుండి ఒక్కొక్కళ్లు వెళ్లిపోతున్నారు. లేచి ఇంటి వైపు నడక మొదలు పెట్టింది.

తూలి పడబోయి ఎవరో పట్టుకున్నట్టనిపించి ఆగిపోయింది.

నిలదొక్కుకుని నవ్వుకుంది. ఆ అదృశ్య ఉనికే నా ఒంటరి పయనానికి తోడు– నీడా.

ఎందుకింత బేలనయిపోయాను?

ముప్పై ఏళ్లుగా ఏనాడూ ఇంత కుంగిపోలేదు, ఆత్మగౌరవాన్నీ వదులుకోలేదు.

ఇప్పుడు మాత్రం చేసిన ఉద్యోగానికి పెన్షన్ వస్తుంది?

ఎందుకలా ఎండమావుల కోసం వెంపర్లాడటం?

ఇన్నాళ్లు ఎలా ఒంటరి పయనం సాగించానో ఇహపైన కూడా అంతే.

ఎవరికైనా అవమానించే అధికారం ఇవ్వడమే తప్పు. గౌరవించడం రాకపోతే దూరంగా ఉండటమే, అది కన్న పేగైనా మరెవరైనా కూడా.

ఎప్పటిలా కుదిరితే వచ్చి చూస్తారు. లేదూ... బెంగే లేదు.

ఇంకో నెల ఉండే ప్రసక్తే లేదు. వీలైనంత త్వరగా ప్రీపోన్ చేసుకు వెళ్లి పోవడమే, తనదైన జీవితానికి.

ధృఢంగా అనుకుని కదిలింది వైశాలి. ★

'కార్టూన్ పోటీ - 2023'లో ప్రోత్సాహక బహుమతికి ఎంపికైనది



N.PRASAD RAO
Jyothishya Ratna
Astrologer
M# 8977 111 511
99490 22622
JYOTHISYAM
MATCH MAKING
MUHURTHAMS
GEM STONES
GEOPHATIC VAASTU
WATER POINT
REMEDIES
NARAPALLY,
HYDERABAD -500088

హిందూ బంధువులకు..
వినాయక చవితి
శుభాకాంక్షలు
మేచినేని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ

నమో సురక్ష
ఉచితంగా 20,000 హెల్మెట్‌ల పంపిణి
నమో యువరక్ష
ఉచితంగా 15,000 లెర్నింగ్ లైసెన్స్ పంపిణి
విష్ణన్న కానుక
రాఖీ రక్ష
ఉచితంగా 1,06,000 చీరెల పంపిణి
మీకు, మీ కుటుంబ సభ్యులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు
విష్ణువర్ధన్ రెడ్డి
బిజెపి సీనియర్ నాయకులు-షాద్‌నగర్
/PalamuruVishnuvardhanreddy

ఎందరికో స్ఫూర్తినిచ్చిన జీవనం!

ప్రారంభ దినాలలో భారతీయ జనసంఘ కార్యకర్తగా, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్.ఎల్.సీ గా ఎన్నికైన లోలభట్టు సోమశేఖరరాజు (ఎల్.ఎస్.రాజు) సెప్టెంబర్ 2న అమెరికాలో తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా అవనిగడ్డలో జూలై 26, 1937లో జన్మించిన ఆయన చిన్నతనం నుంచే ఆర్.ఎస్.ఎస్. కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనేవారు. మాజీ సిక్కిం గవర్నరు వి.రామారావు వీరి సహాధ్యాయి. వీరిద్దరూ మచిలీపట్టణం హిందూ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదివారు. తరువాత ఏలూరు సి.ఆర్. రెడ్డి కాలేజీలో డిగ్రీ పూర్తిచేసారు. తదుపరి హైదరాబాద్‌లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి న్యాయశాస్త్ర పట్టాపొందారు.

అప్పట్లో ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యదర్శిగా ఉన్న జేష్ఠ ప్రచారక్ గోపాలరావు ఠాకూర్ వీరిలో ఉన్న ప్రతిభను గుర్తించి, వీరిని సంఘ కార్యవిస్తరణ కోసం తెలంగాణ ప్రాంతంలో పనిచేయమని కోరగా, ఆయన ఆదేశంతో కరీంనగర్ జిల్లా ములకనూరులో టీచర్‌గా పనిచేసి, అక్కడ సంఘ కార్యకలాపాలను విస్తృత పరిచారు. ఆదర్శ ఉపాధ్యాయునిగా అందరి మన్ననలు అందుకొన్నారు. తదుపరి వరంగల్‌లో



అటల్ బిహారి వాజపేయితో ఎల్.ఎస్.రాజు

రామకృష్ణ ట్యుటోరియల్ సంస్థను స్థాపించి దానిని సమర్థవంతంగా నడిపారు. బహుశా ఆ ప్రాంతంలో మొట్టమొదటి ట్యుటోరియల్ సంస్థ వీరిదేనని అంటారు. వీరు వరంగల్ నక్కలగుట్ట ప్రాంతంలో నివాసం ఉండేవారు. ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు వీరికి మంచి స్నేహితులు. సిద్ధాంత వైరుధ్యం ఉన్నా, వీరు ఎంతో అన్యోన్యంగా ఆదర్శ స్నేహితులుగా ఉండేవారు. ప్రతి దినం కలుసుకొని సామాజిక విషయాలు అనేకం చర్చించుకునేవారు. కార్మిక, కర్షక సోదరులకోసం రాజు పడే తపన

26-07-1937 2-09-2023

కాళోజీని కదిలించింది. ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా దానిని త్రోసి పుచ్చి సంఘ విస్తరణ కోసం వారు పనిచేసారు.

ఠాకూర్‌జీ ప్రోత్సాహంతో వీరు భారతీయ జన సంఘ్‌లో క్రియాశీలకంగా చేరి 1975లో వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్.ఎల్.సీ గా ఎన్నికైనారు. జూపూడి యజ్ఞనారాయణ ఫ్లోర్‌లీడర్‌గా, రాజు గారు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. 1967 నుండి భారతీయ జనసంఘ్ ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో చెప్పుకోతగిన ప్రాతినిధ్యం ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు జరిగినా భారతీయ జనసంఘ్ గెలిచేది. కీర్తిశేషులు జూపూడి యజ్ఞ నారాయణ, అవసరాల రామారావు, వెంట్రప్రగడ రామారావు, డివిఎస్‌పి రెడ్డి, పి.వి. చలపతిరావు, ఎల్.ఎస్. రాజు, వై.సి. రంగారెడ్డి శాసనమండలిలో భారతీయ జనసంఘ్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఎల్.ఎస్ రాజు నిగర్వి.. నిరాడంబరుడు.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. బహుభాషా కోవిదుడు. ఆత్మవిశ్వాసానికి మరో పేరుగా ఉండేవారు.

జాతీయ భావాలతో ఏర్పాటైన భారతీయ మజ్దూర్ సంఘ్‌లో క్రియాశీలకంగా పని చేసారు. కార్మిక సమస్యల పైనా వారికి స్పష్టమైన అవగాహనా ఉండేది. హైదరాబాద్‌లోని డి.బి.ఆర్. మిల్స్, వరంగల్లులోని అజమ్‌జాహి మిల్స్, సిర్పూర్ కాగజనగర్ లోని సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాలకు వీరు నాయకులుగా పనిచేసారు. ఏలె నరేంద్ర, టి.ఎస్.రామారావు వంటి ఉద్దండులతో వారు కార్మిక సంక్షేమానికి విశేష కృషి సలిపారు.

తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో అనర్గళంగా మాట్లాడేవారు. పూర్వ ప్రధాని స్వర్గీయ అటల్ బీహారీ వాజపేయి పర్యటనల సందర్భంలో వాజపేయి ఉపన్యాసానికి అనువాదకులుగా ఉండేవారు.

వీరికి సత్యవతితో 1956లో వివాహం అయింది. వీరికి ముగ్గురు కుమారులు , ఒక కుమార్తె. శ్రీమతి సత్యవతి సామాజిక కార్యంలో నిమగ్నమైన తన భర్తకు ఎప్పుడూ చేదోడు వాదోడుగా ఉండేవారు. కుటుంబ నిర్వహణ, పిల్లల సంరక్షణలను తన భుజాలపై వేసుకొని వారిని తీర్చిదిద్దిన విదుషీమణి సత్యవతి. ఆమె సాహితీ ప్రియురాలు కూడా. ఇంటికి వచ్చిన వారికి చక్కని ఆతిథ్యం ఇచ్చేవారు. ఠాకూర్‌జీ తరచూ వారింటికి వెడుతుండేవారు.

ఎల్.ఎస్. రాజు ఎమర్జెన్సీ సమయంలో 18 నెలలు జైలు జీవనం గడిపారు. వరంగల్, హైదరాబాద్ కారాగారాల్లో వారిని మీసా కింద నిర్బంధించారు. వారి ఆదర్శమయ జీవనం ఎంతోమంది కార్యకర్తలకు స్ఫూర్తి దాయకం.

తన జీవన కుసుమాన్ని భారతమాత చరణాలకు సమర్పించిన ధన్యజీవి, చిరస్మరణీయుడు ఎల్.ఎస్. రాజు. వారు చూపిన బాటలో మనమంతా పయనించి సంఘ కార్యవిస్తరణలో పాలుపంచుకొని పునీతులమౌదాం.

– వామరాజు సత్యమూర్తి

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు గమనిక

జాగృతి వార పత్రికలో ప్రచురణార్థం పంపే వార్తలు ఫోటోలు, మిగతా సమాచారం **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రిక చందాకు సంబంధించిన అన్ని వివరాలు **jagritiweeklysub@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రికలో ప్రచురణార్థం పంపే వాణిజ్య ప్రకటనలను **jagritiweeklyadvt@gmail.com** కు మాత్రమే పంపాలి.

మాతృమూర్తులే అసలు విజేతలు

రంగం ఏదైనా విజేతగా నిలిచిన ప్రతి పురుషుడి వెనుక ఓ మహిళ ఉంటుందన్నది ఎంత సత్యమో...విశ్వవిజేతగా నిలిచిన ప్రతి కీడాకారుడి వెనుక ఓ అమ్మ ఉండి తీరుతుందన్నది అంతే నిజం. ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన భారత్‌లో క్రీడారంగం నవ,యువతరం చాంపియన్లతో వెలిగిపోతోంది. మేధో క్రీడ చదరంగం నుంచి ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశమైన జావలిన్ త్రో వరకూ అత్యంత పిన్నవయసులోనే అబ్బురపరచే విజయాలు, ప్రపంచ పతకాలు సాధించిన గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద్, బల్లెం విసురుడులో 'బాహుబలి', నీరజ్ చోప్రాలను చూసి భరతమాత, పొంగిపోతుంటే మరోవైపు తమ కుమారులు సాధించిన విజయాలు చూసి వారి తల్లులు మురిసిపోతున్నారు.

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో నీరజ్ చోప్రా(25) ఒలింపిక్స్, ప్రపంచ పోటీల బంగారు పతకాలు సాధించినా, చదరంగ ప్రపంచకప్ పోటీలలో ప్రజ్ఞానంద్ (18) రజత విజేతగా నిలిచినా ఆ విజయాలకు అదృశ్యశక్తిగా ఉన్నది మాత్రం వారి తల్లులే.

హరియాణాలోని పానిపట్ జిల్లా ఖంద్రా గ్రామానికి చెందిన నీరజ్ చిన్నతనంలో ఊబకాయంతో బొద్దుగా ఉండడంతో అందరూ ఆట పట్టించేవారు. అయితే తన కుమారుడి ఊబకాయం తగ్గటానికి అసలు మందు వ్యాయామం, క్రీడలు మాత్రమేనని ఆతని తల్లి సరోజ్ బాల గ్రహించారు. జిమ్నాస్టిక్స్‌లో చేర్చితే ఒళ్లు తగ్గిపోతుందని భావించారు. అయితే ..నీరజ్ మాత్రం జిమ్నాస్టిక్స్ ను కాదనుకొని అథ్లెటిక్స్ బాట పట్టాడు.

స్టేడియంలోజావలిన్ (బల్లెం) విసురుతున్న ఓ అథ్లెట్‌ను చూసిన నీరజ్ మరో ఆలోచన లేకుండా ఆ క్రీడవైపు మొగ్గుచూపాడు. రోజూ సాధన చేయటం ద్వారా తన ఫిట్ నెస్‌ను గణనీయంగా మెరుగు పరచుకొన్నాడు. అతిస్వల్పకాలంలోనే దేశంలోని అత్యుత్తమ జూనియర్ జావలిన్ త్రోయర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకొన్నాడు. ప్రపంచ జూనియర్, ఆసియా అథ్లెటిక్స్, కామన్వెల్త్ గేమ్స్, ఆసియాక్రీడలలో అలవోకగా బంగారు పతకాలు సాధించడం ద్వారా ఒలింపిక్స్ బంగారు పతకానికే గురిపెట్టాడు.

టోక్యో వేదికగా రెండేళ్ల క్రితం జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ ఏకంగా స్వర్ణపతకం సాధించి, వందేళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో భారత్‌కు ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో బంగారు పతకం సాధించిన మొనగాడిగా నిలిచాడు.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

బుడాపెస్ట్ వేదికగా ఇటీవలే ముగిసిన 2023 ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ లో సైతం నీరజ్ బంగారు పతకంతో విశ్వవిజేతగా నిలవడం ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. తన ఈ విజయాల వెనుక తల్లిదండ్రులపాత్ర ఎంతో ఉందని, ప్రధానంగా తన తల్లి సరోజ్ బాల ప్రేరణ అంతా ఇంతా కాదని, అమ్మలేకపోతే తాను లేనని సగర్వంగా ప్రకటించాడు.

అంతా నీరజ్ ఇష్టప్రకారమే...

అంతర్జాతీయ పోటీలలో నీరజ్ అత్యుత్తమంగా రాణించడానికి తమ తోడ్పాటు అడుగడుగునా ఉంటుందని, ఏ రూపంలోనూ తాము ఒత్తిడి చేయబోమని, అంతా నీరజ్ ఇష్టప్రకారమే జరిగేలా చూస్తామని సరోజ్ బాల తన మనసులో మాట బయట పెట్టారు.

25 సంవత్సరాల ప్రాయానికే నీరజ్ ప్రపంచ స్థాయిలోని అన్నిరకాల టైటిల్స్, బంగారు పతకాలు సాధించాడని, ఇక తన వ్యక్తిగత జీవితంలో స్థిరపడాల్సి ఉందని నీరజ్ తల్లి అంటున్నారు. పెళ్లి చేసుకోవాలని తాము ఒత్తిడి చేసే ప్రసక్తేలేదని, ఎప్పుడు చేసుకోవాలో నీరజ్ కు బాగా తెలుసునని చెప్పారు.

అమ్మకూచి గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద్...

12 సంవత్సరాల చిరుప్రాయానికే గ్రాండ్ మాస్టర్ హోదా, 18 సంవత్సరాల వయసుకే ప్రపంచ కప్ రజత పతకాలు సాధించిన ప్రజ్ఞానంద్ అతని తల్లి నాగలక్ష్మి నీడలా ఉంటూ వస్తున్నారు. చెన్నై మహానగరంలోని తెలుగు మూలాలున్న కుటుంబానికి చెందిన ప్రజ్ఞానంద్ తండ్రి రమేశ్ ఓ బ్యాంకు ఉద్యోగి. తల్లి నాగలక్ష్మి మాత్రం ఓ సాధారణ గృహిణి.

ప్రజ్ఞానంద్, అతని సోదరి వైశాలి ఇద్దరూ టీవీలు చూసి ఎక్కడ చెడిపోతారో అన్న భయంతో చదరంగ క్రీడలో ప్రవేశపెట్టారు. అక్కాతమ్ముళ్లు చిన్నతనం నుంచే చెస్ క్రీడను వంటపట్టించుకోడంలో నాగలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు. పిల్లల ఏకాగ్రత దెబ్బతినకుండా, సాధనకు అంతరాయం ఏర్పడ కుండా శ్రద్ధతీసుకొంటూ తీర్చి దిద్దారు.

చిన్నతనం నుంచి అమ్మచేతి వంటకు బాగా అలవాటు పడిన ప్రజ్ఞానంద్ కు రసం అన్నా, అన్నం అన్నా చెప్పలేని ఇష్టం. ప్రపంచంలోని ఏ దేశంలో పోటీలు జరిగినా, చెన్నై నుంచి వేల కిలోమీటర్ల ప్రయాణం ఉన్నా చిన్న ఇండక్షన్ స్టౌవ్, కుక్కర్, రెండు వంటపాత్రలు, బియ్యం వెంట తీసుకువెళ్ళటం నాగ లక్ష్మికి అలవాటు. నిర్వాహక సంఘం కేటాయించిన హోటల్ గదిలోనే వంట చేసి ట్రెట్టడం నాగలక్ష్మికి సాధారణ విషయం.

విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచకప్ చెస్ ఫైనల్‌కు చేరడంతో పాటు రజత పతకం సాధించిన ఘనత తన కుమారుడి దక్కడంతో పుత్రోత్సాహంతో ఆమె మురిసి పోతున్నారు. ఐదుసార్లు విశ్వవిజేత, ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్‌తో జరిగిన ప్రపంచకప్ టైటిల్ పోరులో పసికూన ప్రజ్ఞానంద్ అసాధారణంగా పోరాడి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకోగలిగాడు. ★

బాల జాగృతి

తెలుసుకుందాం

అఖాడ చండీ ఆలయం- భువనేశ్వర్

ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో గల బదుసాహి ప్రాంతంలో ఈ ఆలయం కొలువుదీరింది. ఇది 10వ శతాబ్దానికి చెందిన దేవాలయం.
ఈ ఆలయ అధిష్టాన దేవత మహిషాసుర మర్ధిని.
ఈ ఆలయం దక్షిణ ముఖంగానూ, ప్రధాన దైవం తూర్పు ముఖంగానూ ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఆలయం పురావస్తు శాఖ చేత గుర్తింపు కూడా పొందింది.

కథ | పేరు లేని పక్షి!

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో రకరకాల పక్షులు ఎంతో కలసి మెలసి ఆనందంగా జీవించేవి. అన్ని కలిసే ఆడుకునేవి. ఎటు వెళ్లినా అన్నీ కలిసే వెళ్లేవి. అయితే ఒకరోజు ఆ పక్షులకు ఒక వింత ఆలోచన కలిగింది.

అన్నీ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. తమలో ఒక రాజుని ఎన్ను కోవాలన్నదే ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం.

అయితే మరి రాజును ఎన్నుకునేది ఎలా? ఇందుకు ఒక ఉపాయం కూడా ఆలోచించాయి.

ఒక పోటీ నిర్వహించుకొని ఎవరు అందరికన్నా ఎక్కువ ఎత్తుకు ఎగురుతారో, వారే రాజు అవుతారని ఒక ఒప్పందానికి వచ్చాయి.

ఈ పోటీలో ఒక పేరు లేని పక్షి కూడా పాల్గొంది.

అన్ని పక్షులు ఎగరడం మొదలుపెట్టాయి. అన్నిటి కన్నా గద్ద చాలా పైకి ఎగిరింది.

అన్ని పక్షులు 'గద్దే రాజు' అని అంటూ ఉండగా హఠాత్తుగా ఆ గద్ద రెక్కలలో నక్కి దాక్కున్న ఆ పేరు లేని పక్షి ఇంకా పైకి ఎగిరింది.

గద్ద అప్పటికే అయాస పడటం వల్ల ఎగరలేకపోయింది.

పద్యము

అల్పుడెపుడుఁబల్కు నాడంబురముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : తక్కువ బుద్ధి గలవాడు ఎప్పుడూ గొప్పలు చెప్పుచుండును. మంచి బుద్ధి గలవాడు తగినంత మాత్రమునే మాటలాడును. కంచు మ్రోగినంత పెద్దగా బంగారం మ్రోగదు కదా! అని భావం.

శ్లోకము

పరోపకారార్థ మిదం శరీరం

పరోపకారాయ ఫలంతి వృక్షాః
పరోపకారాయ వహంతి నద్యః
పరోపకారాయ చరంతి గావః
పరోపకారార్థ మిదం శరీరం

భావం : పరులకోసమే చెట్లు పండ్లను ఇస్తున్నాయి. నదులు ప్రవహిస్తున్నాయి, గోవులు పాలు ఇస్తున్నాయి. ఈ శరీరము(లు) పరోపకారార్థమే కదా!

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

మొగులు	మట్టికుండ
సామాను	త్వరగా
కష్టి	ఆకాశం
వేగిరం	కులవృత్తి
కడవ	ముఖము
మోము	సరకులు

సమాధానాలు : మొగులు – ఆకాశం; సామాను – సరకులు; కష్టి – కులవృత్తి; వేగిరం – త్వరగా; కడవ – మట్టికుండ; మోము – ముఖము.

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

వినోద్ కినరివాలా

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు. సెప్టెంబర్ 20, 1924న జన్మించారు. ఆగస్ట్ 9, 1942న మహాత్మా గాంధీ నేతృత్వంలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైంది. మరుసటిరోజు గుజరాత్‌లోని లా కాలేజీ విద్యార్థులు ర్యాలీకి పిలుపునిచ్చారు. ఆ ర్యాలీలో వినోద్ కీలక పాత్ర పోషించారు. కళాశాల ముందు నిరసన తెలుపుతూ భారత జెండాను ఎగుర వేయడానికి ప్రయత్నించిన కినరివాలాను పోలీసులు దారుణంగా కాల్చి చంపారు.

జనరల్ నాలెడ్జ్

1. తెలంగాణలోని ఏ జిల్లా సిల్వర్ ఫిలిగ్రీకి ప్రసిద్ధి?
2. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఎవరు సేవలందిస్తున్నారు.
3. సీఐడీని విస్తరించండి?

సమాధానాలు : 1. కరీంనగర్; 2. నజీర్ అహ్మద్; 3. క్రైం జనాన్సిస్టిగేషన్ ఫిమార్డ్‌మెంట్.

మెదడుకు మేత

నల్లకుక్కకు నాలుగు చెవులు.. ఏమిటది?

జవాబు : ఉలుగు

మంచిమాట

లక్ష్యం కోసం అలుపెరగకుండా శ్రమిస్తూంటే ఇవాళ కాకపోయినా రేపైనా విజయం నీ సొంతమవుతుంది!

పేరు లేని పక్షి 'నేనే రాజు, నేనే రాజు' అని సంబరపడింది.

పక్షులకు అది మోసం చేసిందని తెలిసి 'ఎవరు నీటిలో లోతుగా వెళ్లగలరో వారే రాజు' అన్నాయి.

బాతు నీటిలోపలికి వెళ్లింది. చాలా లోతుకు వెళ్లింది అనుకునే సరికి పేరు లేని పక్షి మళ్లీ బాతు రెక్కల నుండి బయటపడి ఇంకా లోపలికి వెళ్లి 'నేనే గెలిచా.. నేనే రాజుని' అనడం మొదలుపెట్టింది. మిగతా పక్షులకు దాని ప్రవర్తన నచ్చలేదు.

దానికి సరైన గుణపాఠం చెప్పాలనుకున్నాయి.

దానిని పొలంలో బంధించి, ఒక గుడ్లగూబను కాపలాగా కూడా పెట్టాయి.

గుడ్లగూబ బాగానే కాపలా కాసింది కాని. ఒక్క క్షణం దానికి కునుకు పట్టింది.

ఇంతలో పేరు లేని పక్షి మాయమై పోయింది.

పక్షులు గుడ్లగూబను నిలదీశాయి. దానికి ఏం చెప్పాలో తోయలేదు. నిశ్శబ్దంగా ఉండిపోయింది. అప్పటి నుంచి వాటికి అది ముఖం చూపించలేకపోయింది. అందుకే గుడ్లగూబ ఎప్పుడూ రాత్రి మాత్రమే బయటకు వస్తుందని నానుడి కూడా ఉంది. ★

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం సరికొత్త ప్యాకింగ్‌లో సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
SWEET BETEL NUT PIECES
PREMIUM
₹5
TARA ◆ 9044

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

అమితోత్సాహంతో పురోగమిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. నూతన విద్యావకాశాలు దక్కుతాయి. ఆర్థిక విషయాలలో పురోగతి. కార్యక్రమాలు చకచకా పూర్తి కాగలవు. ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారులకు లాభ సాటిగా ఉంటుంది. ఉద్యోగులకు అన్ని విధాలా అనుకూల. కళాకారులు, రచయితల సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది. 21,22 తేదీల్లో వ్యయప్రయాసలు. మిత్రులతో విభేదాలు. శివాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

మీరు తీసుకునే నిర్ణయాలు అందర్నీ ఆశ్చర్య పరుస్తాయి. శ్రమకు ఫలితం దక్కించుకుంటారు. రుణదాతల ఒత్తిడులు తొలగుతాయి. తీర్థయాత్రలు సాగిస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులు నూతన ఆలోచనలతో ముందుకు సాగి లాభాలు గడిస్తారు. రాజకీయవేత్తలకు నూతనోత్సాహం, వైద్యులు, క్రీడాకారుల ప్రయత్నాలు సఫలం. 23,24తేదీల్లో వృథా ఖర్చులు. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆర్థిక పరిస్థితి మెరుగుపడి రుణబాధలు తొలగుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భూవివాదాలు పరిష్కారమవుతాయి. సేవా కార్యక్రమాలపై దృష్టి పెడతారు. ఉద్యోగులకు కొత్త హోదాలు లభించవచ్చు. పారిశ్రామికవేత్తలకు విశేష గౌరవం లభిస్తుంది. రచయితలు, వ్యవసాయ దారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 18,19 తేదీల్లో బంధువిరోధాలు. ఆంజనేయ దండకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు అమలుకు చర్యలు చేపడతారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా ఉంటాయి. భూములు, వాహనాలు కొనుగోలు. గృహ నిర్మాణాలలో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారులు రెట్టించిన ఉత్సాహంతో ముందడుగు వేస్తారు. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి. కళాకారులకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. రచయితలు, వైద్యులకు శుభవార్తలు. 20, 21 తేదీల్లో ప్రయాణాలు. దేవీఖడ్గమాల పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

చేపట్టిన కార్యక్రమాలు కొన్ని ఆటంకాలు ఎదురైనా పూర్తి చేస్తారు. ఆత్మీయులు మీపై మరింత ఆదరణ చూపుతారు. ఆస్తి వివాదాల నుంచి కొంత బయటపడతారు. వ్యాపారాలలో అడుగు ముందుకు వేస్తారు. ఉద్యోగులకు కోరుకున్న మార్పులు ఉండవచ్చు. రాజకీయవేత్తలకు ప్రయత్నాలు కలసివస్తాయి. క్రీడాకారులు, వైద్యులసేవలు విస్తృతమవుతాయి. 20,21 తేదీల్లో వ్యయప్రయాసలు.దేవీస్తుతి మంచిది.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆర్థిక వ్యవహారాలు నిరాశ పరుస్తాయి. కొత్త రుణాల కోసం యత్నిస్తారు. బంధువులతో విరోధాలు. అనారోగ్య సూచనలు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు పెట్టుబడుల్లో నిదానం పాటించాలి. కళాకారులకు పర్యటనలు వాయిదా. క్రీడాకారులు, వైద్యులకు శ్రమాధిక్యం. 19,20 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.దుర్గామాతకు అర్చన చేయండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆర్థిక విషయాలు కొంత నిరాశ పరుస్తాయి. శ్రమానంతరం కార్యక్రమాలు పూర్తి కాగలవు. ప్రముఖులు పరిచయమవుతారు. విద్యార్థులకు అనుకూల సమాచారం. వ్యాపారులకు లాభాలు మరింత దక్కవచ్చు. ఉద్యోగుల శ్రమ ఫలిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు ఊహించని ఆహ్వానాలు. 23,24 తేదీల్లో మిత్రులతో విభేదాలు. దత్తాత్రేయస్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. వ్యాపారులకు అనుకున్న దాని కంటే అధిక లాభాలు తథ్యం. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. రాజకీయవేత్తలకు ఆకస్మిక విదేశీయానం. క్రీడాకారులు, వ్యవసాయదారులకు మనోధైర్యం పెరుగుతుంది. 18,19తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. ఆదిత్య హృదయం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అవసరాలకు డబ్బు అందుకుంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆత్మీయులు, బంధువులతో ముఖ్య విషయాలపై చర్చిస్తారు. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. వాహన, గృహయోగాలు కలుగుతాయి. రచయితలు, వైద్యులకు మంచి గుర్తింపు లభిస్తుంది. 20,21ల్లో వ్యయప్రయాసలు. దూర ప్రయాణాలు. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. సోదరుల ఇంట శుభకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారుల యత్నాలు సఫలం. పారిశ్రామిక వేత్తలకు విదేశీ ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారులు, వ్యవసాయదారులకు కలసివచ్చే కాలం. 21,22 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

నూతనంగా చేపట్టిన కార్యక్రమాలు సజావుగా పూర్తి చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. పనులు విజయవంతంగా సాగుతాయి. వ్యాపారులు పెట్టుబడులు అందుకుంటారు. రాజకీయవేత్తలకు కొన్ని పదవులు దక్కవచ్చు. కళాకారులు,రచయితలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 18,19 తేదీల్లో కుటుంబంలో కలహాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆర్థిక పరిస్థితి చాలావరకూ మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక సమస్య నుంచి బయటపడతారు. భూవివాదాలు తీరతాయి. విద్యార్థులకు పోటీపరీక్షల్లో విజయం. వ్యాపారులకు లాభసాటిగా లావాదేవీలు నడుస్తాయి. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. రచయితలు, వైద్యులకు ముఖ్య విషయాలు తెలుస్తాయి. 19,20 తేదీల్లో బంధువిరోధాలు. ఖర్చులు పెరుగుతాయి. శివపంచాక్షరి పఠించండి.

పదరసం-433



ఆధారాలు

అడ్డం

1. మన అభిమాన జాతీయ వారపత్రిక (3)
4. అపసవ్యమైన రుణం (2)
6. భాగవతంలోని ప్రముఖ ఘట్టం (5)
7. నకుల, సహదేవుల తల్లి (2)
8. పంచడం సవ్యంగా లేదు (4)
10. హరిశ్చంద్రుని పట్టుకున్న విశ్వామిత్రుని శిష్యుడు (5)
13. అచ్చ తెలుగు, ఉత్తరాంధ్ర మాండలికంలో కటిక చీకటి (5)
15. సంస్కృతంలో, గ్రాంధిక భాషలో చీకటి (3)
17. నిలవకానిది (2)
18. సముద్రంలో దొరికేది (2)
19. మనందరి భాష, మధురమైన భాష (3)
22. సరదాగా ఆహ్లాదంగా (3)
23. చందమామ (3)
24. స్నేహితుడు (4)

నిలువు

1. నిద్రించకుండా ఉండటం (4)
2. తలకిందులైన కక్ష్య (4)
3. స్వాతంత్ర్యం లాంటిది (4)
5. ఏమీ తెలియనివాడు, ఏ తప్పు చేయనివాడు (5)
9. సుమారు (4)
11. పత్రికాభాషలో దెబ్బలు తగిలినవాళ్లు (5)
12. అంతులేనిది (3)
14. వినాయకునికి ఈయన తలకాయ పెట్టారు (5)
16. ముగ్గు (4)
19. రామలింగని ఊరు (3)
20. శ్రీరాముని నది దాటించిన నిషాదరాజు (3)
21. పులి, సింహాలు విసిరేది (2)

పదరసం - 433

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగడులలో పూరించి,కత్తిరించి కవర్‌పై పదరసం నెం.వేసి 2023 అక్టోబర్ 02 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 429 సమాధానాలు



విజేతలు: కె.వి.ఎస్.ఎన్.గణేశ్‌కుమార్, డా.బి.ధన్వంతరిఆచార్య, , తోటపల్లి సుధీర, కవిత తంజావూర్, ఎ.ప్రదీపుకుమార్, సోమ, నేమాన సుభాష్‌చంద్రబోస్, అంజనీదేవి, నాయని రాములు, వారణాసి సరస్వతి, టి.వెంకటసూర్యం, గునుపాటి లక్ష్మీకాంతం, జి.సీతామహాలక్ష్మి, విశ్వక్షేన్ వేదమిత్ర, జొర్రీగల తేజస్విని, ఎమ్.శారద, పులికంటి రాజేశ్వరరావు, వి.పద్మారంగనాథ్, కాశీభట్ల సూర్యప్రభ, శ్రీధర్ కులకర్ణి, కె.విమలాదేవి, కె.గాయత్రి, యం.బాలసుబ్రహ్మణ్యం, వై.హనుమంతరావు, ఆర్.వి.సి.హెచ్.నాగేశ్వరరావు, బి. విజయలక్ష్మి, జి.భారతి, నిడసనమెట్ల రంగారావు, ఆర్.కౌముది, గాడిపల్లి హరికృష్ణ, వనమాల రామలింగాచారి, జి.శాంతకుమారి, కొన్నె ప్రశాంత్, గండ్లూరి ఫణికుమార్, నేతికార్ శ్యామ్, ఉడాలి భాస్కరయ్య, బరాబరి ఉమేశ్‌చంద్ర, కె.అల్లీరాణి, జె.రమాదేవి, మత్స్యరాజ విజయలక్ష్మి, **ఈ వారం విజేత : రుద్రభట్ల సుగుణ రాజారాం, మంచిర్యాల**

అరుణ

ప్రముఖ కథానాయిక అనుష్క 'బాహుబలి' మూవీతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'భాగమతి', 'నిశ్శబ్దం' వంటి భారీ చిత్రాలలో నటించారు. 'భాగమతి' థియేట్రికల్ రిలీజ్ కాగా 'నిశ్శబ్దం' ఓటీటీలో విడుదలైంది. నటిగా కొద్దిగా గ్యాప్ తీసుకుని అనుష్క చేసిన సినిమా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. విశేషం ఏమంటే ఈ సినిమాలో అనుష్క... తనకంటే వయసులో ఎనిమిదేళ్లు చిన్నవాడైన యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టికి జతగా నటించడం. గతంలో 'రా... రా... కృష్ణయ్య' చిత్రాన్ని రూపొందించిన మహేశ్‌బాబు దర్శకత్వంలో ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించింది.

ఈ మధ్య కాలంలో తెలుగులోనూ కాస్తంత భిన్నమైన కథలు వస్తున్నాయి. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అనే సంకోచాన్ని పక్కన పెట్టి దర్శకులు తాము రాసుకున్న కథతో నిర్మాతలను, కథానాయకులను ఒప్పిస్తున్నారు. అయితే... వారు ఎంచుకునే పాయింట్‌తో ప్రేక్షకులు కనెక్ట్ అయినా, కన్వెన్స్ అయినా సినిమా హిట్ అవుతోంది. లేదంటే పరాజయం పాలవుతోంది. ఆ రకంగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కాస్తంత భిన్నమైన కథా చిత్రమనే చెప్పాలి. లండన్‌లో స్టార్ హోటల్‌లో మాస్టర్ చెఫ్‌గా పనిచేసే అన్విత (అనుష్క)కు మొదటి నుండి పెళ్లి మీద సదాభిప్రాయం ఉండదు. సింగిల్ మదర్ (జయసుధ) చైల్డ్ అయిన అన్విత ఆ అభిప్రాయం ఏర్పరచుకోవడానికి తల్లి వైవాహిక జీవితంలోని ఒడుదొడుకులే కారణం. అందుకే పెళ్లి, పిల్లలు, కుటుంబం అనే ఆలోచనలను మనసులోకి రానీయదు. కానీ తల్లి చనిపోతూ 'నీ కంటూ ఓ తోడు అవసరం' అని గట్టిగా చెప్పడంతో పెళ్లితో సంబంధం లేకుండా ఓ బిడ్డను కనాలని అన్విత అనుకుంటుంది. అందుకోసం లండన్ నుండి ఇండియా వస్తుంది. ఇక్కడ డాక్టర్‌ను కలిసినప్పుడు ఐ.యు.ఐ. ద్వారా ప్రెగ్నెన్సీ సాధ్యమని చెప్పడంతో దానికి అన్విత సిద్ధమవుతుంది. అయితే స్పెర్మ్ డోనర్ విషయంలో ఆమె పట్టుదలగా ఉంటుంది. తనకు నచ్చిన, వ్యక్తిత్వం ఉన్న మనిషి నుండే వీర్యకణాలు తీసుకోవాలని భావిస్తుంది. అలాంటి వ్యక్తి గురించి అన్వేషణ మొదలుపెడుతుంది. ఆ సమయంలో సిద్ధు పోలిశెట్టి (నవీన్ పోలిశెట్టి) పరిచయం అవుతాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సిద్ధు పగలు జాబ్ చేస్తూనే, రాత్రి తనకు ఇష్టమైన స్టాండప్ కమెడియన్‌గా రాణిస్తుంటాడు. సిద్ధు ప్రవర్తన నచ్చిన అన్విత అతనిని స్పెర్మ్ డోనర్‌గా సెలక్ట్ చేసుకుంటుంది. అన్విత కారణంగా స్టాండప్ కమెడియన్‌గా తాను బెటర్ పొజిషన్‌కు వెళాతానని తొలుత సిద్ధు భావిస్తాడు. కానీ అన్విత మనసులో వేరే ఆలోచనలు ఉన్నాయని అతనికి తెలియదు. కేవలం స్పెర్మ్ డోనర్‌గానే అన్విత తనను ఎంపిక చేసుకుందని తెలిసిన తర్వాత సిద్ధు రియాక్షన్ ఏమిటీ? అన్వితను ప్రేమించి, పెళ్లి చేసుకోవాలనుకున్న అతను తన మనసును మార్చుకున్నాడా? పెళ్లి విషయంలో అన్విత అభిప్రాయాలలో మార్పు వచ్చిందా? లేదా? అనేదే మిగతా కథ.

ఇవాళ సెలబ్రిటీస్ మాత్రమే కాదు... ఆరోగ్య పరమైన సమస్యల కారణంగా సరోగసీ, ఐ.యు.ఐ. వంటివి సాధారణ మధ్య తరగతి కుటుంబాలలో కూడా జరుగుతున్నవే. అయితే వాటి శాతం చాలా చాలా తక్కువ. ఇక సినిమాల్లో ఇలాంటి అంశాలను ఇటీవల ఎక్కువగా ప్రస్తావనకు తీసుకొస్తున్నారు. కొందరైతే ఇదే ప్రధానాంశంగా సినిమాలు తీస్తున్నారు. అలా వచ్చిందే హిందీ సినిమా 'విక్కీ డోనర్'. అది అక్కడ సూపర్ హిట్ అయ్యింది కదాని ఇక్కడ 'నరుడా డోనరుడా' పేరుతో రీమేక్ చేశారు. అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఈ మధ్య కూడా బెల్లంకొండ గణేశ్ హీరోగా స్పెర్మ్ డొనేషన్ నేపథ్యంలో వినోదాత్మకంగా 'స్వాతి ముత్యం' మూవీని తీశారు. సినిమా బాగుందనే టాక్ వచ్చినా కమర్షియల్ సక్సెస్ మాత్రం కాలేదు. ఇప్పుడు 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' మూవీదీ అదే పరిస్థితి. ఈ చిత్రాన్ని చూడాలంటూ చిరంజీవి, సమంత, దిల్ రాజు మొదలుకొని.. సిఫార్స్ చేస్తున్నా జనాలలో పెద్ద ప్రభావం కనిపించడం లేదు. దానికి కారణం అనుష్క మీద ప్రేక్షకులకు ఉన్న అభిప్రాయం వేరు. ఆమె నటించిన పాత్రలకు ఇందులోని పాత్రకు పొంతన లేదు. పెళ్లి కాకుండా తల్లి కావాలనుకునే పాత్రను అనుష్క చేస్తే జనాలు అంగీకరించడం కష్టమే. దాంతో ఆమె పాత్రతోనూ, సమస్యతోనూ ఎవ్వరూ కనెక్ట్ కాలేక పోతున్నారు.

నవీన్ పోలిశెట్టి తన ఇమేజ్‌కు తగ్గ పాత్రే చేశారు. ఓ రకంగా సినిమా మొత్తాన్ని తన భుజానికెత్తుకుని ముందుకు తీసుకెళ్ళాడు. కానీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, స్టాండప్ కమెడియన్ అయిన అతను తన ద్వారా అన్విత తల్లి కావాలని కోరుకుంటోందనగానే అది ఫిజికల్ కనెక్షన్ అని అతిగా ఊహించుకోవడం కన్వెన్సింగ్‌గా లేదు. ఐ.యు.ఐ.లాంటి పద్ధతులు ఉన్నాయని అతనికి తెలియదని అనుకోలేం. ఏదేమైనా ఈ సున్నితమైన అంశాన్ని దర్శకుడు వీలైనంత హుందాగానే డీల్ చేశాడు. బట్... ఈ పాయింట్‌తోనే మెజారిటీ జనం కనెక్ట్ కారు. అందువల్ల పెద్ద సెంటర్స్‌లో మాదిరి కలెక్షన్స్ కింది సెంటర్స్‌లో లేవు. 'ఖుషీ' తరహాలోనే ఈ సినిమా కూడా హిట్ అని మేకర్స్ ఊదర కొడుతున్నా థియేటర్స్‌లో స్పందన కరువవుతోంది. దీని విడుదల రోజునే షారుఖ్ ఖాన్ 'జవాన్' రావడం కూడా ఓ ప్రతికూలాంశం. నటీనటుల నటన, సాంకేతిక నిపుణుల పనితనం, నిర్మాణ విలువలు ఇవేవీ వంక పెట్టడానికి లేవు. కానీ ఎంచుకున్న కథ, దానిని ఆమోదయోగ్యంగా తీయలేకపోవడమే ప్రధాన లోపం. కొద్ది రోజులు ఆగి ఈ సినిమాను ఓటీటీలో చూడటం బెటర్!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

విశ్వకర్మ జయంతి
(సెప్టెంబర్ 17)
ప్రియతమ భారత ప్రధామంత్రి
గౌరవనీయులు
నరేంద్రమోదీ గారికి
(సెప్టెంబర్ 17)
జన్మదిన
శుభాకాంక్షలు
తోకల శ్రీనివాస్‌రెడ్డి
మైలార్‌దేవ్‌పల్లి జీహెచ్‌ఎంసి
భాజపా కార్పోరేటర్ (డివిజన్-59)
రాజేంద్రనగర్ నియోజకవర్గం

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 48